# సెహెమ్యాయొక్క గుణాతిశయములు

[II దిన 36:13,19,20 సెహెమ్యా. అధ్యా. 1; 2:12-20; 4:7-20; 5:14,15; 6:2-11; 13:23-27, 30]

**I** **కంఠత వాక్యము :**

**రోమా 12:11,12 :-** ఆసక్తి విషయములో మాంద్యులుకాక. ఆత్మయందు తీవ్రతగలవారై ప్రభువును సేవించుడి. నిరీక్షణగలవారై సంతోషించుచు, శ్రమయందు ఓర్పుగలవారై ప్రార్థనయందు పట్టుదల కలిగియుండుడి.

- - - - - -

**ముందుమాట :** రాజైన నెబుకద్నెజరు యెరుషలేము పట్టణమును నాశనము చేసి, దేవుని మందిరమును తగులబెట్టి యూదులను బబులోకు చెరగా కొనుపోవుటను గురించి II దినవృత్తాంతము 36. వ. అధ్యాయములో మనము చదువుచున్నాము.

చెరగా కొనిపోబడిన వారి సంతతిలో సెహెమ్యా జన్మించెను. అతడు అర్తహషస్త రాజునకు గిన్నె అంధించువాడునై యుండెను. యెరుష్లేములో శేషించిన యూదులయొక్క పరితాపకరమైన స్థితిని గురించి వినినప్పుడు సెహెమ్యా దు:ఖించి.దేవునికి ప్రార్థించెను. పిమ్మట రాజుయొద్దనుండి అనుమతిపొంది, అతడు యెరుషలేముకు పెళ్లి, పడద్రోయబడిన ప్రాకారములను చూచి, వాటిని మరల కట్టుటకు జనులను ప్రోత్సహించెను. [సెహె 1:2-11 2:1, 5-8; 11-13; 17-20]

**II** **సందర్భములు వ్రాయుము : [ఎవరు, ఎవరితో ఎప్పుడు చెప్పిరి ?]**

1. [a] "నేనును నా తండ్రి యింటివారును పాపము చేసియున్నాము" [సెహెమ్యా 1:6]

[b] "నీ యెదుట బహు అసహ్యముగా ప్రవర్తించితిమి" [సెహెమ్యా 1:17]

**ఎవరు** - సెహెమ్యా **ఎవరితో** - యెహోవాతో

**ఎప్పుడు** :- యెరుషలేము ప్రాకారము పడద్రోయబడెను. దాని గుమ్మములు కాల్చబడి యుండెనని వినినప్పుడు, సెహెమ్యా కూర్చుండి యేడ్చి, కొన్ని దినములు దు:ఖముతో ఉపవాసముండెను. తరువా దేవునియొద్దనుండి కనికరము పొందుట్లు తమ పాపములను ఇశ్రాయేలీయుల దోషమును ఒప్పుకొని, తమ్మును తగ్గించుకొని దేవునికి ప్రార్థించినప్పుడు ఈ మాటలు పలికెను.

2, "యెరుషలేముయొక్క ప్రాకారము మరల కట్టుదము రండి" [సెహెమ్యా 2:17]

**ఎవరు** - సెహెమ్యా **ఎవరితో** - జనులతో [యూదులు, యాజకులు పెద్దవారు]

**ఎప్పుడు** :- నెహెమ్యా యెరుషలేముకు వచ్చి మూడు దినములు ఉండిన తరువాత పట్టణ మును చూచెను. యెరుషలేము పాడైయుండుటయు, దాని గుమ్మములు అగ్నిచేత కాల్చ బడియుండుటయు. జనులయొక్క శ్రమలను చూచెను. తదుపరి జనులను చూచి ఈ విధముగా చెప్పెను.

3. "యెరుషలేమునందు మీకు భాగమైనను స్వతంత్రమైనము జ్ఞాపకసూచనయైనను లేదు"[నెహెమ్యా2:20]

**ఎవరు** - నెహెమ్యా **ఎవరితో** - హారోనీయుడైన సన్బల్లట్టుతోను అమ్మోనీయుడైన టోబీయాతోను అరబీయుడైన గెషెముతో చెప్పినది.

**ఎప్పుడు**:-నెహెమ్యా యెరుషలేముయొక్క ప్రాకారము కట్టుటకు జనులను పిలిచినప్పుడు, వారు ప్రాకారము మరల కట్టుదము రండి అని చెప్పి., ఈ మంచి కార్యము చేయుటకై బలము తెచ్చుకొనిరి. దీనిని వినిన సన్బల్లట్టును టోబీయా, గెషెము హేళన చేసి తృణీకరించి, రాజుమీద తిరుగుబాటు చేయుదురా అని చెప్పిరి. అందుకు నెహెమ్యా ఆకాశమందు నివాసి యైన దేవుడు తానే మా యత్నమును సఫలము చేయును. దేవుని దాసులమైన మేము కట్టుటకు పూనుకొనుచున్నాము. యెరుషలేమునందు మాకు భాగమైనను స్వతంత్రమైనను లేదని చెప్పెను.

4. "వారి పనివారు సహజనులమీద భారము మోపుచు వచ్చిరి. అయితే దేవును భయముచేత నేనాలాగు చేయలేదు" [నెహెమ్యా 5:15]

**ఎవరు** - నెహెమ్యా **ఎవరితో** - అధికారులతోను జనులతోను చెప్పెను.

**ఎప్పుడు** :- నెహెమ్యా యూదా దేశములో వారికి అధికారిగా నిర్ణయింపబడిన కాలము మొదలుకొని అనగా అర్తసహస్త రాజు ఏలుబడియందు ఇరువదియవ సంవత్సరము మొదలుకొని ముప్పది రెండవ సంవత్సరము వరకు [12 సం.] పండ్రెండు సంవత్సరములు అధికారికి రావలసిన సొమ్మును నేనుగాని నా బంధువులు తీసుకొనలేదు.అయితే నాకు ముందుగా ఉండిన అధికారులు జనుల యొద్దనుండి ఆహారమును ద్రాక్షరసమును నలువది తులముల వెండిని తీసుకొనుచు వచ్చిరి. వారి పనివారు సహజనులమీద భారముమోపుచు వచ్చిరి. నెహెమ్యా దేవుని భయముచేత ఆలాగు చేయలేదు. అతని పనివారు జనులమీద భారము మోపలేదు.

5. "నేను చేయుపని గొప్పది. నేను రాలేను" [నెహెమ్యా 6:3]

**ఎవరు** - నెహెమ్యా **ఎవరితో** - సన్బల్లటు ఘెషెముతో చెప్పినది

**ఎప్పుడు** :- నెహెమ్యా గుమ్మలకు పలుపులు నిలుపక ముందుగా సన్బల్లటును గెషెమును నెహెమ్యాకు హాని వేయుటకు ఆలోచించి, ఓనో మైదానమందున్న గ్రామములలో ఒక దాని దగ్గర మనము కలిసికొందము రండని అతని యొద్దకు వర్తమానము పంపిరి. అప్పుడు నెహెమ్యా వారియొద్దకు మనుష్యులను పంపి నేను చేయుపని గొప్పది. నేను రాలేనని చెప్పెను.

6. "నావంటివాడు పారిపోవచ్చునా ? ఇంతవాడినైన నేను నా ప్రాణమును రక్షించుకొనుట కైనను గర్భాలయమున ప్రవేశింపవచ్చునా?" [నెహెమ్యా 6:11]

**ఎవరు** - నెహెమ్యా **ఎవరితో** - షెమయాతో

**ఎప్పుడు** :- దెలయ్యా కుమారుడైన షెమయాయొక్క యింటికి వచ్చితిని. అతడు బయటికి రాకుండ నిర్బంధింపబడెను. అప్పుడు షెమయా నెహెమ్యాతో రాత్రి కాలమందు నిన్ను చంపుటకు వారు వచ్చెదరు గనుక దేవుని గర్భాలయములోకి మనము పోయి తలుపు వేసికొనెదము రండని చెప్పగా, అందుకు నెహెమ్యా "నావంటివాడు పారిపోవచ్చునా ? ఇంతవాడినైన నేను నా ప్రాణమును రక్షించుకొనుటకైనను గర్భాలయమున ప్రవేశింప వచ్చునా?" అందులో నేను ప్రవేశింపను అని చెప్పెను.

## III <u>ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము</u> :

1. చెరపట్టబడిన దేశమైన బబులోనులో నెహెమ్యా ఎచ్చట యుండెను ?

   షూషను కోటలో [నెహెమ్యా 1:1]

2. యెరుషలేము యొక్క పాకారము పడద్రోయబడెను, దాని గుమ్మములు అగ్నిచేత కాల్చబడెనని ఎప్పుడు నెహెమ్యకు తెలెసెను ?

   అర్తహషస్త రాజు ఏలుబడి కాలమున ఇరువదియవ సంవత్సరము కిస్లేవు మాసమున తెలిసెను [నెః హె1:1]

3. యెరుషలేమును గూర్చియు చెరపట్టబడిన శేషములో తప్పించుకొనిన యూదులను గూర్చియు నెహెమ్యా ఎవరి మూలముగా తెలుసుకొనెను ?

   యూదానుండి వచ్చిన నెహెమ్యా సహోదరులలో ఒకడైన హనానీయను ఒకడును యూదులలో కొందరి ద్వారా తెలుసుకొనెను. [నెహెమ్యా 1:2]

4. నెఃహెమ్యా ఏ రాజుకు పానదాయకుడుగా ఉండెను ?

అర్తహషస్త రాజుకు [నెహెమ్యా 2:1]

5. ఎన్ని సంవత్సరములు నెహెమ్యా, అతని సహోదరులు, అధిపతికి రావలసిన సొమ్మును తీసుకొనలేదు ?

పండ్రెండు సంవత్సరములు [నెహెమ్యా 5:14]

6. సన్బల్లటు నెహెమ్యాను ఎచ్చటి వచ్చి కలుసికొనుమని వర్తమానము పంపెను ?

ఓనో మైదానమందు [నెహెమ్యా 6:2]

7. విప్పియున్న ఒక పత్రికను నెహెమ్యా యొద్దకు పంపినది ఎవరు ?

సన్బల్లటు [నెహెమ్యా 6:5]

8. నెహెమ్యా యొక్క శత్రువులు అతనిని చంపుటకు యత్నము చేసినది అతనికి చెప్పినది ఎవరు ?

దెలయ్యా కుమారుడైన షెమయా [నెహెమ్యా 6:10]

9. నెహెమ్యా తనను కాపాడుకొనుటకై ఎచ్చట దాగియుండమని షెమయా చెప్పెను ?

దేవుని మందిర గర్భాలయములో [నెహెమ్యా 6:10]

10. టోబీయాయును, సన్బల్లటును నెహెమ్యాకు విరోధముగా ప్రకటన చేయవలెనని ఎవరికి లంచమిచ్చెను ?

షేమయాకు [నెహెమ్యా 6:12]

**IV** **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u> :**

1. యెరుషలేము పట్టణమును నాశనము చేసి, దేవుని మందిరమును తగులబెట్టి, యూదులను బబులోనుకు చెరగా కొనిపోయిన రాజు ఎవరు ? దీనిని గురించి ఎచ్చట వ్రాయబడి యున్నది ?

బబులోను రాజైన నెబుకద్నెజరు యూదులను బబులోనుకు చెరగా కొనిపోయెను. [II దిన 36:16, 19,20] II దినవృత్తాంతములు 36, వ. అధ్యాయమమందు వ్రాయబడియున్నది.

2. నెఃఎమ్యా ఏ మాటలను వినినప్పుడు దు:ఖముతో ఏడ్చెను ?

చెరపట్టబడినవారిలో శేషించినవారు ఆ దేశములో బహుగా శ్రమను నిందను పొందుచున్నారు. మరియు యెరుషలేము యొక్క ప్రాకారము పడద్రోయబడినది, దాని

గుమ్మములు అగ్నిచేత కాల్చబడెనని అతనితో చెప్పినప్పుడు నెహెమ్యా దు:ఖముతో ఏడ్చెను. [నెహెమ్యా 1:3,4]

3. నెహెమ్యా స్వార్ధపరుడుకాడని ఏ విధముగా తెలుసుకొనవచ్చును ?

నెహెమ్యా కోటలో మంచి వసదిగల స్థలమందు, మిక్కిలి ఉన్నతమైన స్థానములో ఉన్నప్పటికిని తన జనులను, తన పట్టణమును గురించియు చింతగలవాడై యుండెను. దీనిని బట్టి నెహెమ్యా స్వార్ధపరుడుకాడని మనము తెలుసుకొనుచున్నాము. [నెహెమ్యా 1:6,7]

4. నెహెమ్యా దీనత్వముగలవాడని అతడు చేసిన ప్రార్ధననుండి నీవు ఏ విధముగా తెలుసుకొనగలవు ?

నెహెమ్యా దేవునియొద్ద యేడ్చి ప్రార్ధించినప్పుడు, తానును తన తండ్రి యింటి వారును, ఇశ్రాయేలీయులు దేవునికి విరోధముగా పాపము చేసి, మిక్కిలి అసహ్యముగా ప్రవర్తించిరనియు, తన్ను తగ్గించుకొని ప్రార్ధించినందున అతడు దీనత్వముగలవాడని తెలుసుకొనవచ్చును. [నెహెమ్యా 1:6,7]

5. నెహెమ్యా, యూదావారును యెరుషలేము ప్రాకారము కట్టుచున్నప్పుడు దానికి విరోధముగా లేచిన శత్రువులు ఎవరు ?

సన్బల్లటును, టోబీయాయును, అరబీయులును, అమ్మోనీయులును, అష్డోదీయులును అను శత్రువులు లేచిరి. [నెహెమ్యా 4:7]

6. యెరుషలేము ప్రాకారమును కట్టుచున్నప్పుడు, ఆటంకపరచుటకు శత్రువులు కట్టుకట్టినప్పుడు, నెహెమ్యా ఏమి చేసెను ?

శత్రు భయముచేత రాత్రింబగళ్లు కావలివారిని ఉంచెను [నెహెమ్యా 4:9]. గోడ వెనుకనున్న దిగువ స్థలములలోను పైనున్న స్థలములలోను జనులను వారివారి కుటుంబముల ప్రకారముగా, వారి కత్తులతోను వారి ఈటెలతోను వారి విండ్లతోను నిలిపెను [నెహెమ్యా 4:13].

గోడ కట్టువారును బరువులు మోయువారును, బరువులు ఎత్తువారును, ఒక్కొక్కరు ఒక చేతితో పనిచేసి ఒక చేతితో ఆయుధములను పట్టుకొనియుండిరి. కట్టువారు తమ కత్తిని నడుమునకు బిగించుకొని గోడ కట్టుచు వచ్చిరి [నెహెమ్యా 4:17,18].

7. శత్రువులు మాటిమాటికి బెదరించినను, నెహెమ్యా తన పనిని గురించి భాద్యతలను ఏ విధముగా బయల్పరచెను?

శత్రువులు నెహెమ్యాకు హాని చేయవలెనని ఆలోచించి పిలిచినప్పుడు, నేను చేయుపని గొప్పది. దానిని విడిచి మీయొద్దకు వచ్చుటకై నేను దాని నెందుకు ఆపవలెను. నేను రాలేనని చెప్పిపంపి, తన పనిని గురించి తన కున్న భాద్యతను బయల్పరచెను. [నెహెమ్యా 6:3]

8. నెహెమ్యాకు దేవుని భయము ఉన్నదని మనము ఏ విధముగ తెలుసుకొనగలము ?

నెహెమ్యాకు ముందుగా ఉండిన అధికారులు జనులయొద్దనుండి ఆహారమును, ద్రాక్షరసమును, నలువది తులముల వెండిని తీసుకొనుచు వచ్చిరి. వారి పనివారు సహజనులమీద భారము మోపుచు వచ్చిరి. అయితే నెహెమ్యా దేవుని భయముచేత ఆలాగు చేయలేదు. అధికారికి రావలసిన సొమ్మును తీసుకొనలేదు.దీనిని బట్టి నెహెమ్యాకు దేవుని భయము ఉన్నదని మనము తెలుసుకొనుచున్నాము. [నెహెమ్యా 5:14,15]

9. యూదా దేశములో నెహెమ్యా ఎంత కాలము అధిపతిగా నిర్ణయింపబడెను ?

నెహెమ్యా అర్తహషస్త రాజు ఏలుబడియందు ఇరువదియవ సంవత్సరము మొదలుకొని ముప్పది రెండవ సంవత్సరము వరకు పండ్రెండు [12] సంవత్సరములు అధిపతిగా నిర్ణయించబడెను. [నెహెమ్యా 5:14]

## V <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :

1. నెహెమ్యా యెరుషలేముయొక్క పాడైన స్థితిని ఇతరులకు అప్పగించక తానే చేయుటకు గల ఉద్దేశమేమి?

యెరుషలేమును గూర్చి దేవుడు నా హృదయమందు పుట్టించిన ఆలోచనను సరియైన విధముగా గ్రహించుకొని, దానిని నేను చేయుటకు రాత్రియందు లేచి, మొదటిగా నగరము శోధించెను. దేవుడు ఇచ్చిన పనికి నమ్మకస్థునిగాయుండి, ఆయన చిత్తమును బట్టి చేసిముగించవలెనను తీర్మానమును, ఆసక్తి వానియందున్నందున ఇతరుల యొద్ద అప్పగించక తానే ఆ పనిని చేసెను. [నెహెమ్యా 2:12]

2. నెహెమ్యా యెరుషలేము ప్రాకారమును కట్టుటకు జనులను ఏ విధముగా ఉత్సాహపరచెను ?

నెహెమ్యా జనులను చూచి, యెరుషలేము ఎట్లు పాడైపోయెనో, దాని గుమ్మములు ఎట్లు అగ్నిచేత కాల్చబడెనో మీరు చూచుయున్నారు. మనకు ఇక మీదట నింద రాకుండ యెరుషలేము యొక్క ప్రాకారమును మరల కట్టుదము రండి అని చెప్పెను. నాకు

సహాయము చేయు దేవుని కరుణాహస్తము గూర్చియు, రాజు తనతో చెప్పినమాటలన్నియు జనులకు తెలిపి వారిని ఉత్సాహపరచెను [నెహెమ్యా 2:17,18]

3. నెహెమ్యాకు విరోధముగా శత్రువులు లేచినను, నెహెమ్యా తన దేవునియందు నిరీక్షణగలవాడై యుండెనని ఏ విధముగా తెలుసుకొనవచ్చును ?

యెరుషలేము ప్రాకారము కట్టుపనిని ఆటంకపరచుటకు శత్రువులు అతనుకి విరోధముగా లేచి అపహాస్యము చేసి నింధించిరి అందుకు నెహెమ్యా, ఆకాశమందు నివాసియైన దేవుడు తానే ఆ యత్నమును సఫలము చేయును గాక అనెను. అందుకు యూదా వారు బరువులు మోయువారి బలము తగ్గిపోయెను. ఉన్న చెత్త విస్తారము. గోడకట్టలేమని అధైర్యపడినప్పుడు "మన దేవుడు మన పక్షముగా యుద్ధము చేయును" అని చెప్పి జనులను దేవుని మీద నిరీక్షణగలవారిగా చేసెను [నెహెమ్యా 2:20. 4:10,20].

4. యెరుషలేము ప్రాకారము కట్టుపనికి శత్రువులు ఆటంకపరచుటకు ఆలోచించినప్పుడు, రానైయున్న హానినుండి తప్పించుకొనుటకు నెహెమ్యా తీసుకొనిన ముందు జాగ్రత్తలు ఏవి ?

శత్రు భయముచేత రాత్రింబగళ్లు కావలివారిని ఉంచెను [నెహెమ్యా 4:9]. గోడ వెనుకనున్న దిగువ స్థలములలోను పైనున్న స్థలములలోను జనులను వారివారి కుటుంబ ముల ప్రకారముగా, వారి కత్తులతోను వారి ఈటెలతోను వారి విండ్లతోను నిలిపెను [నెహెమ్యా 4:13].

గోడ కట్టువారును బరువులు మోయువారును, బరువులు ఎత్తువారును, ఒక్కొక్కరు ఒక చేతితో పనిచేసి ఒక చేతితో ఆయుధములను పట్టుకొనియుండిరి. కట్టువారు తమ కత్తిని నడుమునకు బిగించుకొని గోడకట్టుచు వచ్చిరి [నెహెమ్యా 4:17,18]. గోడకట్టువార గోడమీద చాల యెడముగా యున్నందున, ఏ స్థలములో బాకా నాదము వినబడునో అక్కడికి రండి అని చెప్పి బాకా ఊదువారిని తన యొద్ద నిలిపెను.

5. దెలయా కుమారుడైన షెమయా నెహెమ్యాకు విరోధముగా చెప్పిన ప్రకటన ఏమి ? ఎందుకు ఆ విధముగా చెప్పెను ?

దెలయా కుమరుడన షెమయా నెహెమ్యాను చూచి, రాత్రి కాలమందు నిన్ను చంపుటకు శత్రువులు వచ్చెదరు, గనుక దేవుని మందిర గర్భాలయములోనికి మనము పోయి తలుపు వేసి కొందము రండిఅని చెప్పెను. ఎందుకనగా  టోబియాయును సన్బల్లటును, నెహెమ్యాకు భయము పుట్టునట్లుగాను, యెరుషలేములో గోడకట్టు పని

నిలిపివేసి, మందిరము లోపలికి వెళ్లి తన ప్రాణము కాపాడుకొనుటద్వారా పాపములో పడునట్లు, నెహెమ్యాను నింధించునట్లు, అపకీర్తి కలుగునట్లుగా షెమయాకు లంచము ఇచ్చియుండిరి.

6. నెహెమ్యా తన ప్రాణమునకు భయపడి, తన పనిని విడిచి పారిపోలేదని ఏ విధముగా తెలుసుకొనవచ్చును ?

దెలయా కుమారుడైన షెమయా నెహెమ్యా యొద్దకు వచ్చి, శత్రువులు నిన్ను చంపుటకు వచ్చుచున్నారు గనుక దేవుని మందిర గర్భాలయములోనికి మనము పోయి తలుపు వేసి కొనెదము రండని చెప్పెను.అందుకు నెహెమ్యా, "నా వంటివాడు పారిపోవచ్చునా ? ఇంతవాడైన నేను నా ప్రాణమును రక్షించుకొనుటకు గర్భాలమున ప్రవేశించ వచ్చునా ? నేను అందులో ప్రవేశింపను అని చెప్పెను. దీనిని బట్టి అతడు తన ప్రాణమునకు భయపడి తన పనిని విడిచి పారిపోలేదని తెలుసుకొనుచున్నాము. [నెహెమ్యా 6:10,11]

7. నెహెమ్యా దేవుని ప్రమాణములను గురించి ఆశక్తిగలవాడైయుండెనని ఏ విధముగా తెలుసుకొనవచ్చును ?

నెహెమ్యా దినములయందు అష్డోదు, అమ్మోను, మోయాబు సంబంధులైన స్త్రీలను వివాహము చేసుకొనురి ? వారి కుమారులలో సగముమంది అష్డోదు భాష మాటలాడువారు. వారు ఆయా భాషలు మాటలాడువారు గాని యూదుల భాష ఎవరికి రాదు. అంతట నెహెమ్యా వారితో వాధించి వారిని శపించి కొందరిని కొట్టి, వారి తల వెంట్రుకలను పెరికివేసి, మీరు వారి కుమారులకు మీ కుమార్తెలను ఇయ్యకయు, మీ కుమారులకైనను మీకైనను వారి కుమార్తెలను పుచ్చుకొనకయు యుండవలెనని వారిచేత దేవుని పేరట ప్రమాణము చేయించెను. ఈ లాగు వారు ఏ పరదేశులలోను కలియకుండ వారిని పవిత్రపరచి, ప్రతి యాజకుడును ప్రతిలేవీయుడును విధి ప్రకారముగా సేవ చేయునట్లు నియమించెను. దీనిని బట్టి నెహెమ్యా దేవుని ప్రమాణములయందు ఆశక్తిగలవాడుగా యున్నాడి మనము తెలుసుకొనుచున్నాము. [నెహె 13::23-25,30]

**VI** <u>**వివరించి వ్రాయుము :**</u>

1. యెరుషలేము ప్రాకారమును పడగొట్టి, దాని గుమ్మములను అగ్నిచేత కాల్చబడియున్నదని నెహెమ్యా వినినప్పుడు ఆకాశమందున్న దేవుని యెదుట ఏ విధముగా ప్రార్ధించెను ? [లేక] నెహెమ్యా ఒక ప్రార్ధనా వీరుడుగా యుండెనని ఏ విధముగా తెలుసుకొనవచ్చును ?

యెరుషలేము ప్రాకారమును పడగొట్టి, దాని గుమ్మములను అగ్నిచేత కాల్చబడి యున్నదని నెహెమ్యా వినినప్పుడు, కూర్చుండి యేడ్చి, కొన్ని దినములు ఉపవాసములో ఉండి ఆకాశమందలి దేవుని యెదుట :-

1. ఆకాశమందున్న యెహోవా దేవా, భయంకరుడవైన గొప్పదేవా, నిన్ను ప్రేమించి నీ ఆజ్ఞలను అన సరించి నడచుకొనువారిని కటాక్షించి వారితో నిబంధనను సిద్దపరచువాడా, నీ చెవియొగ్గి నీ నేత్రములు తెరచి నీ సన్నిధిని దివారాత్రులు నీ దాసులైన ఇశ్రాయేలీయుల పక్షముగా నేను చేయు ప్రార్ధనను అంగీకరించుము. నీకు విరోధముగా పాపము చేసిన ఇశ్రాయేలు కుమారుల దోషమును నేను ఒప్పుకొనుచున్నాను. నేనును నా తండ్రి యింటి వారును పాపము చేసియున్నాము.

2. నీ సేవకుడైన మోషేచేత నీవు నిర్ణయించిన ఆజ్ఞలనైనను కట్టడలనైనను విధులనైనను మేము గైకొనకపోతిమి.

3. మోషేతో నీవు సెలవిచ్చిన మాట జ్ఞాపకము చేసికొనుము. అదేవిధముగా - మీరు అపరాధము చేసిన యెడల జనులలోనుండి మిమ్మును చెదరగొట్టుదును. అయితే మీరు నా వైపు తిరిగి నా ఆజ్ఞలను అనుసరించి నడచినయెడల, భూదిగంతములవరకు మీరు తోలివేయబడినను అక్కడి సహ మిమ్మును కూర్చి, నా నామము ఉంచుటకు నేను ఏర్పరచుకొనిన స్థలమునకు మిమ్మును రప్పించెదనని నీవు సెలవిచ్చితివిగదా.

4. చిత్తగించుము, నీవు నీ మహాప్రభావమును చూపి, నీ బాహుబలముచేత విడిపించిన నీ దాసులగు నీ జనులు వీరే.

5. యెహోవా చెవియొగ్గి నీదాసుడైన నా మొర్రను, నీ నామమును భయభక్తులతో ఘనటపరచుటయందు ఆనందించు నీ దాసుల మొర్రను ఆలకించుము.

6. ఈ మనుష్యుడు నా యందు దయచూపునట్లు అనుగ్రహించుమని నిన్ను బతిమాలుకొనుచున్నానని ప్రార్ధించెను.

7. రాజయొద్ద యెరుష్లేము ప్రాకారము కట్టుటను గురించి మాట్లాడుటకు ముందు ప్రార్ధించిన తరువాత మాట్లాడు అనుభవముగలవాడుగా యుండెను.అందుచేత దేవుని దయగల హస్తము అతనుపై యుండెను. దేవుడు అతని కార్యములన్నియు సఫలము చేసెను. [నెహెమ్యా 1:4-11]

2. నెహెమ్యాయొక్క గుణాతిశయములు ఏవి ? వాక్యాధారముతో వ్రాయుము.

1. నెహెమ్యా కోటలో ఉండినప్పటికిని తన జనులను గూర్చియు తన పట్టణమును గూర్చియు  చింత కలిగినవాడై యుండెను. [నెహెమ్యా 1:1-3]

2. అతడు ప్రార్ధనా వీరుడై యుండెను. [నెహెమ్యా 1:4-11]

3. అతడు తగ్గింపుగలవాడై యుండెను. [పాపములను ఒప్పుకొనెను] [నెహెమ్యా 1:6,7]

4. అతడు కృతజ్ఞతగలవాడై ఉండెను.[దేవుడు వారిని ఏ విధముగా విడిపించెనో అతడు జ్ఞాపకము చేసుకొనెను] [నెహెమ్యా 1:10]

5. అతడు తన పనిని ఇతరులకు అప్పగించలేదు [నెహెమ్యా 2:12-16]

6. అతడు జనులను ఉత్సాహపరచెను. [నెహెమ్యా 2:17,18]

7. శత్రువులు అతనికి విరోధముగా దురాలోచన చేసినప్పటికిని అతడు అధైర్యపడలేదు. అతడు రాబోవు కీడులను తప్పించుకొనుటకు ముందు జాగ్రత్తను తీసుకొనెను. [నెహెమ్యా 4:7-23]

8. అతడు దేవునియందు దృడనమ్మకముగలవాడైయుండెను.[నెహెమ్యా 2:18-20]

9. అతనికి దేవుని భయము ఉండెను. [అధికారికి రావలసిన సొమ్మును అతడు జనులయొద్దనుండి తీసుకొనలేదు.వారిమీద అతడు అన్యాయముగా అధికారము చెలాయించలేదు. [నెహెమ్యా 5:14,15]

10. శత్రువులు మాటిమాటికి అతనిని అతని మనుష్యులను బెదరించినను అతడు తన పనిని గూర్చి శ్రద్ధగా భాద్యత వహించెను.[నెహెమ్యా 6:2-9]

11. అతడు తన ప్రాణమునకు భయపడి తన పనిని విడిచిపెట్టి పారిపోలేదు. [నెహె 6:10,11]

12. అతడు దేవుని ధర్మ విధులను గురించి ఆశక్తిగలవాడై యుండెను. [నెహె 13:23-27,30]

**VII. నీతిబోధ : మనము దేవుని జనులను గురించియు దేవుని కార్యములను గురించియు ఆశక్తిగల వారముగాను, ప్రార్ధనా వీరులముగాను, దేవునుయందు నమ్మకముగల వారముగాను మన సేవలలోను పనిలోను భాద్యత వహించువారముగాను యుండవలెను.**

- - - - -

Std - 8 పాఠము - 2

## నెహెమ్యా యొక్క దిద్దుబాటులు

**I** **<u>కంఠత వాక్యము</u>** :

**I కొరింధీయులకు : 3:10,11 :-** దేవుడు నా కనుగ్రహించిన కృపచొప్పున నేను నేర్పరియైన శిల్పకారునివలె పునాది వేసితిని. మరియొకడు దానిమీద కట్టుచున్నాడు. ప్రతివాడు దానిమీద ఏలాగు కట్టుచున్నాడో జాగ్రత్తగా చూచుకొనవలెను.

వేయబడినది తప్ప, మరియొక పునాది వేయనేరడు ఆ పునాది యేసుక్రీస్తే.

**II** **<u>సందర్భములు : ఎవరు ? ఎవరితో చెప్పిరి ?</u>**

1. "ఆ అప్పు పుచ్చుకొనకుందుము" [నెహెమ్యా 5:10]

**ఎవరు** - నెహెమ్యా **ఎవరితో** - ప్రధానులతోను అధికారులతోను

**ఎప్పుడు :-** జనులు క్షామకాలమందు ప్రధానులయొద్దను అధికారులయొద్దను ధన్యమును తీసుకొనియుండిరి. ఈ కార్యమును నెహెమ్యా యొద్ద వారు మొఱ్ఱపెట్టినప్పుడు, నెహెమ్యా మహాసమాజమును సమకూర్చి ప్రదానులను అధికారులను చూచి, "మీరు చేయునది మంచిదికాదు. దేవునికి భయపడి మీరు ప్రవర్తింపకూడదా ? ఆ అప్పు పుచ్చుకొనకుందుము" అని చెప్పిరి.

2. "విశ్రాంతి దినమును నిర్లక్షపెట్టి మీ రెందుకు ఈ దుష్కార్యమును చేయుదురు ?" [నెహెమ్యా 13:17] **ఎవరు** - నెహెమ్యా **ఎవరితో** - యూదుల ప్రధానులతో

**ఎప్పుడు :-** యెరుషలేమునందు విశ్రాంతి దినములో చేపలు మొదలైన నానా విధములైన వస్తువులను యూదులకు తెచ్చి అమ్ముచుండిన తూరు దేశస్థులు కాపురముండిరి. అందువలన నెహెమ్యా యూదుల ప్రధానులను గద్దించి, మీరు విశ్రాంతి దినమును నిర్లక్షపెట్టి మీరెందుకు ఈ దుష్కార్యమును చేయుదురని చెప్పెను.

3. "అతడు తన దేవుని చేత ప్రేమింపబడినవాడై యుండెను". [నెహెమ్యా 13:26]

**ఎవరు.** - నెహెమ్యా **ఎవరితో** - అష్డోదు, అమ్మోను, మోయాబు జాతుల స్త్రీలను వివాహము చేసికొనిన యూదులను చూచి

**ఎప్పుడు :-** నెహెమ్యా, ఇతర జాతుల స్త్రీలని వివాహము చేసుకొనిన యూదులను గద్దించి వారిపై వచ్చు శాపమును చెప్పినప్పుడు, వేరిని చూచి, ఇశ్రాయేలూయుల రాజైన సలోమోను పాపము చేయలేదా ? అనేక జనములతో అటువంటి రాజు లేకపోయినను, అతడు తన దేవునిచేత ప్రేమింపబడినవాడై యుండెను. అన్య స్త్రీలు అతనిచేత సహపాపము చేయించలేదా అని చెప్పి హెచ్చరించెను.

**III** **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. పడిపోయిన యెరుషలేము ప్రాకారమును దాని గుమ్మములను కట్టినది ఎవరు ?

    నెహెమ్యా [సిలబస్]

2. సహోదరుల మధ్య వడ్డి తీసుకొనుట నిలిపినది ఎవరు ?

    నెహెమ్యా [నెహెమ్యా 5:10,12]

3. నెహెమ్యా యొక్క పేరొక పేరేమి ?

    దిర్ షాదా [నెహెమ్యా 8:9] [తమిళ గ్రంథమందు]

4 .నెహెమ్యా కాలమందు శాస్త్రిగా యున్నవాడు ఎవరు ?

    ఎజ్రా [నెహెమ్యా 8:13]

5. నెహెమ్యా దినములయందు దేవుని మందిరముయొక్క గదులను విచారించుటకు నిర్ణయింపబడినవారు ఎవరు?

    యాజకుడగు ఎల్యాషీబు [నెహెమ్యా 13:4]

6. ఎల్యాషీబు ఎవరితో బందుత్వము కలుగజేసుకొనెను ?

    టోబీయాతో [నెహెమ్యా 13:4]

7. దేవునియొక్క మందిరము ప్రాకారమునందు టోబీయాకు ఒక గది సిద్ధము చేసినది ఎవరు

?

    ఎల్యాషీబు [నెహెమ్యా 13:5]

8. దేవునియొక్క మందిరము ప్రాకారమందున్న ఒక గదిలోయున్న ఎవరి సామగ్రిని నెహెమ్యా పారవేసెను ?

    టోబీయా సామగ్రిని [నెహెమ్యా 13:8]

9. ఎల్యాషీబు కుమారుని పేరేమి ?

    యోయాదాను [నెహెమ్యా 12:10]

10. విశ్రాంతి దినమును ఆచరించుట నూతన పరచినది ఎవరు ?

    నెహెమ్యా [నెహెమ్యా 13:15-22]

11. దేవుని ద్వారా ప్రేమించబడియు, అన్య స్త్రీలద్వారా పాపములో పడిన రాజు ఎవరు ?

    సొలొమోను రాజు [నెహెమ్యా 13:26]

**IV** **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. తన సహోదరులకు వడ్డీ తీసుకొనకుండ డబ్బును ధాన్యమును అప్పుగా ఇచ్చినది ఎవరు ?
నెహెమ్యాను, అతని సహోదరులు, వారి పనివారును వడ్డీ తీసుకొనకుండ అప్పు ఇచ్చిరి. [నెహె 5:10]

2. నెహెమ్యా దినములందు యాజకుల సేవనుండి అపవిత్రులుగా ఎంచబడి పేరు చేయబడినవారు ఎవరు ? ఎందుకు?

హెబాయ్యా వంశస్థులు, హక్కోదు వంశస్థులు, బర్జిల్లయి వంశస్థులు యొక్క పద్దు పుస్తకమును వెదకగా అది కనబడకపోయెను. గనుక వారు అపవిత్రులుగా ఎంచబడి యాజకులలో ఉంచకుండ పేరుచేయబడిరి.

3. ఇశ్రాయేలీయులు బహు కాలము ఆచరింపకుండిన పర్ణశాలల పండుగను నూతన పరచినది ఎవరు ? ఎప్పుడు ఆచరించిరి ?

ఇశ్రాయేలీయులు బహు కాలము ఆచరింపకుండిన పర్ణశాలల పండుగను నెహెమ్యా నూతన పరచి ఆచరించునట్లు చేసెను. దానిని వారు ఏడవ మాసపు ఉత్సవకాలమందు ఆచరించిరి. [నెహె 8:14]

4. జనులు ఆచరించని విడుదల సంవత్సరమైన యేడవ సంవత్సరము [ద్వితి 15:9] ఆచరనను నెహెమ్యా ఏ విధముగా నూతన పరచెను ?

యేడవ సంవత్సరమును భూమికి విశ్రాంతి కలుగజేయు ఆచరనను నూతన పరచెను.అందు పొలమును సాగుబడి చేయక, విత్తకయు, పండ్లను చేర్చకయు యుండవలెను. సమస్త బాకీలను నిర్బంధింపక వదలివేయవలెను. [నిర్గమ 23:10,11; లేవీ 25:2-5]

5. నెహెమ్యా దినములయందు దేవుని సేవ నిమిత్తము, నెహెమ్యాయు జనులు చేసిన నిబంధన ఏమి ?

దేవుని మందిరపు సేవ నిమిత్తము ప్రతి సంవత్సరము తులము వెండిలో మూడవ వంతు ఇచ్చెదమని నిబంధన చేసుకొనిరి. [నెహెమ్యా 10:32,33]

6. నెహెమ్యా దేవుని మందిరమునకు తేవలసిన కట్టెలు అర్పణమును ఏ విధముగా నిర్ణయించెను ?

ధర్మశాస్త్ర గ్రంథమందు వ్రాసియున్నట్టు దేవుడైన యెహోవా బలిపీఠము మీద దహింపజేయుటకు యాజకులలోను లేవీయులలోను జనులలోను కట్టెల అర్పణమును

దేవుని మందిరములోనికి ఎవరు తేవలెనో వారు చీట్లువేసి నిర్ణయించుకొనిరి. [నెహెమ్యా 10:34]

7. నెహెమ్యా నూతన పరచిన ఏదైన రెండు కానుకలను వ్రాయుము ?

    1. కట్టెల అర్పణము. 2. ప్రథమ ఫలము అర్పణము.

8. దేవుని మందిరమునకు తేవలసిన ప్రథమఫలముల అర్పణములను గురించి నెహెమ్యా నిర్ణయించిన వాటిని గురించి వ్రాయుము.

    1. భూమియొక్క ప్రథమ ఫలములను, సకల వృక్షముల ప్రథమ ఫలములను, ప్రతి సంవత్స రము ప్రభువు మందిరమునకు మేము తీసుకొని వచ్చునట్లుగా నిర్ణయించెను.
    2. కుమారులలో జ్యేష్టపుత్రులు, పశువులలో తొలిచూలులు, మందలో తొలిచూలులు దేవుని మందిరములో సేవచేయు యాజకుల యొద్దకు తీసుకొనివచ్చునట్లు నిర్ణయించెను.
    3. పిండిలో ప్రథమ ఫలము, సకల విధములైన వృక్షములలో ప్రథమ ఫలములు, ద్రాక్షరసము, నూనె మొదలైన వాటిని దేవుని మందిరపు గదులలోనికి యాజకుల యొద్దకు తెచ్చునట్లుగా నిర్ణయించెను. [నెహెమ్యా 10:35-37]

9. పదియవ వంతు చెల్లించుటను గూర్చి నెహెమ్యా ఏ విధముగా నిర్ణయించెను ?

    1. పంటలో పదియవ వంతును లేవీయులకు ఇచ్చునట్లుగా నెహెమ్యా నిర్ణయించెను.
    2. లేవీయులైన వీరు ప్రతి పట్టణములోనున్న పంటలో పదియవ వంతును చేర్చుకొనవలెను.
    3. లేవీయులు ఆ పదియవ వంతును తీసుకిరాగా, అహరోను సంతతివాడైన యాజకుడు ఒకడును వారితోకూడ ఉండవలెను. పదియవ వంతులో ఒక వంతు లేవీయులు దేవుని మందిరములోనున్న ఖజానా గదులలోనికి తీసుకొనిరావలెనని నిర్ణయించెను. [నెహె10:37,38]

10. నెహెమ్యా దినములయందు యెరుషలేములోను, ఇతర పట్టణములోను నివాసము చేయువారికి చేయవలసిన దిద్దుబాటులు ఏవి ?

    1. జనులు అధికారులు యెరుషలేములో నివాసము చేసిరి.
    2. మిగిలిన జనులు పరిశుద్ధ పట్టణమగు యెరుషలేమునందు పది మందిలో

ఒకడు నిర్ణయించునట్లును, మిగిలిన తొమ్మండుగురు వేరు పట్టణములో నివసించునట్లును చీట్లు వేసిరి.

3. యెరుషలేములో నివసించుటకు సంతోషముగా ఒప్పుకొనినవారిని జనులు దీవించిరి. [నెహె 11:1,2]

**V క్లుప్తముగా జవాబులు వ్రాయుము :**

1. యెరుషలేముయొక్క గుమ్మములు ఎన్ని ? ఎవి ఏవి ?

యెరుషలేముయొక్క గుమ్మములు పండ్రెండు [12]. అవేవనగా :-

| | | |
|---|---|---|
| 1. గొర్రెల గుమ్మము | 5. లోయద్వారము | 9. నీటి గుమ్మము |
| 2. ముత్యపు గుమ్మము | 6. తూర్పు ద్వారము | 10. గోపురము గుమ్మము |
| 3. పాత గుమ్మము | 7. పెంట గుమ్మము | 11. గుర్రపు గుమ్మము |
| 4. ఎఫ్రాయీము గుమ్మము | 8. ధారయొక్క గుమ్మము | 12. మిషాదు ద్వారము |

2. సహోదరులలో వడ్డిపుచ్చుకొనుటను గురించి నెహెమ్యా చేసిన దిద్దుబాటు ఏమి ?

జనులు క్షామకాలమందు ధన్యమును డబ్బును ప్రధానుల యొద్దను అధికారుల యొద్దను అప్పుతీసుకొనిరి. ఆ అప్పు నిమిత్తమై ప్రధానులు అధికారులు నూటికి ఒక్కటి అను విధముగా వడ్డి తీసుకొనుచుండిరి. దీనినిబట్టి జనులయొక్క మొర్రను, మూల్గుడును నెహెమ్యా వినినప్పుడు, ప్రధానులకును అధికారులకును విరోధముగా మహా సభను సమ కూర్చెను. ప్రధానులు అధికారులను చూచి, "మీరు దేవునికి భయపడి ప్రవర్తింపకూడదా ?" ఈ వడ్డిని తీసుకొనవద్దు అని గద్దించెను. ఇంతవకు తీసుకొనిన వడ్డిని తిరిగి ఇచ్చునట్లు వారికి బుద్ధి చెప్పెను..

ప్రధానులు, అధికారులు ఈ దేవుని యొక్క ఆలోచనకు లోబడినవారు ఇంతవరకు తీసుకొనిన వడ్డిని జనులకు తిరిగి ఇచ్చిరి [ద్వితి 23:19,20]. ఇక ఆ విధముగా చేయమని నెహెమ్యా యొద్ద ప్రమాణము చేసిరి.

3. తన సహోదరులయొద్ద వడ్డికి తీసుకొనువారికి ఏమి సంబవించకూడదని నెహెయ్యా చెప్పెను ? తన సహోదరుల యొద్దనుండి వడ్డి తీసుకొననివారికి దేవుడు వారిని ఏ విధముగా ఆశీర్వధించునని మనము ద్వితియోపదేశకాండములో చదువుచున్నాము ?

1. నెహెమ్యా వస్త్రములను దులిపి, తన సహోదరునియొద్ద వడ్డీ తీసుకొనువాడు, దేవుడు యింటిని అతని సంపాద్యమును దులిపివేయును. ఈ విధముగా వాడు దులిపి వేయబడి ఏమియులేనివాడుగా చేయబడునుగాక అని చెప్పెను [నెహెమ్యా 5:13].

2. తన సహోదరులయొద్ద వడ్డీ తీసుకొననివారిని దేవుడు, అతడు చేయు ప్రయత్నములన్నిటిని [పనులను] ఆశీర్వధించునని ద్వితియోపదేశకాండములో చదువు చున్నాము. [ద్వితి 23:20]

4. బహుకాలముగా ఆచరింపకయుండిన పర్ణశాలల పండుగను నెహెమ్యా దినములయందు ఏ విధముగా ఆచరించిరి ? వివరించుము ?

యెహోవా మోషేకు దయచేసిన గ్రంధములో చూడగా ఏడవ మాసము ఉత్సవకాలమందు ఇశ్రాయేలీయులు పర్ణశాలలో నివాసము చేయవలెనని వ్రాయబడి యుండుట కనుగొనెను. వారు తమ పట్టణములన్నిటిలోను యెరుషలేములోను ప్రకటనచేసి తెలియజేయవలసినది ఏమనగా :-

మీరు పర్వతమునపోయి ఒలీవ చెట్ల కొమ్మలను, అడవి ఒలీవ చెట్ల కొమ్మలను, గొంజిచట్ల కొమ్మలను, ఈత చెట్ల కొమ్మలను, గుబురుగల వేరువేరు చెట్ల కొమ్మలను తెచ్చి, వ్రాయబడినట్లుగా పర్ణశాలలు కట్టవలెను. ఆ ప్రకారమే జనులుపోయి తమ లోగిళ్లలోని దేవుని మందిరపు ఆవరణములోను, నీటి గుమ్మపు వీదిలోను.ఎఫ్రాయీము గుమ్మపు వీదిలోను పర్ణశాలలు కట్టుకొనిరి. మరియు చెరలోనుండి తిరిగివచ్చినవారి సమూహమును పర్ణశాలలు కట్టుకొని వాటిలో కూర్చుండిరి.

నూను కుమారుడైన యెహోషువ దినముల మొదలుకొని అది వరకు ఇశ్రాయేలీయులు ఆలాగు చేసియుండలేదు. అప్పుడు వారికి బహు సంతోషము పుట్టెను. మొదటి దినము మొదలుకొని కడదినమువరకు దేవుని ధర్మశాస్త్ర గ్రంధమును చదివి వినిపించుచువచ్చెను. ఏడు దినములు పండుగను ఆచరించిరి. విధి చొప్పున ఎనిమిదవ దినమున వారు పరిశుద్ధ సంఘముగా కూడుకొనిరి.[నెహె 8:14-18]

5. నెహెమ్యా దినములయందు తెలివియు, బుద్ధిగలవారందరు శపధము పూని ప్రమాణము చేసినది ఏమి ?

1. దేవుని ధర్మశాస్త్రములను అనుసరించి నడుచుకొనుచు, మన ప్రభువైన

యెహోవా నిబంధనలను కట్టడలను ఆచరించుదుమని శపధము పూని ప్రమాణము చేసిరి.

2. దేశపు జనులకు తమ కుమార్తెలను ఇయ్యకయు వారి కుమార్తెలను తమ కుమారులకు పుచ్చుకొనకయు యుందుమనిరి.

3. అమ్మకపు వస్తువులనేగాని భోజన పధార్థములనేగాని అమ్ముటకు తెచ్చిన యెడల విశ్రాంతి దినముననేగాని పరిశుద్ధదినములలోగాని వాటిని కొనకుందుము.

4. ఏడవ సంవత్సరమున విడిచిపెట్టి ఆ సంవత్సరములో బాకీదారుల బాకీలు వదలి వేయుదమని నహెమ్యా దినములయందు తెలివియు బుద్ధిగలవారందరు శపధము పూని ప్రమాణము చేసికొనిరి. [నెహెమ్యా 10:28-31]

6. టోబీయాయొక్క సామగ్రియంతయు అవతల పారవేయబడి దేవాలయము శుబ్రము చేయబడెను. వివరించుము.

దేవుని మందిరపు గదిమీద నిర్ణయింపబడిన యాజకుడగు టోబీయాతో బంధుత్వము కలుగజేసుకొని నైవేధ్యము, సాబ్రాణిని, పాత్రలను, గింజలలో పదియవ భాగమును, క్రొత్త ద్రాక్షరసమును లేవీయులకును గాయకులకును, ద్వారపాలకులకును ఏర్పడిన నూనెను, యాజకులకు తేవలసిన ప్రతిష్టవస్తువులును పూర్వము ఉంచు స్థలమునొద్ద, అతనికి ఒక గొప్ప గది సిద్ధముచేసియుండెను. ఆ సమయములో నేను యెరుషలేములో ఉండలేదు.

ఎందుకనగా, బబులోను దేశపు రాజైన అర్తహషస్త యేలుబడియందు ముప్పది రెండవ సంవత్సరమున నేను రాజును దర్శించి, కొన్ని దినములైన తరువాత రాజునొద్ద సెలవు పుచ్చుకొని యెరుషలేము వచ్చి ఎల్యాషీబు దేవుని మందిరములో టోబీయాకు ఒక గది ఏర్పరచి చేసిన కీడంతయు తెలుసుకొంటిని. అప్పుడు బహుగా దు:ఖపడి గదిలోనుండి టోబీయాయొక్క సామగ్రియంతయు అవతల పారవేసి, గదులన్నియు శుబ్రము చేయుడని ఆజ్ఞాపింపగా వారాలాగుచేసిరి. పిమ్మట మందిరపు పాత్రలను, నైవేధ్యపధార్ధములను నేనక్కడ మరల తెప్పించితిని. [నెహెమ్యా 13:4-9]

7. నెహెమ్యా విశ్రాంతి దినమును ఏ విధముగా పరిశుద్ధపరచెను ?

1. విశ్రాతి దినమును భ్రష్టుచేయు యూదులలో కొందరు ద్రాక్షతొట్లను త్రొక్కుటయు, గింజలు తొట్లలో పోయుటయు, గాడిదలమీద బరువులు మోపుటయు ఆహార

వస్తువులు ఆ దినము అమ్ముటయు, నెహెమ్యా చూచి దానిని ఆటంకపరచి వారిని గద్ధించెను.

2. దేశస్థులు విశ్రాంతి దినమును భ్రష్టుచేయుటకు, ఆ దినమున ధాన్యమును మరి ఏ వస్తువులును కొనకూడదని ఆజ్ఞాపించెను.

3. విశ్రాంతి దినమును అపవిత్రపరచు విధముగా వ్యాపారులు తమ వస్తువులు అమ్మకుండునట్లు విశ్రాంతి దినమునకు ముందు చీకటి పడినప్పుడు యెరుషలేము గుమ్మములను మూసి వేయవలెననియు, విశ్రాంతి దినము గడుచువరకు వాటిని తీయకూడదనియు ఆజ్ఞాపించెను.

4. వర్తకులు నానా విధములైన వస్తువులను అమ్మువారు యెరుషలేముకు అవతల బసచేసుకొనిరి. నెహెమ్యా వారిని గద్ధించి మీరు గోడచాటున ఎందుకు బసచేసి కొంటిరి ? ఇంకొకసారి ఆలాగు చేసిన యెడల మిమ్మును పట్టుకొందునని చెప్పెను. ఈ విధముగా నెహెమ్యా విశ్రాంతి దినమును పరిశుద్ధపరచెను. [నెహె13:15-21].

8. అన్యాజాతి స్త్రీలను వివాహము చేసుకొనిన యూదులను నెహెమ్యా ఏ విధముగా కనిపెట్టి గద్దించెను? దానవలన కలుగు కీడునుగూర్చి అతడు జనులను హెచ్చరించి చెప్పినది ఏమి ?

అష్డోదు, అమ్మోను, మోయాబు సంబంధిలైన స్త్రీలను వివాహము చేసికొనిన కొందరు యూదుల కుమారులలో సగముమంది అష్డోదు భాష మాట్లాడువారు. వారికి యూదబాష ఎవరికిని రాదు. దీనిని నెహెమ్యా చూచి ఆ యూదులను కనుగొని వారిని గద్దించి, వారిని శపించి, కొందరిని బట్టి, వారి తల వెంట్రుకలను ఫెరకివేసి, మీరు వారి కుమారులకు మీ కుమార్తెలైనను ఇయ్యకయు, మీకుమారులకైనను మీరైనను వారి కుమార్తెలను పుచ్చుకొనకయు యుండవలెనని వారిచేత దేవుని పేరట ప్రమాణము చేయించెను. నహెమ్యా జనులను చూచి, అన్యస్త్రీలు మిమ్మును పాపము చేయునట్లు చేయుదురు.మరియు దేవునికి ద్రోహులై గొప్ప కీడును చేయించెదరు. ఉదాహరణముగా - ఇశ్రాయేలు రాజైన సొలొమోను దేవుని చేత ప్రేమింపబడినవాడై అన్య స్త్రీలు పాపము చేయించలేదా ? అందున అన్య స్త్రీలను మీయొద్దనుండి తీసివేయుడి. దానివల కలుగు కీడును గురించి జనులను హెచ్చరించి చెప్పెను. [నెహె 13:23-29]

**VI** **<u>వివరించి వ్రాయుము</u>** :.

1. నెహెమ్యా యొక్క దిద్దుబాటులను వాక్యాధారముతో వ్రాయుము. [లేక] నెహెమ్యా దిద్దుబాటులలో ఏవైన పదిని వాక్యాధారముతో వ్రాయుము.

1. నెహెమ్యా పడిపోయిన యెరుషలేము యొక్క ప్రాకారమును దాని గుమ్మములను మరల కట్టెను [నెహెమ్యా ..అ,3].
2. నెహెమ్యా సహోదరులలో వడ్డి పుచ్చుకొనుటను నిలిపెను. [నెహెమ్యా 5:1-13]
3. అతడు వంశావలులనుబట్టి జనులను లెక్కించి, తమ పూర్వోత్తరములను నిరూపించజాలని యాజకులనుయాజకసేవనుండి తీసివేసెను. [నెహె 8:14-18]
4. అతడు ఇశ్రాయేలీయులు బహు కాలముగా ఆచరింపకుండిన పర్ణశాలల పండుగను నూతన పరచి, ఆచరించునట్లు చేసెను. [నెహెమ్యా 8:14-18]
5. వివాహ విషయములో చేసిన దిద్దుబాటు - అన్యజాతులతో మిశ్రమ వివాహ ములను చేయుట అతడు రద్దు చేసెను. [నెహెమ్యా 10:27-30; 13:23-30]
6. అతడు విశ్రాంతి దినమును ఆచరించుటను నూతన పరచెను. [నెహె 10:31; 13:15-22]
7. ఏడవ సంవతరమున భ్ఃఊమికి విశ్రాంతి కలుగజేయు ఆచరనను నూతన పరచెను. అందు పొలమును సాగుబడి చేయకయు, విత్తకయు , పండ్లను చేర్చకయు ఉండవలెను. సమస్త బాకీలను నిర్బందింపక వదలి వేయవలెను. [నెహెమ్యా 10:31; నిర్గమ 23:10.11;ద్వితి 15:1-10; లేవీ 25:2-5;]
8. దేవిని మందిరపు సేవ నిమిత్తము, ప్రతి సంవత్సరము వెండిలో మూడవ వంతు ఇచ్చెదమని నిబంధన చేసుకొనిరి. [నెహెమ్యా 10:32.33]
9. కట్టెల అర్పణమును నూతన పరచెను. [నెహెమ్యా 10:34; 13:31]
10, ప్రధమ ఫలము అర్పణమును నూతన పరచెను. [నెహెమ్యా 10:35-37]
11. లేవీయులకు ఇవ్వవలసిన పదియవ వంతును, లేవీయుల పదియవ వంతునుండి యాజకుల కివ్వవలసిన పదియవ వంతును నూతన పరచెను. [నెహెమ్యా 10:37,38]
12. ఇశ్రాయేలీయులును లేవీయులును దేవిని మందిరమును పరామర్శించు టకైన ధాన్యము, క్రొత్త ద్రాక్షరసము, నూనె మొదలైన పధార్ధములను ఇచ్చుటను గూర్చిన దిద్దుబాటు [నెహె 10:39]

13. యెరుషలేములోను ఇతర పట్టణములలోను నివాసము చేయువారిని గూర్చి దిద్దుబాటు చేసెను. [నెహెమ్యా 11:1-3]

14. యాజకులకును లేవీయులకును పొలములలోనుండి రావలసిన భాగములను గూర్చిన దిద్దుబాటు చేసెను [నెహెమ్యా 12:44,47; 13:10-13]

15. దేవుని మందిరము శుభ్రము చేయబడెను. టోబీయాయొక్క సామగ్రి యంతయు అవతల పారవేయబడెను. [నెహెమ్యా 13:4-9]

**VII** <u>నీతిబోధ</u> :- **సంఘమును కాపాడు ఉపదేశములు నష్టపడి, సంఘము వెనుకబడిన స్థితిలో నున్నప్పుడు, పాపము నెదిరించ ఉపదేశములను బోధించు, నెహెమ్యాయొక్క ఆత్మ గలిగిన దైవసేవకులతో మనము సహకరించవలెను.**

- - - - -

Std -8 పాఠము - 3

# వష్తి మరియు ఎస్తేరు

[ఎస్తేరు అధ్యా. 1,2]

**I** **<u>కంఠత వాక్యము</u> :**

**సామెతలు 31:30 :-** అందము మోసకరము,సౌందర్యము వ్యర్థము. యెహోవాయందు భయభక్తులు కలిగిన స్త్రీ కొనియాడబడును.

**II** **<u>సందర్భములు : ఎవరు ? ఎవరితో ? ఎప్పుడు చెప్పిరి ?</u>**

1. [a] "బహు తిరస్కారమును కోపమును పుట్టును" [ఎస్తేరు 1:18]

2. [b] "వష్తి కంటె యోగ్యురాలిని తాము రాణిగా చేయవలెను" [ఎస్తేరు 1:19]

**ఎవరు** - మెమూకాను **ఎవరితో** - అహష్వేరోషు రాజుతో

**ఎప్పుడు :-** మెమూకాను అహష్వేరోషు రాజుతో, వష్తి అవిధేయత చూపినందున రాజుకు మాత్రమేకాదు రాజుయొక్క సకల సంస్థానములోనుండు అధిపతులందరి యెడలను జనులందరి యెడలను నేరస్థురాలాయెను. ఈ సంగతి బయట పడగానే స్త్రీలందరు దాని విని, ముఖము యెదుటనే తమ పురుషులను తిరస్కారము చేయుదురు. మరియు పారసీకుల యొక్కయు మాదీయులయొక్కయు నాయకపత్నులు రాణి చేసినదానిని సమాచారము విని, రాణి పలికినట్లు ఈ దినమందు రాజుయొక్క అధిపతులందరితో పలుకుదురు. దీనివలన బహు తిరస్కారము

కోపము పుట్టును. రాజునకు సమ్మతి ఆయెనా, వస్తి రాజైన అహష్వేరోషు సన్నిధికి ఇకను రాకూడదు. వస్తి కంటె యోగ్యురాలిని రాణినిగా తాము చేయవలెనని చెప్పెను.

III **ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము** :

1. అహష్వేరోషు రాజు ఎన్ని సంస్థానములను [దేశములను] ఏలెను ?

   నూట ఇరువది యేడు సంస్థానములను [దేశములను] ఏలెను. [ఎస్తేరు 1:1]

2. అహష్వేరోషు, తన మహిమగల రాజ్యముయొక్క ఐశ్వర్యప్రభావములను ఎన్ని దినములు కనుపరచెను?

   నూట ఎనుబది దినములు [180 దినములు] [ఎస్తేరు 1:4]

3. రానియైన వస్తి ఎవరికి విందు చేసెను ?

   స్త్రీలకు విందు చేసెను. [ఎస్తేరు 1:9]

4. వస్తికి శిక్ష ఇవ్వమని ఆలోచన ఇచ్చినది ఎవరు ?

   మెమూకాను [ఎస్తేరు 1:16]

5. అహష్వేరోషు రాజుయొద్దకు తెచ్చుటకు ముందు, కన్యక స్త్రీలను ఎవరియొద్ద అప్పగించిరి ?

   హేగే వశము అప్పగించిరి. [ఎస్తేరు 2:3]

6. మొర్దకై ఏ వంశమునకు చెందినవాడు ? ఎవరి కుమారుడు ?

   బెన్యామీను వంశస్థుడు. యాయీఓరు కుమారుడు. [ఎస్తేరు 2:5]

7. ఎస్తేరును రాజుయొక్క అంతఃపురమునకు తీసుకొనివెళ్ళినప్పుడు, మొర్దకై ఎస్తేరుకు ఏమి కనపరచకూడదని ఆజ్ఞాపించెను ?

   నీ జాతిని నీ వంశమును కనుపరచకూడదని ఎస్తేరుకు మొర్దకై ఆజ్ఞాపించెను.[ఎస్తేరు 2:10]

8. అహష్వేరోషు రాజుయొక్క సౌందర్యవంతులైన కన్యకలకు కావలికాయు షండుడు ఎవరు ?

   షయష్గజు [ఎస్తేరు 2:14]

9. ఎస్తేరుయొక్క మారు పేరేమి ?

   హదస్సా [ఎస్తేరు 2:7]

10 ఎస్తేరును అహష్వేరోషు రాజుయొక్క అంతఃపురమునకు ఎప్పుడు తీసుకొనివెళ్లిరి ?

   అహష్వేరోషు ఏలుబడియందు యేడవ సంవత్సరమున టేబేతు అను పదియవ నెలలో తీసుకొని వెళ్లిరి.

11. ఎస్తేరు ఎవరికి బదులుగా రాణిగా నియమింపబడెను ?

వష్తికి బదులుగా నియమింపబడెను. [ఎస్తేరు 2:17]

12. రాజైన అహష్వేరోషును చంపుటకు ఆలోచించుకొనినవారు ఎవరు ?

బిగ్తాను. తెరసు [ఎస్తేరు 2:21]

13. ఎస్తేరు, మొర్దెకై ఎవరి ద్వారా వర్తమానము చెప్పిపంపిరి ?

షండుడైన హతాకు ద్వారా చెప్పిపంపిరి. [ఎస్తేరు 4:5]

IV **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. అహెష్వేరోషు రాజు ఏ దేశమునుండి ఏ దేశము వరకు ఎన్ని సంస్థానములు ఏలెను ?

హిందూదేశము మొదలుకొని కూషు దేశమువరకు నూట ఇరువది యేడు సంస్థానములు ఏలెను. [ఎస్తేరు 1:1]

2. అహష్వేరోషు రాజు ఎప్పుడు విందు చేసెను ? ఆ విందుకు పిలువబడి వచ్చినవారు ఎవరు ?

రాజైన అహష్వేరోషు ఏలుబడియందు మూడవ సంవత్సరమున తన అధిపతులందరికిని సేవకులకును విందు చేయించెను. పారశీక దేశము యొక్కయు మధ్య దేశము యొక్కయు, పరాక్రమశాలులను ఘనులను సంస్థానాధిపతులును అతని సన్నిధికి వచ్చిరి. [ఎస్తేరు 1:2,3]

3. అహష్వేరోషు రాజు తన మహాత్యాతిశయ ఘనతలను కనపరచునట్లు జనులందరికి ఎన్ని దినములు విందు చేసెను ?

రాజు కోటలోని తోట ఆవరణములో ఏడు దినములు విందు చేసెను. [ఎస్తేరు 1:5]

4. అహష్వేరోషు రాజు, రాణియైన వష్తిపై కోపగించుటకు గల కారణమేమి ? [లేక] అహష్వేరోషు రాజు, రాణియైన వష్తిని త్రోసివేయుటకు కారణమేమి ?

రాజు నపుంసకుల ద్వారా చెప్పి పంపిన ఆజ్ఞకు, రాణి అవిధేయత చూపినందున తన రాణియొక్క శ్రేష్టతను కోల్పోయెను. [ఎస్తేరు 1:12]

5. రాజైన అహష్వేరోషు యెదుట ఉపచారముచేయు నపుంసకులు ఎంతమంది ? వారెవరు ?

రాజైన అహష్వేరోషు యెదుట ఉపచారముచేయు నపుంసకులు ఏడుగురు. వారెవరనగా :-

1, యెహోమాను 2. బిజ్తా 3. హర్బోనా 4. బిగ్తా 5. అబగ్తా 6. జేతరు 7. కర్కసు [ఎస్తేరు 1:11,12]

6. అహష్వేరోషు రాజుయొక్క సన్నిధిని దర్శించిన పారశీకులయొక్కయు మాదీయుల యొక్కయు ప్రధానులు ఎవరు?

1. కర్సెనా 2. షెతారు 3. అద్మాతా 4. తర్షీషు 5. మెరెసు 6. మర్సెనా 7. మెమూకాను [ఎస్తేరు1:15]

7. మొర్దెకైయొక్క తండ్రి ఎవరు ? మొర్దెకై ఏ విధముగా బబులోను దేశమునకు కొనిపోబడెను ?

మొర్దెకై యొక్క తండ్రి యాయీరు. ఇతడు ఒక యూదుడు. బబులోను రాజైన నెబుకద్నెజరు యూదా రాజైన యెకోన్యాను పట్టుకొని పోయినప్పుడు, ఇతడు యెకోన్యాతో కూడ యెరుషలేమునుండి చెరపట్టబడిన వారిలో ఒకడు [ఎస్తేరు 2:5,6]

8. హేగే యొద్ద అప్పగింపబడిన కన్యక స్త్రీలు, అహష్వేరోషు రాజుయొద్దకు వెళ్లుటకు ముందు ఎన్ని దినములు ఏ విధముగా.పరిమళ క్రియలు చేయబడి శుద్ధీకరించబడిరి ? [లేక] షూషను కోటలో కన్యకలు ఏలాగు శుద్ధీకరించబడిరి ?

ఒక్కొక్క కన్యక స్త్రీ ఆరుమాసములు గోపరస తైలముతోను, ఆరుమాసములు సుగంధవర్గములతోను, స్త్రీల పరిమల క్రియలకొరకైన మరి వేరు పధార్ధములతోను స్త్రీలు పరిమల క్రియలు ముగించి రాజు నొద్దకు పోవువారు పండ్రెండు మాసములైన తరువాత రాజైన అహరష్వేరోషు నొద్దకు ఎళ్లుటకు ఒక్కొక్క చిన్నదానికి వంతు వచ్చినప్పుడు ఒక్కొక్క చిన్నది రాజునొద్దకు ఆ విధముగా పోవుచుండెను. ఏమనగా ఆ తీరున వారు పరిమల క్రియలుచేయు కాలము సంపూర్ణమగుచుండెను. [ఎస్తేరు 2:12]

9. ఎస్తేరు మొర్ధకైకి ఏ విధముగా లోబడి యుండెను ?

ఎస్తేరు మొర్ధకై యొక్క పోషణమందున్న కాలమున చేసినట్టుగానే ఇప్పుడును అతని మాటకు ఆమె లోబడుచుండెను. గనుక మొర్దేకై తనకు ఆజ్ఞాపించిన ప్రకారము ఎస్తేరు తన జాతినైనను తన వంశమునైనను తెలియజేయకుండెను. [ఎస్తేరు 2:20]

VI **క్లుప్తముగా జవాబులు వ్రాయుము :**

1. వష్తి యొక్క అవిధేయతవలన కలుగబోవు సంభవములను గూర్చియు దానికి రాజైన అహష్వేరోషు ఏమి చేయవలెనో దానిని గూర్చియు మేమూకాను రాజుతో ఏమి చెప్పెను ?

అహష్వేరోషు రాజు విందు చేసి ముగించు ఏడవ దినమందు, సౌందర్యముగల వష్తిని కూడి వచ్చిన జనమునకును, అధిపతులకును రాణియొక్క సౌందర్యమును కనుపరచ

వలెనని ఆమెను పిలిపించెను. ఆమె రాననిచెప్పెను. అప్పుడు రాజు మిగుల కోపపడి, ధర్మశాస్త్రమును బట్టి ఆమెకు ఏమి చేయవలెనని అడిగెను..

అప్పుడు మెమూకాను, వష్తి రాజుకు విధేయత చూపలేదు అను సంగతి స్త్రీలందరికి తెలిసినయెడల వారు తమ పురుషులను తిరష్కారము చేయుదురు.. ఈ సంగతి వినిన పారసీయుల యొక్కయు మాదీయుల యొక్కయు ఆ విధమగానే చెప్పుదురు. దీనివలన బహు తిరస్కారము కోపము పుట్టును. రాజునకు సమ్మతి ఆయెనా వష్తి రాజైన అహష్వేరోషు సన్నిధికి ఇకను రాకూడదు. మరియు వష్తికంటె యోగ్యురాలిని రాణిగా తాముచేయవలెను, ఈ రాజాజ్ఞను పారసీకులకును మాదీయులకును రాజాజ్ఞ పుట్టవలెను. ఈ విధముగా రాజుచేయ నిర్ణయమువలన స్త్రీలందరు తమ పురుషులను సన్మానించెదరు అని చెప్పెను. [ఎస్తేరు 1:10-20]

2. ఎస్తేరుకు ఎప్పుడు రాజ్య కిరీటము త్లమీద ఉంచి రాణిగా చేయబడెను ?

రాణిగా ఉన్న వష్తి అహష్వేరోషు రాజుకు అవిధేయత చూపినందున ఆమె యొక్క స్థానమునుండి ఆమెను తీసివేసి, రాజుయొక్క దృష్టికి ప్రియమైన కన్యక రాణిగా యుండ లెనని తీర్మాణము చేయబడెను.ఈ రాజుయొక్క తీర్మాణము ఆజ్ఞయు ప్రచురింపబడి అనేకమైన కన్యకలు షూషను కోటలో చేర్చబడిరి. ఎస్తేరుకూడ రాజుయొక్క నగరుకు తేబడెను. ఆమె కూడ ఇతర కన్యకలవలె ఆరు మాసములు గోపరస తైలముతోను ఆరు మాసములు సుగంధవర్గములతోను స్త్రీల పరిమళ క్రియలకొరకైన మరి వేరు పధార్ధముల తోను శుద్ధీకరింపబడెను. ఈ విధముగా స్త్రీలు పరిమళ క్రియలు పండ్రెండు మాసములైన తరువాత రాజునొద్దకు తీసుకొని వెళ్లిరి. అప్పుడు రాజు స్త్రీలందరికంటె ఎస్తేరును ప్రేమించెను.

కన్యకలందరికంటె ఎస్తేరు రాజుయొద్ద దయా దాక్షిణ్యము పొందెను. అందుచేత రాజు రాజ్య కిరీటమును ఆమె తలమీద ఉంచి ఎస్తేరును వష్తికు బదులుగా రాణిగా నియమించెను. [ఎస్తేరు 2:4-17]

3. ఎస్తేరుయొక్క గుణగనాలను వ్రాయుము .

1. ఎస్తేరు మొర్ధకై పోషణయందున్నప్పుడు అతనికి లోబడి నడచెను. అదే విధముగా ఆమెకు రాజు దృష్టియందు దయ కలిగినప్పుడు అతనికి లోబడి నడచుచుండెను. [ఎస్తేరు 2:20]

2. ఎస్తేరు కన్యకల మఠమునందు హేగే నిర్ణయించిన అలంకారముగాక మెరి ఏమియు కోరలేదు.

3 ఎస్తేరు తమ జనముపై వచ్చు కీడును చూడలేనిదిగాను తన జాతికి వచ్చిన నాశనమును సహించలేనిదిగా యుండెను. ఎట్లనగా - యూదుల శ్రేష్టుడైన హామాను, రాజైన అహష్వేరోషు అనుమతితో సకల యూదులను నాశనము చేయుటకు ప్రణాలిక వేసినప్పుడు, ఎస్తేరు తన పనికత్తెలతోకూడ మూడు దినములు ఉపవాసముండి ప్రార్థించి, నేను నశించిన నశించుదునని తన ప్రాణమునుకూడ చూడక, రాజుయొక్క బంగారు దండమును చాపితినే తప్ప రాజుయొద్దకు వెళ్లలేమను ఆజ్ఞను అతిక్రమించి, రాజుయొద్దకు ప్రవేశించి తన ప్రజల కొరకు విజ్ఞాపన చేసెను.ఆ విధముగా ఎస్తేరు తన జనులకొరకు ఉపవాసముండెను. విజ్ఞాపన చేసెను. మేలుకొరకు వెతికెను. తన ప్రాణమును ఇచ్చుటకు సిద్ధముగా యుండెను.

[ఎస్తేరు 4:16]

**VI** **<u>వివరించి వ్రాయుము</u> :**

1. వష్తియొక్క అవిధేయతవలనను ఎస్తేరుయొక్క విధేయవలన పొందిన ప్రతిఫలములను వాక్యాధారముతో వ్రాయుము.

**[a] వష్తియొక్క అవిధేయతయు దాని ప్రతిఫలము** :- అహష్వేరోషు రాజు విందు చేసి ముగించు ఏడవ దినమందు, సౌందర్యముగల వష్తిని కూడి వచ్చిన జనమునకును, అధిపతులకును రాణియొక్క సౌందర్యమును కనుపరచవలెనని ఆమెను పిలిపించెను [ఎస్తేరు 1:10]. ఆమె రానని చెప్పెను. అప్పుడు రాజు మిగుల కోపపడి, ధర్మశాస్త్రమును బట్టి ఆమెకు ఏమి చేయవలెనని అడిగెను [ఎస్తేరు 1:14]. అప్పుడు మెమూకాను రాజుకు సమ్మతి ఆయెనా, వష్తి రాజైన అహష్వేరోషు సన్నిదికి ఇక రాకూడదు. మరియు వష్తికంటె యోగ్యురాలిని రాణిగా చేయవలెను అని చెప్పెను. రాజు మెమూకాను మాట ప్రకారము చేసెను. ఈ విధముగా వష్తి తన అవిధేయటవలన తన రాణియుక్క స్థానమును పోగొట్టు కొనెను. [ఎస్తేరు 1:16-20]

**[b] ఎస్తేరుయొక్క విధేయత దాని ప్రతిఫలము :-** దేశమందున్న:సౌందర్యవతులైన కన్యకలను పోగుచేసి, రాజుయొక్క దృష్టికి ప్రియమైన వష్తికి బదులుగా రాణియగును. రాజాజ్ఞ అని నిర్ణయము ప్రచురముచేయబడి కన్యకలు అనేకులు షూషను కోటక

పోగుచేసిరి. ఎస్తేరు నగరునకు తేబడి స్త్రీలను కాయు హేగే వశమున అప్పగించబడెను [ఎస్తేరు 2:8].

ఎస్తేరు మొర్దెకైయొక్క పోషణమందున్న కాలమున చేసినట్టుగానే, ఇప్పుడును అతని మాటకు లోబడుచుండెను. గనుక మొర్దెకై తనకు ఆజ్ఞాపించిన ప్రకారము ఎతేరు తన జాతినైనను వంశమునైనను తెలియజేయక యుండెను. [ఎస్తేరు 2:20]

ఎస్తేరు రాజు నొద్దకు వెళ్లుటకు వంతు వచ్చినప్పుడు, స్త్రీలను కాయు రాజుయొక్క షండుడైన హేగే నిర్ణయించిన అలంకారముగాక ఆమె మరేమియు కోరలేదు. ఎస్తేరును చూచినవారందరికి ఆమెయందు దయ పుట్టెను.[ఎస్తేరు 2:15.

స్త్రీలందరికంటె రాజు ఎస్తేరును ప్రేమించెను. కన్యకలందరికం టె ఆమె అతనువలన దయాదాక్షిణ్యములుపొందెను. అతడు రాజ్య కిరీటమును ఆమె తలమీద ఉంచి ఆమెను వష్తికి బదులుగా నియమించెను.[ఎస్తేరు2:17].

అంతమాత్రమేకాదు, యూదుల శత్రువైన హామాను హష్వేరోషు రాజుయొక్క అనుమతితో యూదులందరిని చంపవలెనని యున్నప్పుడు, మొర్దెకి ఆలోచనకు లోబడి ఎస్తేరు తన పనికత్తెలతోకూడ మూడు దినములు ఉపవాసముతో ప్రార్థించి, నేను నశించినను నశించుదునని తన ప్రాణమును రమ్యముగా ఎంచక, రాజు తన బంగారు దండమును చాపితేనే తప్ప రాజుయొద్దకు వెళ్లకూడదను ఆజ్ఞను అతిక్రమించి, రాజుయొద్దకు ప్రవేశించి తన జనులకొరకు విజ్ఞాపనచేసెను. రాజుయొక్క దృష్టియందు దయపొంది తన జనులకు వచ్చు నాశనమునుండి వారిని తప్పించెను.[ఎస్తేరు 4:16].

ఈ విధముగా ఎస్తేరు తన విధేయత వలన యూదులకు వెలుగును, సంతోషము, ఆనందమును, ఘనతయు కలుగుటకు కారణముగా యుండెను.

VII **నీతిబోధ :** **వష్తి రాజునకు చూపిన అవిధేయత, ఆయె తన యొక్క ఉన్నతమైన అంతస్థును పోగొట్టుకొనునట్లు చేసెను. మనము మనయొక్క రాజైన యేసుకు అవిధేయత చూపి, అందువలన ఆయనయొక్క ఆశీర్వాదములను నష్టపరచుకొనకూడదు.**

- - - - -

Std - 8 పాఠము - 4

## మొర్దెకై మరియు హామాను

I **కంఠత వాక్యము :**

**గలతీయులకు 6:7,8 :-** మోసపోకుడి, దేవుడు వెక్కిరింపబడడు. మనుష్యుడు ఏది విత్తునో ఆ పంటనే కోయును. ఏలయనగా తన శరీరేచ్ఛలను బట్టి విత్తువాడు తన శరీరమునుండి క్షయమను పంటకోయును. ఆత్మనుబట్టి విత్తువాడు ఆత్మనుండి నిత్యజీవమను పంట కోయును.

**సామెతలు 26 : 27 :-** గుంటను త్రవ్వువాడే దానిలో పడును. రాతిని పొర్లించువానిమీదికి అది తిరిగి వచ్చును.

II **సందర్భములు : ఎవరు ? ఎవరితో ? ఎప్పుడు చెప్పిరి ?**

1. "నీవు రాజాజ్ఞను ఎందుకు మీరుచున్నావు" [ఎస్తేరు 3:3]

**ఎవరు** - రాజు గుమ్మమునయున్న రాజు సేవకులు" **ఎవరితో** - మొర్దెకైతో

**ఎప్పుడు :-** రాజు గుమ్మమునయున్న రాజు సేవకులందరు మోకాళ్లూని హామానుకు నమస్కరించి మొర్ధకై వంగకయు నమస్కారము చేయకయు నుండగా రాజు గుమ్మమున నున్న రాజు సేవకులు రాజాజ్ఞను మీరుచున్నావని మొర్దెకైని అడిగిరి.

2. [a] "నీవు ఈ సంమయమందు ఏమియు మాటలాడక మౌనముగా యున్నయెడల, యూదులకు సహాయమును విడుదలయు మరియొక దిక్కునుండి వచ్చును".

[b] "నీవు ఈ సంమయమును బట్టియె రాజ్యమునకు వచ్చితివేమో" [ఎస్తేరు 4:14]

**ఎవరు** - మొర్దెకై **ఎవరితో** - హతాకు మూలముగా ఎస్తేరుతో

**ఎప్పుడు :-** యూదులను నాశనము చేయుటకు షూషను కోటనుండి వచ్చిన రాజాజ్ఞయొక్క ప్రతిని హతాకు మూలముగా ఎస్తేరుకు ఇచ్చి పంపి, తన జనులను విషయమై రాజును వేడుకొని అతని సముఖమందు విన్నపము చేయుటకై రాజుయొద్దకు పోవలెనని చెప్పెను. అప్పుడు ఎస్తేరు ఎవరైనను పిలువబడక, రాజు సముఖమునకు వచ్చిన యెడల రాజు బంగారు దండము చాపితేనే తప్ప, లేనియెడల చావవలెనను ఒక తప్పు అయిన ఆజ్ఞ యుండెను. అయినను ఈ ముప్పది దినములలో నన్ను పిలువలేదు. అప్పుడు మొర్దెకై ఎస్తేరుతో నీవు రాజుయొక్క నగరులో ఉన్నంత మాత్రము చేత యూదులందరి

కంటె నీవు తప్పించుకొందువని నీ మనస్సులో తలంచుకొనవద్దు. నీవు ఈ సమయమందు ఏమియు మాటలాడక మౌనముగా ఉన్నయెడల యూదులకు సహాయమును విడుద లయు మరియుక దిక్కునుండి వచ్చునుగాని, నీవును నీ తండ్రి యింటివారును నశించు

దురు. నీవు ఈ సమయమును బట్టియే రాజ్యమునకు వచ్చితివేమో ఆలోచించుకొనుమని చెప్పుమనెను.

3. "ప్రవేశించుట న్యాయ వ్యతిరిక్తముగా యున్నను, నేను రాజునొద్దకు ప్రవేశించుదును. నేను నశించినను నశించెదను" [ఎస్తేరు 4:16].

**ఎవరు** - ఎస్తేరు హతాకు మూలముగా **ఎవరితో** - మొర్దెకైతో

**ఎప్పుడు :-** నీవు ఈ సమయమందు ఏమియు మాటలాడక మౌనముగా ఉన్నయెడల యూదులకు సహాయమును విడుదలయు మరియుక దిక్కునుండి వచ్చునుగాని, నీవును నీ తండ్రి యింటివారును నశించుదురు. నీవు ఈ సమయమును బట్టియే రాజ్యమునకు వచ్చితివేమో ఆలోచించుకొనుమని మొర్దెకై చెప్పినప్పుడు, ఎస్తేరు - "నీవుపోయి షూషనునందు కనబడిన యూదులందరిని సమాజ మందిరమునకు సమకూర్చి నా నిమిత్తము ఉపవాసముండి, మూడు దినములు అన్నపానములు చేయ కుడి. నేనును నా పనికత్తెలును కూడ ఉపవాసముందుము.."ప్రవేశించుట న్యాయ వ్యతిరిక్తముగా యున్నను, నేను రాజునొద్దకు ప్రవేశించుదును. నేను నశించినను నశించెదను" అని చెప్పుమని చెప్పిపంపెను.

4. "నీవు చెప్పినదానిలో ఒకటియు విడువక అంతయు చేయుమనెను" [ఎస్తేరు 6:10]

**ఎవరు** - అహష్వేరోషు రాజు **ఎవరితో** - హామానుతో

**ఎప్పుడు** :- అహష్వేరోషు రాజు రాజ్యపు సంచార గ్రంథమునుండి ద్వారపాలకులైన బిగ్తాను తెరెషు రాజుకు విరోధముగా చేసిన సధిని, మొర్ధకై రాజుకు తెలిపెననియు, దానికొరకై మొర్దెకైకి బహుమతి, ఘనత చేయలేదనియు తెలుసికొని, మొర్దెకైని ఘనపరచవలెనని కోరెను. అప్పుడు అచ్చటికి వచ్చిన హామానును, రాజు ఘనపరచవనపేక్షించువానికి ఏమి చేయవలెనని అడిగెను. అందుకు హామాను రాజు ఘనపరచపేక్షించువానికి చేయవలసినది చెప్పినప్పుడు, రాజు, "నీవు చెప్పినదానిలో ఒకటియు విడువక అంతయు చేయుము " అని చెప్పెను.

5. [a] "నా విజ్ఞాపనను బట్టి నా ప్రాణమును, నా మనవిని బట్టి నా జనులను నా కనుగ్రహింపబడునుగాక" [ఎస్తేరు 7:3]

[b] "నేనును నా జనులునుకూడ అమ్మబడినవారము" [ఎస్తేరు 7:4]

**ఎవరు** - ఎస్తేరు **ఎవరితో** - అహష్వేరోషు రాజుతో

**ఎప్పుడు :-** ఎస్తేరు చేసిన రెండవ రోజు విందుకు రాజును హామానును వచ్చి యుండిరి. విందులో ద్రాక్షరసము పోయునప్పుడు రాజు ఎస్తేరుతో, ఎస్తేరు రాణీ నీ విజ్ఞాపన ఏమిటి ? అది నీ కనుగ్రహింపబడును. నీ మనవి ఏమిటి ? రాజ్యములో సగము మట్టుకైనను నీ కనుగ్రహించెదను. అప్పుడు ఎస్తేరు రాజా నీ దృష్టికి నేను దయ పొందిన దానినైన యెడల రాజవైన తమకు సమ్మతియైతే నా విజ్ఞాపనను బట్టి నా ప్రాణమును, నా మనవిని బట్టి నా జనులను నాకనుగ్రహింపబడును. గాక, సంహరింపబడుటకును, హతముచేయబడి నశించు టకును నేనును నా జనులును కూడ అమ్మబడిన వారము అని ఎస్తేరు అహష్వేరోషు రాజుతో చెప్పెను.

6. "నా జనులమీదికి రాబోవు కీడును, నా వంశముయొక్క నాశనముచూచి నేను ఏలాగు సహింపగలను" [ఎస్తేరు 8:6] **ఎవరు** - ఎస్తేరు **ఎవరితో** - అహష్వేరోషు రాజుతో

**ఎప్పుడు :-** హామానును ఉరికొయ్యమీద ఉరితోయబడిన తరువాత, అతడు ముందుగానే యూదులను చంపునట్లుగా పంపబడిన తాకీదు రద్దును చేయుటకు రాజుయొద్ద మాట్లాడి, అతని పాదములమీద పడియేడ్చి, హామాను చేసిన కుట్రను రాజుయొద్ద కన్నీటితో చేడుకొనెను. అప్పుడు రాజు బంగారు దండమును ఎస్తేరు తట్టు చూపెను. ఎస్తేరు లేచి రాజసన్నిధిలో నిలిచి, రాజుయొక్క సంస్థానములలోయుండు యూదులను నాశనము చేయవలెనని హామాను వ్రాయించిన తాకీదు చొప్పున జరుగ కుండునట్లు వాటిని రద్దు చేయుటకు ఆజ్ఞ ఇయ్యుడనిచెప్పి, నా జనులమీదికి రాబోవు కీడును, నా వంశముయొక్క నాశనమును చూచి నేను ఏలాగు సహింపగలనని మనవి చేసెను.

## III <u>ఒక్క మాటతో జవాబు వాక్యములతో జవాబులు వ్రాయుము :</u>

1. అహష్వేరోషు రాజు అధిపతులందరికంటె ఎవరిని ఘనపరచి హెచ్చించెను ?

   హామానును [ఎస్తేరు 3:1]

2. అగాగీయుడగు హామాను ఎవరి కుమారుడు ?

   హమ్మెదాతా కుమారుడు [ఎస్తేరు 3:1]

3. యూదులను ఏ నెల ఏ దినమందు బొత్తిగా నిర్మూలము చేయవలెనని రాజు యొక్క ఆజ్ఞచేత తాకీదును పంపెను [లేక] హామాను చీట్లువేసి యూదులను నిర్మూలము చేయుటకు నిర్ణయించిన నెల తేది ఏమి ?

అదారు అను పండ్రెండవ నెల పదమూడవ దినము. [ఎస్తేరు 3:13]

4. ఎస్తేరును కనిపెట్టుకొనియుండుటకు రాజు ద్వార నియమింపబడిన షండుడు ఎవరు ?

హతాకు [ఎస్తేరు 4:5]

5. మొర్దెకైకు ఉరితీయబడునట్లు హామానుకు ఆలోచన చెప్పినది ఎవరు ?

హామాను భార్యయైన జెరెషు ఆమె స్నేహితులందరు. [ఎస్తేరు 5:14]

6. రాజుయొక్క మేలుకొరకు మాట్లాడిన మొర్దెకై కొరకు చేసిన ఉరికొయ్యను గురించి రాజుకు తెలిపినది ఎవరు?

హర్బోనా [ఎస్తేరు 7:9]

7. హామాను యింటిమీద అధికారిగా ఎస్తేరు ఎవరిని నియమించెను ?

మొర్దెకైని [ఎస్తేరు 6:2]

8. యూదులను సంహరించుటకు హామాను ముందు వేయబడిన చీటి పేరేమి ?

పూరు [ఎస్తేరు 9:24]

**IV** **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :</u>**

1. రాజైన అహష్వేరోషుకు విరోధముగా కుట్ర చేసినది ఎవరు ? అది రాజుకు ఏ విధముగా తెలియవచ్చెను ? దాని వలన వారికియ్యబడిన శిక్ష ఏమి ?

1. ద్వారపాలకులకులైన బిగ్తాను, తెరషు కుట్ర చేసిరి. 2. మొర్దెకై రాణియైన ఎస్తేరుకు తెలిపెను. 3. వారు ఉరి తీయబడిరి.

2. హామాను మొర్దెకైమీద పగబూనుటకు కారణమేమి ?

రాజైన అహర్వేరోషు హామానును ఘనపరచి, తన యొద్దనున్న అధిపతులకంటె ఎత్తుగా ఉంచెను. రాజు సేవకులందరు మోకాళ్లూని హామానుకు నంమస్కారము చేయవలెనని ఆజ్ఞాపించెను. అయితే మొర్దెకై హామానుకు నమస్కరించనులేదు. మొర్దెకై తనను మ్రొక్కి నమస్కరించలేదని హామాను తెలుసుకొని, బహుగా కోపించి మొర్దెకైమీద పగబూనెను. [ఎస్తేరు 3:1,2,5]

3. రాజుయొద్దకు ప్రవేశించుటకు న్యాయ వ్యతిరిక్తముగా యున్నను రాజుయొద్దకు వెళ్లి యూద జనుల కొరకై విజ్ఞాపన చేసిన రాణి ఏమి చేసెను ?

రాణియైన ఎస్తేరు రాజుయొక్క విధినిమీరి రాజుయొద్దకు ప్రవేశించి, యూద జనులకొరకు విజ్ఞాపన చేయవలసియున్నందున, తనకొరకు షూషను కోటలోయున్న

యూదులందరు ఉపవాసముండి మూడు దినములు అన్నపానములు చేయకుడని చెప్పెను. ఎస్తేరు ఆమె పనికత్తెలుకూడ ఉపవాసముండిరి. [ఎస్తేరు 4:16]

4. ఎస్తేరు మొదటి దినము చేసిన విందుకు పిలువబడినవారు ఎవరు ? అప్పుడు ఆమె ఏమని వేడుకొనెను?

మొదటి దినము విందుకు అహష్వేరోషు రాజును హామానును పిలిచెను. వారిని ఆమె రెండవ రోజు చేయబోవు విందుకు రావలెనని వేడుకొనెను. [ఎస్తేరు 5:8]

5. హామాను చేయించిన ఉరి కొయ్య పొడవు ఎంత ? ఎవరికొరకు దానిని అతడు చేయించెను ?

హామాను చేయించిన ఉరికొయ్య పొడవు ఏబది మూరల ఎత్తు. అతడు దానిని మొర్దెకైకొరకు చేయించెను.

6. హామానుకు ఎంతమంది కుమారులు ? వారు ఏ విధముగా చంపబడిరి ?

హామానుకు పది మంది కుమారులు. హామానుయొక్క పదిమంది కుమారులు ఉరి తీయింపబడిరి. [ఎస్తేరు 9:9,14]

7. పూరీము పండుగ ఎప్పుడు ఆచరించబడెను ?

షూషనులోనున్న యూదులు అదారు మాసము పదునాలగవ దినమందు పూరీము పండుగను ఆచరించిరి. [ఎస్తేరు 9:19]

## V క్లుప్తముగా జవాబులు వ్రాయుము :

1. షూషను నగరు ఎప్పుడు కలతపడెను ?షూషను నగరు ఎప్పుడు ఆనందించి సంతోషపడెను ?

**షూషను నగరము కలతపడెను :-** హామానుయొక్క కుట్ర ఆలోచనచేత అదారు అను పండ్రెండవ నెల పదమూడవ దినమందు యౌవనులనేమి వృద్ధులనేమి శిశువులనేమి స్త్రీలనేమి యూదులందరిని బొత్తిగా నిర్మూలముచేసి వారి సొమ్ము కొల్లపుచ్చుకొమ్మని తాకీదులు అంచెవారిచేత రాజ్య సంస్థానములన్నిటికి పంపబడెను. అప్పుడు షూషను నగరము కలతపడెను. [ఎస్తేరు 3:13,15]

**షూషను నగరము సంతోషించెను :-** అదారు అను పండ్రెండవ నెల పదమూడవ దినమందే ప్రతి పట్టణమందుండు యూదులు కూడుకొని, తమ ప్రాణములను కాపాడు కొనుటకును ఆయా ప్రదేశములలోనుండి తమకు విరోధులగు జనుల సైనికులందరిని, శిశువులను స్త్రీలనుకూడ సంహరించి హతముచేసి నిర్మూలపరచి వారి వస్తువులను

కొల్లపెట్టుటకు రాజు యూదులకు సెలవిచ్చెనని దానియందు వ్రాయబడెను. ఆ వార్త అంచె గాండ్రద్వారా ప్రతి సంస్థానమునకు పంపబడెను. అప్పుడు మొర్దెకై ఊదా వర్ణమును తెల్లపు వర్ణమునుగల రాజవస్త్రమును బంగారపు పెద్ద కిరీటమును అవిసనారతో చేయబడిన ధూమ్రవర్ణముగల వస్త్రములను ధరించుకొనినవాడై రాజు సముఖమునుండి బయలుదేరెను. అప్పుడు షూషను నగరు ఆనందించి సంతోషించెను.[ఎస్తే811-15]

2. ఎస్తేరు రెండవ దినము చేసిన విందుకు పిలువబడినవారు ఎవరు ? అప్పుడు ఎస్తేరు రాజు యొద్ద చేసిన విజ్ఞాపన ఏమి ?

ఎస్తేరు రెండవ దినము చేసిన విందుకు రాజైన అహష్వేరోషు, హామాను పిలువ బడిరి. అప్పుడు ఆమె రాజుతో రాజా, నీ దృష్టికి నేను దయపొందినదాననైనయెడల రాజవైన తమకు సమ్మతియైతే నా విజ్ఞాపనను బట్టి నా ప్రాణమును, నా మనవిని బట్టి నా జనులను నాకనుగ్రహింపబడును. గాక, సంహరింపబడుటకును, హతముచేయబడి నశించుటకును నేనును నా జనులును కూడ అమ్మబడిన వారము. మేము దాసులముగాను దాసు రాండ్రముగాను అమ్మబడిన యెడల నేను మౌనముగా నుందును. ఏలయనగా మా విరోధిని తప్పించుకొనుటకై మేము రాజవగు తమరిని శ్రమపరచుట యుక్తముకాదు అని విజ్ఞాపన చేసెను. [ఎస్తేరు 7:3-6]

3. హామాను ఉరి పేయబడిన తరువాత మొర్దెకై పొందిన ఘనత కీర్తి ఏమి ?

1. రాజైన అహష్వేరోషు హామాను చేతినుండి తీసికొనిన తన ఉంగరమును మొర్దెకైకి ఇచ్చెను.[ఎస్తే8:2]
2. ఎస్తేరు మొర్దెకైని హామాను ఇంటిమీద అధికారిగా ఉంచెను. [ఎస్తేరు 8:2]
3. మొర్దెకైకి ఊదా వర్ణమును తెల్లపు వర్ణమునుగల రాజ వస్త్రమును బంగారపు పెద్ద కిరీటమును అవిసనారతో చేయబడిన ధూమ్రవర్ణముగల వస్త్రములను ఇవ్వబడెను. [ఎస్తేరు 8:15]
4. మొర్దెకై రాజైన అఃఅష్వేరీషుకు ప్రధాన మంత్రిగాను, యూదులలో గొప్పవాడునైయుండెను ఎస్తే10:3]. అతని కీర్తి సంస్థానములన్నిటిలో ప్రసిద్ధిచెందెను, [ఎస్తేరు 9:4]

4. హామాను చంపబడిన తరువాత, వాడు యూదులను నిర్మూలము చేయవలెనని తలంచిన దిట్టమును ఏ విధముగా జయించిరి ?

హామాను చంపబడిన తరువాత, ఎస్తేరు రాజు సముఖమునకు వెళ్లి, హామాను యొక్క చెడ్డ తలంపులను యూదులకు విరోధముగా యోచించిన ఆలోచనలను లయపర చవలెనని రాజుయొద్ద విజ్ఞాపన చేసెను. అప్పుడు రాజు మీ కిష్టమైనట్లు మీరు రాజు పేరట యూదుల పక్షమున తాకీదు వ్రాయించి రాజు ఉంగరముతో దాని ముద్రించుడి. రాజు పేరట వ్రాయబడి రాజు ఉంగరముతో ముద్రించబడిన తాకీదును ఏ మానవుడు మార్చజాలడు అని చెప్పెను.

వెంటనే రాజు పేరట తాకీదు వ్రాయించి సకల సంస్థానములకు పంపబడెను. దానిని బట్టి యూదులు ఏకముగా కూడుకొని తమ శత్రువులను నిర్మూలము చేసిరి. ఆ విధముగా అదారు అను పండ్రెండవ నెల పదమూడవ దినమున యూదులను జయింపగలుగుదుమని తమ పగవారు నిశ్చయించుకొనిన ఆ దినముననే యూదులు తమ పగవానిమీద అధికారము నొందినట్లు అగుపడెను. ఈ విధముగా హామాను యొక్క కుట్రను జయించిరి. [ఎస్తేరు 9:1]

**VI** **<u>వివరించి జవాబులు వ్రాయుము</u>** :

1. రాజైన అహష్వేరోషును చంపుటకు ఆలోచించుకొనుచున్న కుట్రను రాజుకు తెలిపిన మొర్దెకై ఎప్పుడు ఏ విధముగా ఘనపరచబడెనో వివరించుము.

ఒక దినము రాత్రి అహష్వేరోషు రాజుకు నిద్ర పట్టనందున రాజ్యపు సమాచార గ్రంధము తెమ్మని ఆజ్ఞ ఇయ్యగా, అది రాజు ఎదుట చదివి వినిపింపబడెను. ద్వారపాలకులైన బిగ్తాను తెరెషు అను వారు రాజును చంపయత్నించిన సంగతి మొర్దెకై తెలిపినట్లు అందులో వ్రాయబడియుండెను. రాజు ఆ సంగతిని విని, ఇందు నిమిత్తము మొర్దెకైకి బహుమతి ఏదైనను ఘనత ఏదైనను చేయబడెనా అని అడుగగా, రాజ సేవకులు - అతని కేమియు చేయలేదని తెలిపిరి.

అప్పుడు తనను చూచుటకు వచ్చిన హామానును చూచి, రాజు ఘనపరచ నపేక్షించువానికి ఏమి చేయవలెనని వానిని అడుగగా - రాజు ఘనపరచనపేక్షించువానికి చేయదగినదేమనగా, రాజు ధరించుకొను రాజ వస్త్రములను, రాజు ఎక్కు గుర్రమును, రాజు తనమీద ఉంచుకొను రాజ కిరీటమును ధరింపజేసి, ఆ గుర్రముమీద అతనిని ఎక్కించి, రాజ వీధిలో అతనిని నడిపించుచు, రాజు ఘనపరచ నపేక్షించువానికి ఈ ప్రకారము చేయ తగునని అతని ముందర చాటించవలెను.

అందుకు రాజు - నీవు చెప్పిన ప్రకారమే శీఘ్రముగా ఆ వస్త్రములను ఆగుర్రమును తీసుకొని, రాజు గుమ్మమునొద్ద కూర్చొనియున్న యూదుడైన మొర్దెకైకి ఆలాగుననే చేయుము. నీవు చెప్పిన దానిలో ఒకటియు విడువక అంతయు చేయుమని హామానుకు ఆజ్ఞ ఇచ్చెను. ఆ ప్రకారమే హామాను ఆ వస్త్రములను ఆ గుర్రమును తీసుకొని మొర్దెకైకి ఆ వస్త్రములను ధరింపజేసి, ఆ గుర్రముమీద అతనిని ఎక్కించి రాజ వీధిలో అతనిని నడిపించుచు, రాజు ఘనపరచ నపేక్షించువానికి ఈ ప్రకారము చేయతగునని అతని ముందర చాటించెను. ఈ విధముగా మొర్దెకై ఘనపరచబడెను. [ఎస్తేరు 6:1-11]

2. యూదులను హతమార్చవలెననియున్న హామాను, ఏ విధముగా చంపబడెను ?

హామాను అదారు అను పండ్రెండవ నెల పదమూడవ దినమున ఒకే దినమందు శిశువులు పెద్దవారు, బాలురు, స్త్రీలను మొదలగు యూదులందరిని నిర్మూలము చేయుటకు అహష్వేరోషు రాజు పేరట ఆజ్ఞను రాసిపంపెను. దానిని తెలుసుకొనిన మొర్దెకై తన బట్టలు చింపుకొని, గోనెపట్టలు వేసుకొని, బూడిద పోసుకొని, పట్టణము మధ్యకు బయలువెళ్లి మహా శోకముతో రోదన చేసి రాజు గుమ్మము ఎదుటికి వచ్చెను. హామాను చేసినకుట్ర హతాకు మూలముగా ఎస్తేరుకు తెలిపి, ఆమె రాజుయొద్దకు ప్రవేశించి, తన జనుల నిమిత్తము విజ్ఞాపనచేయవలెనని చెప్పెను. అప్పుడు ఎస్తేరు మూడు దినములు షూషనులోనున్న యూదులును అన్నపానములు పుచ్చుకొనక ఉపవాసము చేయుమని చెప్పి, ఏమెయు ఆమె పనికత్తెలు మూడు దినములు ఉపవాసముండిరి. [ఎస్తేరు 4:16]

తరువాత ఎస్తేరు రాజ భూషణములు ధరించుకొని రాజు యొద్దకు వచ్చినప్పుడు, రాజుయొక్క దృష్టియందు ఆమెకు దయ కలిగెను. అప్పుడు ఎస్తేరు తాను చేయబోవు విందుకు రాజును హామానును ఆహ్వానించెను. మొదటి దినము విందుకు వారు వచ్చినప్పుడు, ఆమె ఇంకను వారికి చేయబోవు విందుకు ఆహ్వానించెను [ఎస్తేరు 5:8]. వారు రెండవ దినము విందుకు వచ్చినప్పుడు, రాజు ఎస్తేరును చూచి - నీ మనవి ఏమి ? నీ కనుగ్రహింపబడును. నీ విజ్ఞాపన ఏమి ? రాజ్యములో సగము మట్టుకైనను నీకనుగ్రహించెదను అని చెప్పెను.

అప్పుడు ఎస్తేరు సంహరింపబడుటకును, హతముచేయబడి నశించుటకును నేనును నా జనులును కూడ అమ్మబడిన వారము. మేము దాసులముగాను

దాసురాండ్రముగాను అమ్మబడిన యెడల నేను మౌనముగా నుందును. ఏలయనగా మా విరోధిని తప్పించు కొనుటకై మేము రాజవగు తమరిని శ్రమపరచుట యుక్తముకాదు అని విజ్ఞాపన చేసెను. [ఎస్తేరు 7:3-6] అందుకు రాజు ఈ కార్యము చేయుటకు తన మనస్సును దృడపరచుకొనిన వాడెవడు ? వాడేడి ? అని రాణిని అడుగగా, మా విరోధియగు ఆ పగవాడు దుష్టుడైన ఈ హామానే అనెను. అంతట హామాను రాజు ఎదుటను రాణి ఎదుటను భయాక్రాంతుడాయెను. అప్పుడు హర్బోనా అను ఒక షండుడు, ఇదిగో రాజు మేలుకొరకు మాటలాడిన మొర్దెకైని ఉరి
తీయుటకు హామాను చేయించిన ఏబది మూరల ఎత్తుగల ఉరికొయ్య హామాను ఇంటియొద్ద నాటబడియున్నదని చెప్పెను. అప్పుడు రాజు దామీద హామానును ఉరితీయుడని ఆజ్ఞ ఇచ్చెను. కాగా హామాను మొర్దెకైకి సిద్ధముచేసిన ఉరికొయ్యమీద వారు హామానును ఉరితీసిరి. అప్పుడు రాజుయొక్క ఆగ్రహము చల్లారెను ఎస్తేరు 7:10].

VII **నీతిబోధ : మనము ఉపవాసముతోను ప్రార్థనతోను ప్రభువునొద్ద బ్రతిమాలినయెడల ఆయన మన యొక్క సమస్యలన్నిటిలో మనకు జయము అనుగ్రహించును. దుష్టుడు తాను త్రొవ్విన గుంటలో తానే పడును.**

- - - - -

Std - 8 పాఠము - 5

# బబులోనులో దానియేలు మరియు అతని మిత్రులు

[దానియేలు. అధ్యా. 1.]

I **కంఠత వాక్యము :**

**లేవీయకాండము 20 : 26 :-** యెహోవా అను నేను పరిశుద్ధుడను. మీరు నా వారైయుండునట్లు అన్యజనులలోనుండి మిమ్మును వేరుపరచితిని. మీఓరు నాకు పరిశుద్ధులై యుండవను.

**I తిమోతి 4 :12 :-** యౌనమునుబట్టి ఎవడును నిన్ను తృణీకరింపకనియ్యకుము గాని, మాటలోను, ప్రవర్తనలోను, ప్రేమలోను, విశ్వాసములోను, పవిత్రతలోను విశ్వాసులకు మాదిరిగా ఉండుము.

II **సందర్భములు వ్రాయుము : ఎవరు ? ఎవరితో ? ఎప్పుడు చెప్పిరి ?**

1. "మీ ఈడు బాలుర ముఖముకంటె మీ ముఖములు కృషించినట్లు ఆయనకు కనబడనేల?" [దాని1:10] **ఎవరు** - నపుంసకుల అధిపతి **ఎవరితో** - దానియేలుతో

**ఎప్పుడు** :- దానియేలు బబులోను రాజుయొక్క భోజనతోను ఆయన పానము చేయు ద్రాక్షరసముతోను తన్ను అపవిత్ర పరచుకొనకూడదని తీర్మానము చేసుకొని, తన్ను అపవిత్రపరచుకొనకుండ నపుంసకుల అధిపతిని వేడుకొనెను. అప్పోడు నపుంసకుల అధిపతి దానియేలుతో ఈ విధముగా చెప్పెను.

2. [a] "పది దినముల వరకు మమ్మును పరీక్షించుము" [దాని 1:12]

   [b] "మా ముఖములను రాజు నియమించిన భోజనము భుజించు బాలుర ముఖము చూడుము"

   [c] "నీకు తోచినట్టుగా నీ దాసులమైన మాయెడల జరిగింపుము" [దాని 1:13]

**ఎవరు** - దానుయేలు **ఎవరితో** - నియామకునితో [యెల్జారు]

**ఎప్పుడు :-** దానియేలు రాజు నియమించిన భోజనము వలన తన్ను అపవిత్ర పరచుకొనక, నపుంసకుల అధిపతియొద్ద వేడుకొనెను. అందుకతడు నా యజమానుకి నేను భయపడుచున్నాను.మీ ఈడు బాలుర ముఖముకంటె మీ ముఖములు కృషించినట్లు ఆయనకు కనబడనేల ? అట్లయితే మీరు రాజుచేత నాకు ప్రాణాపాయము కలుగజేతురు. అని చెప్పెను. అప్పుడు దానియేలు నియామకునితో ఈ విధముగా చెప్పెను.

**III** **<u>ఒక్క మాటలతో జవాబులు వ్రాయుము</u>** :

1. దానియేలును అతని మిత్రులను బబులోనుకు ఛెరపట్టి పోయినది ఎవరు ?

   బబులోను రాజైన నెబుకద్నెజరు [దాని 1:4]

2. నెబుకద్నెజరుయొక్క నపుంసకుల అధిపతి ఎవరు ?

   అష్పెనజు [దాని 1:4]

3. రాజుయొక్క భోజనముచేత తన్ను అపవిత్రపరచుకొన కూడదని తన హృదయములో తీర్మానము చేసినది ఎవరు ?

   దానియేలు [దాని 1:8]

4. నపుంసకుల అధిపతి దృష్టినుండి దానియేలుకు కృపాకటాక్షమునొందునట్లు చేసినదిఎవరు ?

   దేవుడు [దాని 1:9]

5. నపుంసకుల అధిపతి, దానియేలు, హనన్యా, మిషాయేలు, అజర్యా అను వారిమీద ఎవరిని నియామకునిగా నియమించెను ?

యెల్జారు [దాని 1:11]

6. యెల్జారు దానియేలును అతని మిత్రులను ఎన్ని దినములు పరీక్షించెను ?

పది దినములు [దాని 1:14]

7. దేవుడు ఎవరిని సకల విధములగు దర్శనములను స్వప్న భావములను గ్రహించు తెలివిగలవానిగా చేసెను ?

దానియేలును [దాని 1:17]

8. దానియేలు అతని మిత్రులు, బబులోను సకల శకునగాండ్రకంటెను, గారడీ విద్యగలవారికంటెను ఎన్ని అంతులు శ్రేష్టులుగా యుండిరి ?

పదియంతలు [దాని 1:20]

**IV** **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u> :**

1. రాజైన నెబుకద్నెజరు బబులోనుకు చెరపట్టబడిన వారిలో, రాజ వంశమువారైన యూదా పుత్రులైన నలుగురి పేర్లు వ్రాయుము.

1. దానియేలు 2. హనన్యా 3. మిషాయేలు 4. అజర్యా [దాని 1:6]

2. నెబుకద్నెజరు యూదా దేశమునుండి చెరపట్టబడి తెచ్చిన యౌవనులను ఏమి చేయవలెనని తన నపుంసకుల అధిపతియగు అష్పెనజుకు ఆజ్ఞ ఇచ్చెను ?

రాజు తాను భుజించు ఆహారములోనుండియు, పానముచేయు ద్రాక్షరసములో నుండియు అనుదినము భాగము వారికి నియమించి, మూడు సంవత్సరములు వారిని పోషించి, పిమ్మట వారిని తన యెదుట నిలబెట్టునట్లు ఆజ్ఞ ఇచ్చెను. [దాని 1:5]

3. నపుంసకుల అధిపతి, దానియేలుకు అతని మిత్రులకు పెట్టిన బబులోనీయుల పేర్లు ఏవి ?

దానియేలుకు - బెల్తెషాజరు

హనన్యాకు - షద్రకు

మిషాయేలుకు - మెషాకు

అజర్యాకు - అబెద్నెగో అని పేర్లు పెట్టెను. [దాని 1:7]

4. దానియేలుయొక్క దృఢమైన తీర్మానము ఏమి ? [లేక] దానియేలు దేనివలన తన్ను అపవిత్రపరచుకొనకూడదని తీర్మానము చేసెను ?

రాజు భుజించు భోజనమును పానము చేయు ద్రాక్షరసమును పుచ్చుకొని తన్ను అపవిత్రపరచుకొనకూడదని తీర్మానము చేసెను. [దాని 1:8]

5. దానియేలు అతని మిత్రులమీద నియమించిన నియామకుడైన యెల్జారుతో దానియేలు చేసిన సవాలు ఏమి ?

భోజనమునకు శాఖాదాన్యాదులను పానమునకు నీళ్లును నీదాసులమగు మాకిప్పించి, దయచేసి పది దినములవరకు మమ్మును పరీక్షింపుము, పిమ్మట మా ముఖములను, రాజు నియమించిన భోజనము భుజించు బాలుర ముఖములను చూచి నీకు తోచినట్లుగా నీ దాసులమైన మా యెడల జరిగింపుమని సవాలు చేసెను [దాని 1:12,13] .

6. దానియేలు అతని మిత్రులను పరీక్షించినది ఎవరు ? అతడు వారియొద్ద ఏమి చూచెను ?

నియామకుడైన యెల్జారు దానియేలు అతని మిత్రులను పది దినముల వరకు పరీక్షించెను. పది దినములు తరువాత, వారి ముఖములు రాజు భోజనము భుజించు బాలురందరికంటె సౌందర్యముగాను కళగాను కనబడెను.[దాని 1:13-15]

7. బబులోను రాజుయొక్క భోజనమువలన ద్రాక్షరసమువలన తమను అపవిత్రపరచుకొనకుండయున్న దానియేలు అతని మిత్రులను దేవుడు ఏ విధముగా ఆశీర్వదించెను ?

దానియేలు అతని మిత్రులకు దేవుడు జ్ఞానమును సకల శాస్త్రప్రవీణతయు వివేచనయు అనుగ్రహించెను. మరియు దానియేలు సకల విధములగు దర్శనములను స్వప్న భావములను గ్రహించు తెలివిగలవాడైయుండెను. [దాని 1:17]

V **క్లుప్తముగా జవాబులు వ్రాయుము :**

1. నెబుకద్నెజరు రాజు యూదా దేశమునుండి చెరగా తెచ్చిన యౌవనులలో ఎవరిని తన యెదుట నిలువవలెనని ఏర్పరచెను ? ఎందుకు ?

1. నెబుకద్నెజరు చెరగా తెచ్చిన యౌవనులందరిలో దానియేలు, హనన్యా, మిషాయేలు, అజర్యా వంటి వారెవ్వరును కనభడలేదు.

2. జ్ఞాన వివేకముల సంబంధమైన ప్రతి విషయములో వీరు తన రాజ్యమందంతటనుండు శకునగాండ్రకంటెను గారడీ విద్యగలవారికంటెను పదియంతలు శ్రేష్టులుగా యుండిరి. [దాని 1:19,23] అందుచేత వారిని రాజు ఎదుట నిలుచుటకు ఏర్పరచుకొనెను.

2. దానియేలు అతని మిత్రులకు తమ యొక్క తీర్మానములో దృఢముగా యుండుటకు దేవుడు వారికి ఏ విధముగా సహాయము చేసెను ?

1. దేవుడు నపుంసకుల అధిపతి దృష్టికి దానియేలునకు కృపాకటాక్షము నొంద ననుగ్రహించెను.
2. రాజు భోజనము భుజించు బాలురందరికంటె వారి ముఖములు కళగాను సౌందర్యముగాను కనబడెను.
3. ఈ నలుగురు బాలురకు దేవుడు జ్ఞానమును సకల శాస్త్ర ప్రవీణతయు వివేచనము అనుగ్రహించెను.
4. దానియేలు సకల విధములగు దర్శనములను స్వప్న భావములను గ్రహించు తెలివిగలవాడై యుండెను. [దాని 1:9.15.17]

3. నెబుకద్నెజరు ఎదుట నిలువబడుటకై ఎంపిక చేయబడిన వారిలో ఉండవలసిన అర్హతలు ఏవి ?

1, లోపములేనివారు
2. సౌందర్యవంతులు
3. సకల విద్యాప్రవీణతయుగలవారు
4. జ్ఞానముగలవారు
5. తత్వజ్ఞానము తెలిసినవారు
6. రాజు నగరునందు నిలువదగినవారు
7. కల్దీయుల విధ్యను భాషను నేర్చుకొనగలిగినవాగా యుండవలెను

యుండవలెను

**VI నీతిబోధ :- మనము పరిశుద్ధతకొరకు నిలువబడుటకు తీర్మానించిన యెడల, మనము ఆశించిన దానికంటె ఎక్కువగా దేవుడు మనలను ఆశీర్వధించును.**

Std - 8 పాఠము - 6

# అగ్ని గుండములో హనన్యా, మిషాయేలు, అజర్యా

[దానియేలు. అధ్యా. 3]

I **కంఠత వాక్యము :**

**యూదా 3. :-** ప్రియులారా, మనకందరికి కలిగెడు రక్షణను గూర్చి మీకు వ్రాయవలెనని విశేషాసక్తిగలవాడనై ప్రయత్నపడుచుండగా, పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము మీరు పోరాడవలెనని మిమ్మును వేదుకొనుచు మీకు వ్రాయవలసివచ్చెను.

II **సందర్భములు వ్రాయుము : ఎవరు ? ఎవరితో ? ఎప్పుడు చెప్పిరి ?**

1. "ఆ మనుష్యులు తమరి ఆజ్ఞను లక్ష్యపెట్టలేదు" [దాని 3:12]

**ఎవరు** - కల్దీయులలో కొందరు **ఎవరితో** - రాజైన నెబుకద్నెజరుతో

**ఎప్పుడు :-** నెబుకద్నెజరు రాజు దురాయను మైదానములో నిలువబెట్టిన బంగారు ప్రతిమకు హనన్యా, మిషాయేలు, అజర్యా అను యూదులు దానికి నమస్కరించక రాజుయొక్క ఆజ్ఞను లక్ష్యపెట్టలేదు. కల్దీయులలో కొందరు రాజుయొద్ద చెప్పి వారిపై నేరము మోపి ఆ మనుష్యులు తమరి ఆజ్ఞను లక్ష్యపెట్టలేదు అని చెప్పిరి.

2. "నా చేతిలోనుండి మిమ్మును విడిపింపగల దేవుడు ఎక్కడ ఉన్నాడు" [దాని 3:15]

**ఎవరు** - నెబుకద్నెజరు **ఎవరితో** - హనన్యా, మిషాయేలు, అజర్యాతో

**ఎప్పుడు :-** నెబుకద్నెజరు, హనన్యా, మిషాయేలు, అజర్యాతో మీరు నా దేవతను పూజించుటలేదనియు నేను నిలువబెట్టిన బంగారు ప్రతిమకు నమస్కరించుటలేదనియు నాకు వినబడినది. అది నిజమా ? బాకాను పిల్లనగ్రోవిని, పెద్దవీణెను, వీణెను, సుంపోనీయను, విపంచికను, సకల విధములగు వాద్యధ్వనులను మీరు విను సమయములో సాగిలపడి, నేను చేయించిన ప్రతిమకు నమస్కరించుటకు సిద్ధముగా యుండినయెడల సరే, మీరు నమస్కరింపనియెడల తక్షణమే మండుచున్న వేడిమిగల అగ్ని గుండములో మీరు వేయబడుదురు. నా చేతిలోనుండి మిమ్మును విడిపింపగల దేవుడు ఎక్కడ ఉన్నాడు?

అనెను.

3. [a] "ఇందును గురించి నీకు ప్రత్యుత్తర మియ్యవలెనన్న చింత మాకు లేదు" [దాని 1:16]

[b] "మేము సేవించుచున్న దేవుడు మమ్ము తప్పించి రక్షించుటకు సమర్థుడు"

[c] "మండుచున్న వేడిమిగల ఈ అగ్ని గుండములోనుండి మమ్మును తప్పించి రక్షించుటకు సమర్థుడు"

[d] "ఒకవేళ ఆయన రక్షింపకపోయినను నీ దేవతలను మేము పూజింపమనియు నీవు నిలువ బెట్టించిన బంగారు ప్రతిమకు నమస్కరింపమనియు తెలుసుకొనుము." [దాని 3:18]

**ఎవరు** - హనన్యా, మిషాయేలు, అజర్యా **ఎవరితో** - నెబుకద్నెజరుతో

**ఎప్పుడు :-** నెబుకద్నెజరు, హనన్యా, మిషాయేలు, అజర్యాను చూచి, మీరు నా దేవుని సేవించకయు నేను నిలిపిన బంగారు ప్రతిమకు నమస్కరించకయుండుటయు ఇది నిజమా ? ఇప్పుడు బాకాను పిల్లనగ్రోవిని, పెద్దవీణెను, వీణెను, సుంపోనీయను,

విపంచికను, సకల విధములగు వాద్యధ్వనులను మీరు విను సమయములో సాగిలపడి, నేనుచేయించిన ప్రతిమకు నమస్కరించుటకు సిద్ధముగా యుండినయడల సరే, మీరు నమస్కరింపనియెడల తక్షణమే మండుచున్న వేడిమిగల అగ్ని గుండములో మీరు వేయబడుదురు. నా చేతిలో నుండి మిమ్ము ను విడిపింపగల దేవుడు ఎక్కడ ఉన్నాడు ? అనెను. అప్పుడు హనన్యా, మిషాయేలు, అజర్యా అనువారు రాజుతో ఈ విధముగా చెప్పిరి.

4. "నాల్గవవాని రూపము దేవతల రూపమును బోలినది" [దాని 3:25]

**ఎవరు** - నెబుకద్నెజరు **ఎవరితో** - తన మంత్రులతో

**ఎప్పుడు :-** హనన్యా, మిషాయేలు, అజర్యా అనువారు రాజైన నెబుకద్నెజరు నిలిపిన బంగారు ప్రతిమకు నమస్కరించనందునవారిని మండుచున్న అగ్ని గుండములో వేయించెను. వారిని వేసిన వెంటనే నెబుకద్నెజరు ఆశ్చర్యపడి తీవరముగా లేచి మేము ముగ్గురు మనుష్యులను బంధించి యీ అగ్ని గుండములో వేసితిమిగదా అని మంత్రులను అడిగెను. నేను నలుగురు మనుష్యులు బంధకములు లేక అగ్నిలో సంచరించుట చూచు చున్నాను. వారికి ఏ హానియు కలుగలేదు. నాల్గవవాని రూపము దేవతల రూపమును బోలినది అని చెప్పెను.

5. "ఇవ్విధముగా రక్షించుటకు సమర్ధుడగు దేవుడుగాక మరి ఏ దేవుడును లేడు" [దాని 3:29]

**ఎవరు** - నెబుకద్నెజరు **ఎవరితో** - అధిపతులు, సేనాధిపతులు, సంస్థానాధిపతులు, రాజుయొక్క ప్రధాన మంత్రులతో

**ఎప్పుడు :-** బంగారు ప్రతిమకు నమస్కరించనందున అగ్ని గుండముల వేయబడిన హనన్యా, మిషాయేలు, అజర్యా అనువారి శరీరములకు అగ్ని యేహాని చేయకుండుటయు, వారి తల వెంట్రుకలలో ఒకటైనను కాలిపోకుండుటయు, వారి వస్త్రములు చెడిపోకుండు టయు, అగ్ని వాసనయైనను వారి దేహములకు తగలకుండుటయు చూచిన నెబుకద్నెజరు

వీరి దేవుడే పూజార్హుడు. ఆయన తన దూతనంపి తన్నాశ్రయించిన దాసులను రక్షించెను. వారు తమ దేవునికిగాక మరి ఏ దేవునికి నమస్కరింపకయు, ఏ దేవుని సేవివింపక యుందుమని తమ దేహములను అప్పగించి, రాజుయొక్క ఆజ్ఞను వ్యర్ధపరచిరి. అందుచేత వీరి దేవునికి విరోధముగా ఏ జనులలోగాని రాష్ట్రములోగాని ఏ భాష మాటలాడువారిలోగాని

వారి దేవుని ఎవరు దూషించునో వాడు తుత్తునియలుగా చేయబడును. వాని ఇల్లు పెంట కుప్పగా ఉండుననెను. ఈ విధముగా రక్షించు దేవుడు వేరొకరు లేరని చెప్పెను.

III **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. నెబుకద్నెజరు చేయించిన బంగారు ప్రతిమను ఎచ్చట నిలువ బెట్టించెను ?
   దూరాయను మైదానములో నిలువ బెట్టించెను. [దాని 3:1]
2. నెబుకద్నెజరు చేయించిన బంగారు ప్రతిమయొక్క కొలతలు ఏవి ?
   ఆరుమూరలు ఎత్తు, ఆరుమూరలు వెడల్పు [దాని 3:1]
3. యూదులైన హనన్యా, మిషాయేలు, అజర్యా మీద నేరము మోపినది ఎవరు ?
   కల్దీయులలో కొందరు [దాని 3:8]
4. నెబుకద్నెజరు అగ్ని గుండమును ఎన్ని అంతలు వేడిమిగా చేయమని చెప్పెను ?
   అగ్ని గుండము ఎప్పటికన్న యేడంతలు వేడిమిగా చేయమని చెప్పెను. [దాని 3:9]
5. హనన్యా, మిషాయేలు, అజర్యాను బంధించి అగ్ని గుండములో వేయుటకు ఎవరికి ఆజ్ఞ ఇచ్చెను ?
   సైన్యములోనుండు బలిష్ఠులకు ఆజ్ఞ ఇచ్చెను. [దాని 3:20]
6. అగ్ని గుండములో సంచరించుచున్న నాల్గవవాని రూపము ఎవరి రూపము పోలియున్నది ?
   దేవదూతల రూపము పోలియున్నది. [దాని 3:25]

IV **ఒకటి రెండు వాక్యములతో జవాబు వ్రాయుము :**

1. నపుంసకుల అధిపతి, హనన్యా, మిషాయేలు, అజర్యా అను యూదులకు పెట్టిన పేరేమి ?
   హనన్యాకు షద్రకు అనియు, మిషాయేలుకు మేషాకు అనియు, అజర్యాకు అబేద్నెగో అనియు పేర్లు పెట్టెను. [దాని 1:7]
2. నెబుకద్నెజరు తాను నిలువబెట్టించిన ప్రతిమ యొక్క ప్రతిష్టకు ఎవరెవరిని పిలిచెను ?
   అధిపతులను, సేనాధిపతులను, సంస్థానాధిపతులను, మంత్రులను, ఖజానాదారులను, ధర్మశాస్త్రవిధాయకులను, న్యాయాధిపతులను, సంస్థానములలో ఆధిక్యము పొందినవారందరిని పిలిచెను.
3. నెబుకద్నెజరు నిలువబెట్టించిన బంగారు ప్రతిమ యొక్క ప్రతిష్టకు వచ్చిన వారికిచ్చిన ఆజ్ఞ ఏమి ?

రాజైన నెబుకద్నెజరు ఇచ్చిన ఆజ్ఞ ఏమనగా - బాకాను పిల్లనగ్రోవిని, పెద్దవీణను, వీణను, సుంపోనీయను, విపంచికను, సకల విధములగు వాద్యధ్వనులను మీరు విను సమయములో సాగిలపడి, నేను చేయించిన ప్రతిమకు నమస్కరించుటకు సిద్ధముగా యుండినయడల సరే, మీరు నమస్కరింపనియెడల తక్షణమే మండుచున్న వేడిమిగల అగ్ని గుండములో తక్షణమే వేయబడును అని ఆజ్ఞా ఇచ్చెను. [దాని 3:5,6].

4. కల్దీయులలో కొందరు హనన్యా, మిషాయేలు, అజర్యా మీద ఏమని నేరము మోపిరి ?

రాజా, హనన్యా, మిషాయేలు, అజర్యా అను ముగ్గురు యూదులు తమరి ఆజ్ఞను లక్ష్యపెట్టలేదు. వారు తమరి దేవతలను పూజించుటలేదు. తమరు నులువ బెట్టించిన బంగారు ప్రతిమకు నమస్కరించటములేదు. అని నేరము మోపిరి. [దాని 3:12]

5. హనన్యా, మిషాయేలు, అజర్యాను బంధించి అగ్ని గుండము మధ్య వేయబడినప్పుడు వారు ధరించిన వస్త్రములు ఏవి ?

వారు అంగీలను, నిలుపుటంగీలను, పైవస్త్రములను, తక్కిన వస్త్రములను తీయకయే ఉన్నపాటున ముగ్గురిని వేడిమి గలిగి మండుచున్న ఆ గుండము నడుమ వేసిరి. [దాని 3:21]

6. హనన్యా, మిషాయేలు, అజర్యాలను అగ్నిలో విసిరి వేసిన మనుష్యులకు ఏమి సంభవించెను?

రాజాజ్ఞ తీవ్రమైనందున గుండము మిక్కిలి వేడిగలదైనందున హనన్యా, మిషాయేలు, అజర్యాలను అగ్నిలో విసిరి వేసిన మనుష్యులు అగ్ని జ్వాలలచేత కాల్చబడి చనిపోయిరి. [దాని 3;22]

7. బంధింపబడి అగ్ని గుండములో వేయబడినవారు ఎంతమంది ? అగ్ని మధ్యలో బంధకములు లేక అగ్నిలో సంచరించుచున్నవారు ఎంతమంది ?

ముగ్గురు బంధింపబడినవారుగా అగ్ని మధ్యలో పడవేయబడిరి. నలుగురు బంధకములు లేనివారుగా అగ్ని మధ్యలో సంచరించిరి. [దాని 3:24]

8. రాజైన నెబుకద్నెజరు ఎందుకు ఆశ్చర్యపడెను ?

రాజైన నెబుకద్నెజరు ముగ్గురు యూదులను బంధించి అగ్ని గుండములో వేయించెను. అయితే నలుగురు బంధకములు లేనివారుగా అగ్ని మధ్యలో సంచరించుట చూచి ఆశ్చర్యపడెను. [దాని 3:24]

9. ఏడంతలు వేడిమి చేయబడిన అగ్ని గుండమునుండి బయటికి వచ్చిన ముగ్గురు మనుష్యులు, అగ్నినుండి బయటికి వచ్చినప్పుడు, ఏ విధముగా కనబడిరి ?

ఆ ముగ్గురి శరీరములకు అగ్ని ఏహాని చేయకుండుటయు, వారి తల వెంట్రుకలలో ఒకటైనను కాలిపోకుండుటయు, వారి వస్త్రములు చెడిపోకుండుటయు, అగ్ని వాసనయైనను వారి దేహములకు తగలకుండుటయు చూచిరి. [దాని 3:27]

V <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :

1. నెబుకద్నేజరు నిలిపిన బంగారు ప్రతిమకు హనన్యా, మిషాయేలు, అజర్యా అను వారు నమస్కరించలేదని తెలుసుకొని, వారిని పిలిచి విచారించినదియు, వారిచ్చిన జవాబును వ్రాయుము.

నెబుకద్నేజరు హనన్యా, మిషాయేలు, అజర్యాలను చూచి మీరు నా దేవతలను పూజించుటలేదనియు, నేను నిలువ బెట్టించిన బంగారు ప్రతిమకునమస్కరించుటలేదనియు నాకు వినబడినది. అది నిజమా ? అని అడిగెను. అప్పుడు హనన్యా, మిషాయేలు, అజర్యా అనువారు రాజును చూచి, నెబుకద్నేజరూ , యిందును గురించి నీకు ప్రత్యుత్తర మియ్య వలెనన్న చింత మాకు లేదు. మేము సేవించుచున్న దేవుడు మండుచున్న యీ అగ్ని గుండములోనుండి మమ్ము తప్పించి రక్షించుటకు సమర్థుడు.మరియు నీ వశమున పడకుండ ఆయన మమ్మును రక్షించును. ఒకవేళ ఆయన రక్షింపకపోయినను నీ దేవతలను మేము పూజింపమనియు నీవు నిలువ బెట్టించిన బంగారు ప్రతిమకు నమస్కరింపమనియు తెలుసుకొనుము అని చెప్పిరి. [దాని 3:14-18]

2. హనన్యా, మిషాయేలు, అజర్యా అను వారిని గురించి, నెబుకద్నేజరు పొగడబడినవియు, ఆయన చేత తీర్మానింపబడినవియు వ్రాయుము.

హనన్యా, మిషాయేలు, అజర్యా అను వారియొక్క దేవుడు పూజార్హుడు. ఆయన తన దూతనంపి తన్నాశ్రయించిన దాసులను రక్షించెను. వారు తమ దేవునికిగాక మరి ఏ దేవునికి నమస్కరింపకయు, ఏ దేవుని సేవింపకయుందుమని తమ దేహములను అప్ప గించి, రాజుయొక్క ఆజ్ఞను వ్యర్థపరచిరి. ఈ విధముగా రక్షించగల దేవుడు వేరొకరు లేరని నెబుకద్నేజరు పొగడెను.

మరియు నెబుకద్నెజరు తన జనులకు రాజ శాసనము పంపెను. అదేనమనగా :-
ఏ జనులలోగాని రాష్ట్రములోగాని ఏ భాష మాటలాడువారిలోగాని వారి దేవుని ఎవరు
ధూషించునో వాడు తుత్తుని
యలుగా చేయబడును. వాని ఇల్లు పెంటకుప్పగా ఉండుననెను. [దాని 3:28,29]

**VI నీతిబోధ :- అగ్నివంటి శోధనల మధ్యలో, దేవుడు మనకనుగ్రహించిన ప్రకటనలకు మనము యధార్ధముగా నిలిచినయెడల, దేవుడు మనలను ఆశ్చర్యముగా విడుదలచేయును.**

- - - - -

Std - 8 పాఠము - 7

# సింహముల గుహలో దానియేలు

[దానియేలు. అధ్యా. 6]

**I <u>కంఠత వాక్యము :</u>**

**హెబ్రీయులకు 11 : 33 - 35 :-** వారు విశ్వాసము ద్వారా రాజ్యములను జయించిరి..
నీతి కార్యములను జరిగించిరి. వాగ్దానములను పొందిరి. సింహము నోళ్లను మూసిరి.
అగ్ని బలమును చల్లార్చిరి. ఖడ్గధారను తప్పించుకొనిరి. బలహీనులుగా ఉండి
బలపరచబడిరి. యుద్ధములో పరాక్రమశాలులైరి. అన్యసేనలను పారదోలిరి.
స్త్రీలు మృతులైన తమ వారిని పునరుత్థానమువలన మరల పొందిరి. కొదరైతే మరిశ్రేష్టమైన
పునరుత్థానమును పొందగోరి విడుదల పొందనొల్లక యాతన పెట్టబడిరి.

**II <u>సందర్భములు : ఎవరు ? ఎవరితో ? ఎప్పుడు చెప్పిరి ?</u>**

1. "నీవు అనుదినము తప్పక సేవించుచున్న నీ దేవుడే నిన్ను రక్షించును" [దాని 6:16]

**ఎవరు** - రాజైన దర్యావేషు **ఎవరితో** - దానియేలుతో

**ఎప్పుడు :-** రాజైన దర్యావేషు దినములయందు దానియేలుమీద అసూయపడిన ప్రధానులును, అధిపతులును దానియేలు మీద నిందమోపవలెనని ఆలోచనచేసి, ముప్పది దినముల వరకు నీయొద్ద తప్ప మరి ఏ దేవుని యొద్దనైనను మానవునియొద్దనైనను ఎవడును ఏ మనవి చేసిన యెడల అతనిని సింహపు గుహలో పడవేయవలెనని శాసనముగా చాటింపజేయునట్లు చేసిరి. దానియేలు యధాప్రకారముగా అనుదినము ముమ్మారు మోకాళ్లూని ప్రార్ధించుచు స్తుతించుచుండెను. దానిని చూచిన ఆ మనుష్యులు దానియేలు మీద నిందమోపిరి. దానియేలును కాపాడుటకు దర్యావేషు రాజు ఎంత ప్రయత్నము

వేసినను విఫలమాయెను. అందున రాజు ఆజ్ఞ ఇవ్వగా ఆ మనుష్యులు దానియేలును సింహపు గుహలో పడవేసిరి. అప్పుడు రాజు దానియేలును చూచి ఈ విధముగా చెప్పెను.

2. "నిత్యము నీవు సేవించుచున్న నీ దేవుడు నిన్ను రక్షింపగలిగెనా ?" [దాని 6:20]

**ఎవరు** - రాజైన దర్యావేషు **ఎవరితో** - దానియేలుతో

**ఎప్పుడు :-** రాజైన దర్యావేషు ఆజ్ఞ ప్రకారము ప్రధానులు, అధిపతులు దానియేలును తెచ్చి సింహపు గుహలో పడవేసిరి. రాజు తన నగరునకు వేళ్లి ఆ రాత్రి యంతయు ఉపవాసముండి నాట్యవాయిద్యములను జరుగనియ్యలేదు. అతనికి నిద్రపట్టక పోయెను. తెల్లవారుజామున వేగిరము లేచి, సింహముల గుహ దగ్గరకు వచ్చి, దుఖ స్వరముతో దానియేలును పిలిచి ఈ మాటలు పలికెను.

3. [a] "నేను నా దేవుని దృష్టికి నిర్దోషినిగా కనబడితిని"

[b] "రాజా నీ దృష్టికి నేను నేరము చేసినవాడను కాను" [దాని 6:22]

**ఎవరు** - దానియేలు **ఎవరితో** - రాజైన దర్యావేషుతో

**ఎప్పుడు :-** ప్రధానులు దేశాధిపతుల కుట్రద్వారా, దానియేలును సింహపు గుహలో వేసిన తరువాత, రాజు తన నగరునకు వేళ్లి ఆ రాత్రియంతయు ఉపవాసముండి నాట్యవాయిద్యములను జరుగనియ్యలేదు. అతనికి నిద్రపట్టక పోయెను. తెల్లవారుజామున వేగిరము లేచి, సింహముల గుహ దగ్గరకు వచ్చి, దుఖస్వరముతో దానియేలును పిలిచి, జీవముగల దేవుని సేవకుడవైన దానియేలూ, నిత్యము నీవు సేవించుచున్న నీ దేవుడు నిన్ను రక్షింపగలిగెనా ? అని అడిగెను. అప్పుడు దానియేలు ఈ విధముగా చెప్పెను.

4. [a] "ఆయనే జీవముగల దేవుడు. ఆయనే యుగయుగములు ఉండువాడు"

[b] "ఆయన రాజ్యము నాశనము కానేరదు. ఆయన ఆదిపత్యము తుదమట్టునకుండును" [దాని 6:26] **ఎవరు** - రాజైన దర్యావేషు **ఎవరితో** - లోకమంత నివసించు సకల జనులకును, రాష్ట్రములకున ఆయా భాషలు మాటలాడు వారికిని వ్రాసినది.

**ఎప్పుడు :-** ప్రధానులు, దేశాధిపతులు సది ఆలోచననుబట్టి రాజుయొక్క ఆజ్ఞ ప్రకారము సింహపు గుహలో వేయబడిన దానియేలును, దేవుడు తన దూతలను పంపి సింహపు నోళ్లను కట్టివేసి కాపాడెను. దానిని రాజు చూచి తనలో మిక్కిలి సంతోషించవాడై తన దేశమందు నివసించు సకల జనులకును, జాతులకును భాషల వారికిని ఈ విధముగా వ్రాసి పంపెను.

**III ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. దర్యావేషు రాజు తన రాజ్యమందు ఎంతమంది అధిపతులను, ఎంతమంది ప్రధానులను నియమించెను ?

   120 మంది అధిపతులను, ముగ్గురు [3] ప్రధానులను నియమించెను. [దాని 6:1,2]:

2. దర్యావేషు రాజు ఏర్పరచిన ముగ్గురు ప్రధానులలో మొదటి ప్రధాని ఎవరు ?

   దానియేలు [దాని 6:3]

3. దర్యావేషు రాజు తన రాజ్యమంతటిమీద దానియేలును అధికారిగా నియమింపవలెనని ఎందుకు ఉద్దేశించెను ?

   దానియేలు అతిశ్రేష్టమైన బుద్ధిగలవాడై ప్రధానులలోను అధిపతులలోను ప్రఖ్యాతి నొందియుండెను. గనుక రాజ్యమంతటిమీద దానియేలును అధికారిగా నియమింప వలెనని రాజు ఉద్దేశించెను. [దాని 6:3]

4. ప్రధానులును అధిపతులును ఏ విషయమందు దానియేలుమీద నింద మోపవలెననియుండి తగిన హేతువు కనిపెట్టుచుండిరి ?

   రాజ్యపాలన విషయములో [దాని 6:4]

5. రాజ్యపాలన విషయములో దానియేలు ఎటువంటివాడుగా యుండెను ?

   రాజ్యపాలన విషయములో దానియేలు నమ్మకమైనవాడుగా ఉండెను. [దాని 6:4]

6. ప్రధానులును, అధిపతులును ఎందుకు దానియేలుమీద నింద మోపవలెనని వెదకిరి ?

   అసూయవలన దానియేలుమీద నింద మోపవలెనని వెదకిరి. [సిలబస్]

7. దానియేలుమీద అసూయ పడినవారు ఎవరు ?

   ప్రధానులు, అధిపతులు [సిలబస్]

8. దానియేలుమీద అసూయ పడిన మనుష్యులు, ఏ విషయమందు నిందమోపవలెనని వెదకిరి ?

   దేవుని పద్ధతి విషయమందు నిందమోపవలెనని వెదకిరి [దాని 6:5]

9. అనుదినము ముమ్మారు మోకాళ్లూని, కిటికీలు యెరుషలేము తట్టుకు తెరచి తన దేవుని ప్రార్థించి, స్తుతించినది ఎవరు ?

   దానియేలు [దాని 6:10]

10. దానియేలు అనుదినము ఎన్ని మారులు ప్రార్థించెను ?

ముమ్మారు [దాని 6:10]

11. దానియేలుమీద ప్రధానులు, అధిపతులు నింద మోపినప్పుడు, బహుగా వ్యాకుల పడినది ఎవరు ?

    దర్యావేషు రాజు [దాని 6:14]

12. రాజుయొక్క ఆజ్ఞకు అతిక్రమించిన దానియేలును, రాజు ఎచ్చట వేయుమని చెప్పెను ?

    సింహపు గుహలో వేయుమని చెప్పెను. [దాని 5:16]

13. దానియేలును సింహపు గుహలో వేసినప్పుడు, రాజు దానియేలుతో ఏమని చెప్పెను ?

    రాజు దానియేలుతో, నీవు అనుదినము తప్పక సేవించుచున్న నీ దేవుడే నిన్ను రక్షించునని చెప్పెను. [దాని 6:16]

14. ఒక రాత్రియంతయు ఉపవాసముండి నిద్రపట్టకయున్న రాజు ఎవరు ?

    దర్యావేషు రాజు [దాని 6:18]

15. నిత్యము దేవుని సేవించువాడని రాజునొద్ద సాక్ష్యము పొందినవాడు ఎవరు ?

    దానియేలు [దాని 6:20]

16. దేవుని దృష్టికి నిర్దోషిగా కనబడినది ఎవరు ?

    దానియేలు [దాని 6:22]

17. దర్యావేషు ప్రభుత్వ కాలమందును, కోరేషు ప్రభుత్వ కాలమందును ఎవరి వలన దేశము వర్ధిల్లెను ?

    దానియేలు వలన వర్ధిల్లెను. [దాని 6:28]

18. దర్యావేషు దృష్టికి నేరము చేయని ప్రధాని ఎవరు ?

    దానియేలు [దాని 6:22]

19, మనము దేవుని యెదుటను, మనుష్యుల యెదుటను నిర్దోషమైన మనస్సాక్షిగలవారమై యున్నప్పుడు, మనుష్యులయొక్క కుట్రలు మనకు ఏహాని కలుగజేయలేవు అనుటకు ఎవరి జీవితము మనకు ముందు మాదిరిగా యున్నది ?

    దానియేలు యొక్క జీవితము [సిలబస్]

IV **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u> :**

1. రాజైన దర్యావేషు తన రాజ్యముమీద ప్రధానులను అధిపతులను ఎందుకు నియమించెను ?

రాజైన దర్యావేషు తన రాజ్యమంతటిపైన ఏలుటకు అధిపతులను ప్రధానులను ఏర్పరచి, రాజునకు నష్టము కలుగకుండునట్లు ఆ అధిపతులు తప్పకుండ లెక్కలు ఒప్ప చెప్పవలెనని వారిని నియమించెను.

2. దానియేలుమీద నింద మోపవలెనని తగిన హేతువు కనిపెట్టుచుండిన వారెవరు ? దానియేలు ఏ నేరమైనను తప్పయినను ఎందుకు కనబడలేదు ?

ప్రధానులు , అధిపతులు దానియేలుమీద నింద మోపవలెనని తగిన హేతువు కనిపెట్టుచుండిరి.

దానియేలు నమ్మకస్తుడైయున్నందున అతనిమీద ఏ నేరమైనను తప్పయినను కనబడలేదు. [దాని 6:4]

3. దానియేలును సింహపు గుహలో వేయవలెనని అతనిమీద నేరము మోపినవారు చెప్పినప్పుడు, రాజైన దర్యావేషు ఏమి చేసెను ?

రాజైన దర్యావేషు ఈ మాట విని బహుగా వ్యాకులపడి, దానియేలును రక్షింప వలెనని తన మనస్సును దృఢముచేసుకొని, సూర్యుడు అస్తమించువరకు అతనిని విడిపించుటకు ప్రయత్నించెను.[దాని6:14]

4. దానియేలును సింహపు గుహలో వేసిన తరువాత దర్యావేషు రాజు ఏమి చేసెను ?

దర్యావేషు రాజు తన నగరుకు వెళ్లి, రాత్రిఅంత ఉపవాసముండి నాట్యవాయిద్యములను జరుగనియ్యలేదు.అతనికి నిద్ర పట్టలేదు. [దాని 6:18]

5. దానియేలును సింహములు ఏ హాని వేయకుండునట్లు, దేవుడు ఎందుకు తన దూతలను పంపి వాటి నోటిని కట్టి వేసెను ?

1. దానియేలు దేవుని దృష్టికి నిర్దోషిగా కనబడెను. [దాని 6:22]
2. దేవునియందు భక్తిగలవాడై యుండెను. [దాని 6:22]

6. దానియేలుమీద నింద మోపిన మనుష్యులను ఏమి చేయవలెనని రాజు చెప్పెను ? వారికి ఏమి సంభవించెను ?

దానియేలుమీద నింద మోపిన మనుష్యులను , వారి కుమారులను, వారిభార్యలను సింహపు గుహలో పడద్రోయమని చెప్పెను. వారా గుహ అడుగునకు రాకమునుపే సింహ ముల పాలైరి. సింహములు వారు ఎముకలను సహితము పగులగొరికి పొడిచేసెను. [దాని 6:18].

V **<u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :**

1. దానియేలు అతని దేవుని పద్ధతి విషయమందు అతనిమీద నింద మోపవలెనని దర్యావేషు రాజుయొక్క ప్రధానులు, అధిపతులు కుట్రచేసి పుట్టించబడిన క్రొత్త శాసనము ఏమి ? ఆ ఆజ్ఞ వచ్చిన తరువాతకూడ దానియేలు ఏమిచేసెను ? ప్రధానులు, అధిపతులు రాజు యెదుట దానియేలుమీద ఎటువంటి నింద మోపిరి?

ప్రధానులు, అధిపతులు కుట్ర ఆలోచనచేసి, ముప్పది దినముల వరకు రాజుయొద్ద తప్ప మరి ఏ దేవుని యొద్దనైనను మానవునియొద్దనైనను ఎవడును ఏ మనవి చేయకూడదు. ఎవడైనను చేసినయెడల వాడు సింహముల గుహలో పడద్రోయబడును. ఈ ప్రకారముగా రాజు ఒక శాసనము పుట్టించెను.

ఆ శాసనమును దానియేలు తెలుసుకొనినను, తన యింటికి వెళ్లి, యదాప్రకారముగా తన యింటి పైగది కిటికీలు యెరుషలేము తట్టునకు తెరువబడి యుండగా, తన దేవునికి అనుదినము ముమ్మారు మోకాళ్లూని ప్రార్థన చేయుచు ఆయనను స్తుతించుచు వచ్చెను.

దానియేలు అతని దేవుని పద్ధతి విషయములో నింద మోపుటకు దర్యావేషు రాజు యొక్క రాజ్యమందున్న అధిపతులు ప్రధానులు రాజు యెదుటకు వచ్చి, రాజు పుట్టించిన ఆజ్ఞను జ్ఞాపకపరచి, దానియేలు ఆ ఆజ్ఞను లక్ష్యముంచలేదని, అనుదినము ముమ్మారు తన దేవునికి విజ్ఞాపనచేయుచున్నాడని నింద మోపిరి. [దాని 6:7-13].

2. సింహముల గుహలో దానియేలు అను పాఠమునుండి నీవు గ్రహించిన [తెలుసుకొనిన] దానియేలు యొక్క గుణగనాలను వ్రాయుము.

   1. రాజగు దర్యావేషు తన రాజ్యమంతటిపైన అధిపతులుగా యుండిన 120 మంది అధిపతులపైన నియమించిన ముగ్గురు ప్రముఖులలో దానియేలు ముఖ్యుడు. అతడు ప్రధానులలోను అధిపతులలోను ప్రఖ్యాతి నొందినవాడు. [దాని 6:1-3]
   2. రాజునకు నష్టము కలుగకుండునట్లు పర్యావేక్షణయందు బహు జాగ్రత్తగా యుండెను. అందుచేత అతడు ప్రధానులకును అధిపతులకును ముఖ్యుడైయుండెను. [దాని 6:2,3]
   3. దానియేలులో శ్రేష్టమైన బుద్ధి [ఆత్మ] యుండెను. అందున రాజు, రాజ్యమంతటి మీద దానియేలును నియమింపవలెనని ఉద్దేశించెను. [దాని 6:3]
   4. రాజ్యపాలన విషయములో దానియేలు నమ్మకస్తుడైయుండెను. అతనిమీద

అసూయపడిన ప్రధానులును అధిపతులును అతనిమీద నింద మోపుటకు ఏ లోపమైనను తప్పయినన కనుగొనలేకపోయిరి. [దాని 6:4]

5. దానియేలు మనుష్యులకైనను, సింహములకైనను, రాజుయొక్క ఆజ్ఞకైనను భయపడలేదు. దేవునికి మాత్రము భయపడువాడైయుండెను. శాసనము సంతకు చేయబడెనని తెలుసుకొనినను, ధైర్యముగా యెరుషలేమునకు సేరుగా కిటికీలను తెరచి యధాప్రకారముగా అనుదినము ముమ్మారు దేవునికి ప్రార్థించుచు స్తుతించుచుండెను. దానియేలు ప్రార్థన జీవితము గలవాడై యుండెను. తనకు ప్రాణాపాయము వచ్చుచున్నదని తెలుసుకొనియు, అనుదినము ముమ్మారు ప్రార్థించెను. [దాని 6:10]
6. దర్యావేషు దానియేలును అధికముగా ప్రేమించి ఘనపరచెను. అందున ప్రధానులు అధిపతులు అతనికి విరోధముగా కుట్ర చేసినప్పుడును నింద మోపినప్పుడును, రాజు తనలో బహుగా వ్యాకులపడి అతనిని రాక్షింపవలెనని దృఢమనస్సుగలవాడై విడిపించుటకు ప్రయత్నము చేసెను [దాని6:14-20]
7. దానియేలు తన దేవుని నిత్యము సేవించువాడని రాజుయొద్ద సాక్ష్యము పొందెను. [దాని 6:16,20]
8. దానియేలు దేవుని యెదుటను మనుష్యుల యెదుటను నిర్దోషిగా కనబడెను. దేవుని దృష్టికి నిర్దోషిగా కనబడెను. దానియేలు రాజు దృష్టికి ఏ నేరము చేసిన వాడు కాడు. [దాని 6:22]
9. దానియేలు తన దేవునిమీద భక్తిగలవాడై [విశ్వాసముగలవాడై] యుండెను. అందున అటనికి ఏ హానియు కలుగలేదు. [దాని 6:23]
10. రాజైన దర్యావేషు ఏలుబడి చేసిన 120 దేశములయందు జనులు దానియేలు దేవుని యెదుట వణకుచు భయపడవలెనని ఆజ్ఞ పుట్టునట్లును, దేవుని నామము మహిమ పడునట్లును, అన్య రాజుకూడ దేవుని పొగడుటకు దానియేలు కారణముగా యుండెను. [దాని 6:26]

ఇటువంటి గుణగనములు దానియేలునందు కనబడెను.

VI <u>నీతిబోధ</u> : **మనము దేవుని యెదుటను మనుష్యుల యెదుటను నిర్దోషమైన మనసాక్షిగలవారమై యున్నప్పుడు, మనుష్యులయొక్క కుట్రలు మనకు ఏ హానియు కలుగజేయలేవు.**

- - - - -

# యోనా మత్స్యముయొక్క కడుపులోనుండుట

[యోనా. అధ్యా. 1-4]

I **కంఠత వాక్యము :**

**లూకా 12:47 :-** తన యజమానుని చిత్తము ఎరిగియుండియు, సిద్ధపడక, అతని చిత్తము చొప్పున జరిగింపక ఉండు దాసునికి అనేకమైన దెబ్బలు తగులును.

II **సందర్భములు : ఎవరు ? ఎవరితో ? ఎప్పుడు చెప్పిరి ?**

1. [a] "ఓయీ నిద్రబోతా నీకేమి వచ్చినది"

[b] "లేచి నీ దేవుని పార్ధించుము. మనము చావకుండ ఆ దేవుడు మనయందు కనుకరించునేమో"[యోనా1:6]

**ఎవరు** - ఓడ నాయకుడు **ఎవరితో** - యోనాతో

**ఎప్పుడు :-** నీనెవె పట్టణస్థుల దోషము యెహోవా దృష్టికి ఘోరమాయెను గనుక, యెహోవా యోనాతో - నీవు లేచి నీనెవె పట్టణమునకు పోయి దానికి దుర్గతి కలుగునని ప్రకటించుమనెను. అప్పుడు యోనా యెహోవా సన్నిధిలోనుండి తర్షీషుకు పోవలెననియొప్పకుపోయి, తర్షీషునకు పోవు ఒక ఓడను చూచి, ప్రయాణమునకు కేవు ఇచ్చి , యెహోవా సన్నిధిలో నిలువక తర్షీషునకు పోవుటకు ఓడ ఎక్కెను. యెహోవా సముద్రమీద పెద్ద గాలి పుట్టింపగా సముద్రమందు గొప్ప తుఫాను రేగి ఓడ బ్రద్దలైపోవు గతి వచ్చెను. కాబట్టి నావికులు భయపడి, ప్రతివాడును తనతన దేవతలను ప్రార్ధించి, ఓడ చులకన చేయుటకై అందులోని సరకులను సముద్రములో పారవేసిరి.అప్పుడు యోనా ఓడ దిగువభామునకు పోయి పండుకొని గాడనిద్ర పోవుచుండెను. అప్పుడు ఓడ నాయకుడు అతనియొద్దకు వచ్చి ఈ విధముగా చెప్పెను.

2. "యెవరిని బట్టి ఈ కీడు మనకు సంభవించెనో, నీ వ్యాపారమేమిటో, నీవెక్కడనుండి వచ్చితివో, నీ దేశమేదో. నీ జనమేదో" [యోనా 1:8]

**ఎవరు** - ఓడవారు **ఎవరితో** - యోనాతో

**ఎప్పుడు :-** యెహోవా యోనాను నీనెవె పట్టణమునకు వెళ్లమని చెప్పినప్పుడు, అతడు యెహోవా సన్నిధినుండి తొలగి తర్షీషు వెళ్లుటకు ఓడ ఎక్కెను. యెహోవా సముద్రము మీద

పెద్ద గాలి పుట్టింపగా ఓడ బ్రద్దలైపోవు గతి వచ్చెను. అప్పుడు ఓడవారు ఎవనిని బట్టి ఇంత కీడు సంభవించెనని తెలియుటకై మనము చీట్లు వేయుదము రండని ఒకరితో ఒకరు చెప్పుకొని చీట్లు వేయగా, చీటి యోనా మీదికి వచ్చెను. అప్పుడు వారు యోనాతో ఈ విధముగా పలికిరి.

3. "నేను హెబ్రీయుడను, సముద్రమునకును భూమికిని సృష్టికర్తయైన ఆకాశమందుండు దేవుడైయున్న యెహోవాయందు భయభక్తులుగలవాడనై యున్నాను" [యోనా 1:9]

**ఎవరు** - యోనా **ఎవరితో** - ఓడవారితో

**ఎప్పుడు :-** యెహోవా మాట చొప్పున యోనా నీనెవెకు వెళ్లక, యెహోవా సన్నిధినుండి తొలగి తర్షీషునకు వెళ్లుటకు ఓడ ఎక్కినందున, యెహోవా సముద్రము మీద గొప్ప గాలి పుట్టింపగా గొప్ప తుఫాను రేగెను. ఓడవారు మిక్కిలి భయపడి ఎవనిని బట్టి ఇంత కీడు సంభవించెనని తెలియుటకై మనము చీట్లు వేయుదము రండని ఒకరితో ఒకరు చెప్పుకొని చీట్లు వేయగా, చీటి యోనా మీదికి వచ్చెను. ఎవనిని బట్టి ఇంత కీడు సంభవించెనో, నీ వ్యాపారమేమిటో, నీవెక్కడనుండి వచ్చితివో, నీ దేశమేదో. నీ జనమేదో ఈ సంగతంతయు మాకు తెలియజేయుమనగా, దానికి ప్రత్యుత్తరముగా యోనా ఈ విధముగా చెప్పెను.

4. "నీవు వేసిన పని ఏమి ? సముద్రము మామీదికి రాకుండ నిమ్మళించునట్లు మేము నీకేమి చేయవలెను? [యోనా 1:11] **ఎవరు** - ఓడవారు **ఎవరితో** - యోనాతో

**ఎప్పుడు :-** యోనా యెహోవాయొక్క మాటకు లోబడి నీనెవెకు వెళ్లకుండ తర్షీషుకు వెళ్లుటకు బయలుదేరినందున యెహోవా సముద్రము మీద గొప్పగాలి పుట్టించినప్పుడు, ఓడవారు ఎవరిని బట్టి ఇంత గొప్ప కీడు మనకు సంబవించెనని తెలుసుకొనుటకై చీట్లు వేయగా, చీటి యోనా మీదికి వఛ్చెను. కాబట్టివారు నీ వ్యాపారమేమిటో, నీవెక్కడనుండి వచ్చితివో, నీ దేశమేదో. నీ జనమేదో అని అడిగిరి. అందుకు యోనా నేను హెబ్రీయుడను, సముద్రమునకును భూమికిని సృష్టికర్తయైన ఆకాశమందుండు దేవుడైయున్న యెహోవాయందు భయభక్తులు గలవాడనై యున్నాను. యెహోవా సన్నిధిలోనుండి పారిపోవుచున్నాను అని చెప్పెను. అప్పుడు వారు ఈ విధముగా చెప్పిరి.

5. "నన్ను బట్టియే ఈ గొప్ప తుఫాను మీమీదికి వచ్చెనని నాకు తెలిసియున్నది" [యోనా 1:12 **ఎవరు** - యోనా **ఎవరితో** - ఓడవారితో

**ఎప్పుడు :-** యెహోవా సన్నిధిలోనుండి యోనా పారిపోవుచున్నాడని వారికి తెలిసినందున ఓడవారు మిగుల భయపడి, నీవు చేసిన పని ఏమని అడిగిరి. సముద్రము బలముగా తుఫానుచేత పొంగియుండుటవలన, వారు యోనాతో సముద్రము మామీదికి రాకుండ నిమ్మళించునట్లు మేము నీకేమిచేయవలెననిఅడిగిరి. అప్పుడు యోనా నన్ను ఎత్తి సముద్రములో పడవేయుడి. అప్పుడు సముద్రము మీమీదికి రాకుండ నిమ్మళించునని వారితో చెప్పెను. నన్ను బట్టియే ఈ గొప్ప తుఫాను నా మీదికి వచ్చెనని నాకు తెలియుచున్నది అనెను.

6. [a] "యెహోవా నీ చిత్తప్రకారముగా నీవే దీనిని చేసితివి"

[b] "ఈ మనుష్యుని బట్టి మమ్మును లయము చేయకుందువుగాక"

[c] "నిర్దోషిని చంపితిరన్న నేరము మామీద మోపకుందువుగాక" [యోనా 1:14]

**ఎవరు** - ఓడవారు **ఎవరితో** - యెహోవాతో

**ఎప్పుడు :-** యోనా ఓడవారితో నన్ను ఎత్తి సముద్రములో పడవేయుడి. అప్పుడు సముద్రము మీమీదికి రాకుండ నిమ్మళించును అని చెప్పెను. వారు ఓడను దరికి తెచ్చుటకు తెడ్లను బహు బలముగగా వేసిరిగాని గాలి తమకు ఎదురై తుఫాను బలముచేత సముద్రము పొంగియుండుటవలన వారి ప్రయత్నము వ్యర్థమాయెను. అప్పుడు వారు యెహోవాను చూచి ఈ విధముగా చెప్పిరి.

7. "నీవు నన్ను అగాధమైన సముద్రగర్బములో పడవేసియున్నవు" [యోనా 2:3]

**ఎవరు** - యోనా **ఎవరితో** - యెహోవాతో

**ఎప్పుడు :-** యోనా, యెహోవా సన్నిధినుండి తర్షీషుకు పారిపోవుటకు ఓడ ఎక్కెను. యెహోవా సముద్రము మీద గొప్ప గాలి పుట్టించెను. ఓడ బ్రద్దలగునట్లుగా గొప్ప తుఫాను రేగెను. ఓడవారు ఎవరిని బట్టి ఇంత గొప్ప కీడు మనకు సంబవించెనని తెలుసుకొనుటకై చీట్లువేయగా, చీటి యోనా మీద పడెను. వారు యోనాతో సముద్రము మామీదికి రాకుండ నిమ్మళించునట్లు మేము నీకేమిచేయవలెనని అడిగిరి. అప్పుడు యోనా నన్ను ఎత్తి సముద్రములో పడవేయుడి. అప్పుడు సముద్రము మీమీదికి రాకుండ నిమ్మళించునని వారితో చెప్పెను. దానిబట్టి వారు యోనాను సముద్రములో. పడవేసిరి. యోనాను ఒక గొప్ప మత్స్యము మ్రింగుటకు యెహోవా నియమించెను. ఆ మత్స్యము కడుపులోనుండి యోనా ఈ విధముగా ప్రార్థించెను.

8. "ఇంక నలుబది దినములు నీనెవె పట్టణము నాశనమగును" [యోనా 3:4]

**ఎవరు** - యోనా **ఎవరితో** - నీనెవె జనులతో

**ఎప్పుడు:-** యెహోవా వాక్కు రెండవ మారు యోనాకు ప్రత్యక్షమై, నీవు లేచి నీనెవె పురమునకు పోయి నేను నీకు తెలియజేయు సమాచారము దానికి ప్రకటన చేయుము. యోనా లేచి, యెహోవా వాక్కునుబట్టి నీనెవెకు వెళ్లెను. యోనా పట్టణములో ఒక దినమంత ప్రయాణమంత దూరము సంచరించి ఈ విధముగా ప్రకటన చేసెను.

9. "ఒక వేళ దేవుడు మనస్సు త్రిప్పుకొని పశ్చాత్తాప్తుడై మనము లయము కాకుండ తన కోపాగ్ని చల్లార్చుకొనును" [యోనా 3:8]

**ఎవరు** - నీనెవె రాజు **ఎవరితో** - నీనెవె జనులతో ఆజ్ఞగా చెప్పెను.

**ఎప్పుడు :-** యోనాకు యెహోవా వాక్కు రెండవమారు ప్రత్యక్షమైనప్పుడు, అతడు లేచి ఇక నలువది దినములకు నీనెవె పట్టణము నాశనమగునని ప్రసంగించెను. అప్పుడు నీనెవెలోని ప్రజలును, రాజును దేవునియందు విశ్వాసముంచి తమ్మును తగ్గించుకొనిరి. ఘనులేమి అల్పులేమి అందరు గోనె పట్ట కట్టుకొనిరి. ఆ సంగతి నీనెవె రాజునకు వినబడినప్పుడు, అతడును తన సింహాసనముమీదినుండి దిగి, తన రాజ వస్త్రములు తీసివేసి గోనెపట్టకట్టుకొని బూడిదలో కూర్చుండెను. మరియు రాజు అతని మంత్రులకును ఈ మాటలను ఆజ్ఞగా ఇచ్చెను.

10. "నీవు కోపించుట న్యాయమా ?" [యోనా 4:4]

**ఎవరు** - యెహోవా **ఎవరితో** - యోనాతో

**ఎప్పుడు :-** నీనెవె జనులు తన చెడు నడతలను మానుకొనగా వారు చేయుచున్న క్రియలను దేవుడు చూచి పశ్చాత్తాప్తుడై, వారికి చేయుదునని తాను మాట ఇచ్చిన కీడు చేయక మానెను. యోనా దీనిని చూచి బహు చింతాక్రాంతుడై కోపగించుకొని, యెహోవా, నేను నా దేశమందుండగా ఇట్లు జరుగునని నేననుకొంటినిగదా ? అందువలననే నీ కటాక్షమును, జాలియు, బహు శాంతమును, అత్యంత కృపగల దేవుడైయుండి, పశ్చాత్తప పడి కీడు చేయక మానుదువని నేను తెలుసుకొని దానికి ముందుగానే తర్షీషుకు పారిపోతిని. నేను బ్రతుకుటకంటె చచ్చుటమేలు అని చెప్పెను. అందుకు యెహోవా, నీవు కోపగించుకొనుట న్యాయమా అని అడిగెను.

11. "ఈ సొరచెట్టును గురించి నీవు కోపించుట న్యాయమా" [యోనా 4:9]

**ఎవరు** - యెహోవా **ఎవరితో** - యోనాతో

**ఎప్పుడు :-** దేవుడైన యెహోవా సొరచెట్టును ఒకటి ఏర్పరచి, యోనాకు కలిగిన శ్రమను పోగొట్టుటకై, అది పెరిగి యోనా తలకుపైగా నీడ ఇచ్చునట్లు చేసెను. ఆ సొరచెట్టును చూచి యోనా బహు సంతోషించెను. మరుసటి ఉదయమున దేవుడు ఒక పురుగును ఏర్పరచగా, అది ఆ చెట్టును తొలిచినందున చెట్టు వాడిపోయెను. మరియు ఎండకాయగా దేవుడు వేడిమిగల తూర్పుగాలిని రప్పించెను. యోనా తలకు ఎండ దెబ్బ తగలగా అతడు సొమ్మసిల్లి బ్రతుకుటకంటె చచ్చుట నాకు మేలు అని చెప్పెను. అందుకు యెహోవా నీవు కోపగించుట న్యాయమా అని అడిగెను.

12. [a] "నీవు కష్టపడకుండను పెంచకుండను ఒక రాత్రిలోనే పుట్టి పెరిగి ఒక రాత్రిలోనే వాడిపోయిన ఈ సొరచెట్టు విషయములో నీవు విచారపడుచున్నావే" [యోనా 4:10]

[b] "అయితే నూట ఇరువది వేలకంటె [లక్ష ఇరువదివేలు] ఎక్కువై కుడియెడమలు ఎరుగని జనమును బహు పశువులుగల నీనెవె పురము విషయములో
నేను విచారపడవద్దా ? [యోనా 4:11]

**ఎవరు** - యెహోవా **ఎవరితో** - యోనాతో

**ఎప్పుడు :-** సొరచెట్టు ఎండిపోయి ఎండ యోనా తలకు తగలగా అటడు సొమ్మసిల్లినప్పుడు, దేవుడు యోనాతో, ఈ సొరచెట్టును గురించి నీవు కోపించిట న్యాయమా ? అని అడిగెను. అందుకు యోనా, నా ప్రాణము పోవునంతగా కోపించుట న్యాయమే అనెను. అప్పుడు యెహోవా యోనాతో ఈమాటలు చెప్పెను.

## III <u>**ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము**</u> :

1. యోనా ఎవరి కుమారుడు ?

   యోనా అమత్తయి కుమారుడు [యోనా 1:1]

2. యోనాను ఏ పట్టణమునకు పోయి దానికి దుర్గతి కలుగునని ప్రకటించుమని యెహోవా చెప్పెను ?

   నీనెవె పట్టణమునకు [యోనా 1:2]

3. ఎవరి దోషము తన సన్నిధికి చేరెనని యెహోవా యోనాతో చెప్పెను ?

   నీనెవె పట్టణస్థుల దోషము యెహోవా సన్నిధికి చేరెనని యెహోవా యోనాతో చెప్పెను [యోనా 1:2]

4. యోనా యెహోవా సన్నిధినుండి ఎక్కడి పారిపోవలెనని ఓడ ఎక్కెను ?

యోనా తర్షీషుకు పారిపోవలెనని ఓడ ఎక్కెను. [యోనా 1:3]

5. యోనా ఎచ్చటిపెళ్లి తర్షీషుకు ఓడ ఎక్కెను ?

యోనా యొప్పేకుపోయి తర్షీషుకు ఓడ ఎక్కెను. {యోనా 1:3]

6. యోనా తర్షీషుకు పోవుటకు ఓడ ఎక్కినప్పుడు యెహోవా సముద్రముమీద దేనిని పుట్టించెను?

యెహోవా సముద్రముమీద పెద్ద గాలి పుట్టించెను.[యోనా 1:4]

7. ఓడ దిగువ భాగమునకు పోయి పండుకొని గాఢనిద్ర పోయిన ప్రవక్త ఎవరు ?

యోనా [యోనా 1;5]

8. తర్షీషుకు పోవుచుండిన ఓడవారు చీట్లువేసినప్పుడు చీటి ఎవరిమీదికి వచ్చెను ?

చీటి యోనా మీదికి వచ్చెను. [యోనా 1:7]

9. సముద్రము పొంగకుండ ఆగినప్పుడు, యెహోవాకు భయపడి, మ్రొక్కుబళ్లు చేసి బలి అర్పించినది ఎవరు ?

ఓడవారు [యోనా 1:15,16]

10. యోనా మత్స్యపు కడుపులో ఎన్ని దినములు ఉండెను ?

మూడు దినములు [యోనా 1:17]

11. యోనాను మ్రింగునట్లు యెహోవా పేనిని నియమించియుండెను ?

ఒక గొప్ప మత్స్యమును యెహోవా నియమించియుండెను. [యోనా 1:17]

12. నీ పరిశుద్ధాలయము తట్టు మరల చూచెదను.అని విజ్ఞాపన చేసినది ఎవరు ? ఎచ్చటనుండి విజ్ఞాపన చేసెను ?

యోనా మత్స్యపు కడులోనుండి విజ్ఞాపన చేసెను. [యోనా 2:4]

13. ఎవరు తమ కృపాధారమును విసర్జింతురు ?

అసత్యమైన వ్యర్థదేవతలయందు లక్షముంచువారు తమ కృపాధారమును విసర్జింతురు. [యోనా 2:8]

14. కృతజ్ఞతాస్తుతులు చెల్లించి నేను నీకు బలి అర్పించెదనని చెప్పినది ఎవరు ?

యోనా [యోనా 2:9]

15. మూడు దినముల ప్రయాణమంత పరిమాణముగల గొప్ప పట్టణము ఏది ?

నీనెవె పట్టణము [యోనా 3:3]

16. యోనాయొక్క ప్రకటన విని, దేవునియందు విశ్వాసముంచి ఉపవాస దినము చాటింపవలెనని చెప్పినది ఎవరు ?

నీనెవె యొక్క జనులు [యోనా 3:5]

17. యోనా తలపైగా నీడ ఇచ్చునట్లు, అతనికి కలిగిన శ్రమ పోగొట్టుటకై యెహోవా ఏమి చేసెను?

యెహోవా ఒక చొరచేట్టును ఏర్పరచెను. [యోనా 4:6]

18. సొరచెట్టును చూచి బహు సంతోషించినది ఎవరు ? సొరచెట్టును తొలుచుటకు యెహోవా దేనిని ఏర్పరచెను?

1. యోనా. 2. పురుగును ఏర్పరచెను. [యోనా 4:6,7]

19. నూట ఇరువది వేల [లక్ష ఇరువది వేలు] ఎక్కుపై కుడియెడములు ఎరుగని జనముకొరకు విచారపడినది ఎవరు ?

యెహోవా [యోనా 4:11]

## IV <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u> :

1. యోనాకు మొదటి సారిగా కలిగిన యెహోవా వాక్కు ఏమి ?

యోనాకు మొదటిసారిగా యెహోవా వాక్కు ప్రత్యక్షమై, నీనెవె పట్టస్థుల దోషము నా దృష్టికి ఘోరమాయెను గనుక, నీవు లేచి నీనెవె మహా పట్టణమునకు పోయి దానికి దుర్గతి కలుగునని ప్రకటింపుమనెను. [యోనా 1:1]

2. యెహోవా సన్నిధినుండి పారిపోవుటకు యోనా ఏమి చేసెను ?

యెహోవా సన్నిధిలోనుండి తర్షీషుకు పోవలెనని యొప్పేకుపోయి, తర్షీషునకు పోవు ఒక ఓడను చూచి, ప్రయాణమునకు కేవు ఇచ్చి , యెహోవా సన్నిధిలో నిలువక తర్షీషునకు పోవుటకు ఓడ ఎక్కెను.

3. యోనా తర్షీషుకు పోవుటకు ఓడ ఎక్కినప్పుడు ఏమి సంభవించెను ? అప్పుడు యోనా ఏమి చేయుచుండెను?

యెహోవా సముద్రమీద పెద్ద గాలి పుట్టింపగా సముద్రమందు గొప్ప తుఫాను రేగి ఓడ బ్రద్దలైపోవు గతి వచ్చెను. కాబట్టి నావికులు భయపడి, ప్రతివాడును తనతనదేవతలను ప్రార్థించి, ఓడ చులకన చేయుటకై అందులోని సరకులను సముద్రములో పారవేసిరి.

అప్పుడు యోనా ఓడ దిగువభాగమునకు పోయి పండుకొని గాడనిద్ర పోవుచుండెను. [యోనా 1:4,5]

4. గాడ నిద్రపోవుచుండిన యోనాను చూచి, ఓడ నాయకుడు ఏమి చెప్పెను ?

ఓయీ, నిద్రబోతా నీకేమి వచ్చినది ? లేచి నీ దేవుని ప్రార్థించుము. మనము చావకుండ ఆ దేవుడే మనయందు కనికరించునేమో అనెను. [యోనా 1:8]

5. సముద్రము నిమ్మళించునట్లు యోనా ఓడవారికిచ్చిన ఆలోచన ఏమి ?

యోనా నన్ను ఎత్తి సముద్రములో పడవేయుడి. అప్పుడు సముద్రము మీమీదికి రాకుండ నిమ్మళించునని వారితో చెప్పెను. నన్ను బట్టియే ఈ గొప్ప తుఫాను నా మీదికి వచ్చెనని నాకు తెలియుచున్నది అనెను.

6. సముద్రము ఎప్పుడు నిమ్మళమాయెను ?

ఓడవారు యోనాను ఎత్తి సముద్రములో పడవేయగానే సముద్రము పొంగకుండ నిమ్మళమాయెను.

7. సముద్రములో వేయబడిన యోనా ఏ విధముగా తప్పించబడెను ?

సముద్రములో వేయబడిన యోనాను మ్రింగుటకు ఒక మత్స్యమును యెహోవా నియమించి యుడెను. యోనా మూడు దినములు ఆ మత్స్యము కడుపులోయుండి ప్రార్థించెను. అప్పుడు యెహోవా మత్స్యమునకు ఆజ్ఞ ఇయ్యగా అది యోనాను నేలమీద క్రక్కివేసెను. [యోనా 1:7; 2:10]

8 యోనా యెహోవాను ఎప్పుడు జ్ఞాపకము చేసుకొనెను ? అప్పుడు అతడు ఏమని మనవి చేసెను ?

మత్స్యము కడుపులోనుండి యోనా, "కూపలోనుండి నా ప్రాణము మూర్చిల్లగా, నేను యెహోవాను జ్ఞాపకము చేసికొంటిని. నీ పరిశుద్ధాలయములోనికి నీ యొద్దకు నా మనవి వచ్చెను," అని మనవి చేసెను.[యోనా2:17]

9. మత్స్యము కడుపులోనున్న యోనా యెహోవా యొద్ద చేసిన తీర్మాణము ఏమి ?

1. నీ పరిశుద్ధాలయము తట్టు మరల చూచెదను. [యోనా 2:4]
2. కృతజ్ఞతాస్తుతులు చెల్లించి నేను నీకు బలులు అర్పింతును. [యోనా 2:9
3. నేను మ్రొక్కుకొనిన మ్రొక్కుబళ్లను చెల్లింతును [యోనా 29:9]

10. యెహోవా వాక్కు యోనాకు రెండవ మారు ప్రత్యక్షమై ఏమి చెప్పెను ?

యెహోవా వాక్కు యోనాకు రెండవ మారు ప్రత్యక్షమై, నీవు లేచి నీనెవె పురమునకు పోయి నేను నీకు తెలియజేయు సమాచారము దానికి తెలియజేయుము అని చెప్పెను. [యోనా 3:1,2]

11. యోనా నీనెవేలో ఏమని ప్రకటించెను ?

యోనా నీనెవె పట్టణములో ఒక దిన ప్రయాణమంత దూరము సంచరించుచు - ఇక నలువది దినములకు నీనెవె పట్టణము నాశనమగునని ప్రకటించెను. [యోనా 3:4]

12. యోనా ప్రకటనను వినిన నీనెవె పట్టణస్థులు ఏమి చేసిరి ?

యోనా ప్రకటనను వినిన నీనెవె పట్టణస్థులు వారు దేవునియందు విశ్వాసముంచి, ఉపవాస దినములు చాటించి. ఘనులేమి అల్పులేమి అందరును గోనెపట్ట కట్టుకొనిరి. [యోనా 3:5]

13. యోనా యొక్క ప్రకటనను వినిన నీనెవె యొక్క రాజు ఏ విధముగా తన్ను తగ్గించుకొనెను ?

నీనెవె రాజు తన సింహాసనమీదినుండి దిగి, తన రాజ వస్త్రములను తీసివేసి, గోనె పట్ట కట్టుకొని బూడిదలో కూర్చుండెను. [యోనా 3:6]

14. యెహోవా నీనెవె జనులకు చేయకున్న కీడును ఎందుకు మానుకొనెను ?

.నీనెవె జనులు తన చెడు నడతలను మానుకొనగా వారు చేయుచున్న క్రియలను దేవుడు చూచి పశ్చాత్తాప్తుడై, వారికి చేయుదునని తాను మాట ఇచ్చిన కీడు చేయక మానెను. [యోనా 3:10]

15. దేవుడైన యెహోవా ఎటువంటివాడని యోనా తెలుసుకొనెను ?

యోనా తన దేవుడైన యెహోవాను కటాక్షమును, జాలియు, బహు శాంతమును, అత్యంత కృపగల దేవుడైయుండి, పశ్చాత్తపపడి కీడు చేయక మానుదువని నేను తెలుసు కొనసెను. [యోనా 4:2]

16. దేవుడు ఎందుకు సొరచెట్టును మొలిపించెను ?

దేవుడైన యెహోవా సొరచెట్టొకటి మొలిపించి యోనాకు కలిగిన శ్రమ పోగొట్టుటకై అది పెరిగి యోనాకు తలపైగా నీడ నిచ్చునట్లు చేసెను. [యోనా 4:6]

17. దేవుడు ఎవరికి కనికరము చూపుటకు సిద్ధముగా యున్నాడు ?

దేవుడు, తమ పాపములకొరకు పశ్చాత్తాపపడు ప్రతి మనుష్యుని కొరకు కనికరము చూపుటకు సిద్ధముగా యున్నాడు [బోధన]

18. ఈ పాఠమునుండి [యోనా మత్స్యము కడుపులో ఉండుట] నీవు నేర్చుకొనిన నీతిబోధ ఏమి?

నీనెవె జనులు ఘోర పాపులుగా యున్నను, వారు తమ పాపముల కొరకు పశ్చాత్తాపపడి తమ్మును తగ్గించుకొని ఉపవాసము చేసి దేవుని యొద్దకు తరిగినప్పుడు ఆయన వారిపై కనికరము చూపెను. అదేవిధముగా తన పాపములకొరకు పశ్చాత్తాపపడు ప్రతి మనుష్యునికి కనికరము చూపుటకు సిద్ధముగా యున్నాడు. [నీతిబోధ].

V <u>క్లుప్తముగా జవాబు వ్రాయుము</u> :

1. యోనాయొక్క అవిధేయతను గురించి వ్రాయుము.

యెహోవా యోనాతో - నీవు లేచి నీనెవె పట్టణమునకు పోయి దానికి దుర్గతి కలుగునని ప్రకటించుమనెను. అప్పుడు యోనా యెహోవా సన్నిధిలోనుండి తర్షీషుకు పోవలెనని యొప్పెకుపోయి, తర్షీషునకు పోవు ఒక ఓడను చూచి, ప్రయాణమునకు కేవు ఇచ్చి , యెహోవా సన్నిధిలో నిలువక తర్షీషునకు పోవుటకు ఓడ ఎక్కెను. ఈ విదముగా యోనా యెహోవా వాక్కుకు అవిధేయత చూపెను.[యోనా1:1-3]

2. యోనాను బట్టి సముద్రము పొంగెనని ఓడవారు ఏ విధముగా తెలుసుకొనిరి ? అప్పుడు వారి ఏమని అడిగిరి ? యోనా యొక్క ప్రత్యుత్తరమేమి ?

ఓడలో యున్నవారు ఎవరిని బట్టి ఇంత గొప్ప కీడు మనకు సంబవించెనని తెలుసుకొనుటకై చీట్లు వేయగా, చీటి యోనా మీదికి వచ్చెను. కాబట్టివారు నీ వ్యాపారమేమిటో, నీవెక్కడనుండి వచ్చితివో, నీ దేశమేదో. నీ జనమేదో అని అడిగిరి. అందుకు యోనా నేను హెబ్రీయుడను, సముద్రమునకును భూమికిని సృష్టికర్తయైన ఆకాశమందుండు దేవుడై యున్న యెహోవాయందు భయభక్తులు గలవాడనై యున్నాను. యెహోవా సన్నిధిలో నుండి పారిపోవుచున్నాను అని చెప్పెను [యోనా 1:7-9]

3. యోనాను కాపాడుటకై ఓడవారు ఏమి చేసిరి.? యోనాను ఎత్తి సముద్రములో వేయుటకుముందు వారు యెహోవాకు ఏమని మనవి చేసిరి ?

యోనాను కాపాడుటకై ఓడవారు ఓడను దరికి తెచ్చుటకు తెడ్లను బహు బలముగగా వేసిరిగాని గాలి తమకు ఎదురై తుఫాను బలముచేత సముద్రము పొంగి

యుండుటవలన వారి ప్రయత్నము వ్యర్థమాయెను. యోనాను ఎత్తి సముద్రములో వేయుటకు ముందు వారు యెహోవాను చూచి, యెహోవా. నీ చిత్తప్రకారము నీవే దీనిని చేసితివి. ఈ మనుష్యుని బట్టి మమ్మును లయము చేయకుందువు గాక. నిర్దోషిని చంపితిరన్న నేరము మామీద మోపకుందువుగాక అని యెహోవాకు మనవి చేసిరి. [యోనా 1:13,14]

4. నలువది దినములలో నీనెవె పట్టణము నాశనమగును అను వార్తను వినిన నీనెవె రాజు ఏమి చేసెను ? రాజు అతని మంత్రులు నిర్ణయించిన ఆజ్ఞగా పట్టణములో చాటించిన ప్రకటన ఏమి ?

నీనెవె రాజు తన సింహాసనమీదినుండి దిగి, తన రాజ వస్త్రములను తీసివేసి, గోనె పట్ట కట్టుకొని బూడిదలో కూర్చుండెను. [యోనా 3:6]

మరియు రాజు ఆయన మంత్రుల ఆజ్ఞ ఏమనగా, మనుష్యులు ఏమియు పుచ్చుకొనకూడదు. పశువులుగాని, యెద్దులుగాని, గొర్రెలుగాని మేతమేయకూడదు, నీళ్లు త్రాగకూడదు. మనుష్యులందరు తమ దుర్మార్గతలను విడిచి, తాము చేయు బలాత్కార ములను మానివేయవలెను. మనుష్యులేమి పశువులేమి సమస్తమును గోనెపట్టకట్టు కొనవలెను. జనులు మన:హపూర్వముగా దేవుని వేడుకొనవలెనని దూతలు నీనెవె పట్టణములో చాటించి ప్రకటన చేసిరి. [యోనా 3:9]

ఒకవేళ దేవుడు మనస్సు త్రిప్పుకొని పశ్చాత్తాప్తుడై మనము లయముకాకుండ తన కోపాగ్ని చల్లార్చుకొనును అని ప్రకటన చేయమనెను.

5. యెహోవా నీనెవెకి తాను చేయదలంచిన కీడు చేయనందున మిగుల కోపగించుకొనిన యోనాకు సొరచెట్టుద్వార దేవుడు నేర్పించిన పాఠము ఏమి ?

యోనా పట్టణమునకు తూర్పు తట్టున అచ్చట పందిరి యొకటి వేసుకొని, పట్టణమునకు ఏమి సంభవించునో చూచెదనని ఆ నీడను కూర్చొనియుండెను. దేవుడైన యెహోవా సొరచెట్టొకటి మొలిపించి యోనాకు కలిగిన శ్రమ పోగొట్టుటకై అది పెరిగి యోనాకు తలపైగా నీడ నిచ్చునట్లు చేసెను. ఆ సొరచెట్టును చూచి యోనా బహు సంతో షించెను. మరుసటి ఉదయమున దేవుడు ఒక పురుగును ఏర్పరచగా, అది ఆ చెట్టును తొలొచినందున చెట్టు వాడిపోయెను. మరియు ఎండకాయగా దేవుడు వేడిమిగల తూర్పు గాలిని రప్పించెను. యోనా తలకు ఎండ దెబ్బ తగలగా అతడు సొమ్మసిల్లి బ్రతుకుటకంటె

చచ్చుట నాకు మేలు అని  చెప్పెను. అందుకు యెహోవా నీవు కోపగించుట న్యాయమా అని అడిగెను. ప్రాణము పోవునంతగా కోపగించుట న్యాయమే అని అనెను.

అందుకు యెహోవా, నీవి కష్టపడకుండను, పెంచకుండను ఒక రాత్రిలోనే పుట్టి పెరిగి ఒక రాత్రిలోనే వాడిపోయిన ఈ సొరచెట్టు విషయములో విచారపడుచున్నావే, అయితే .నూట ఇరువది వేలకంటె [లక్ష ఇరువదివేలు] ఎక్కువై కుడియెడమలు ఎరుగని జనమును బహు పశువులుగల నీనెవె పురము విషయములో నేను విచారపడవద్దా ? అని యోనాతో అనెను. [యోనా 4:5-11]

## VI <u>వివరించి వ్రాయుము</u> :

1 నీనెవె పట్టణస్థుల దోషము యెహోవా దృష్టికి ఘోరముగాయున్నప్పుడు దేవుడు ఆ పట్టణమును రక్షించుటకు చేసిన క్రియలను వివరించుము.

యెహోవా వాక్కు యోనాకు ప్రత్యక్షమై  నీనెవె పట్టణస్థుల దోషము యెహోవా దృష్టికి ఘోరమాయెను  గనుక నీవు లేచి నీనెవె పట్టణమునకు పోయి దానికి దుర్గతి కలుగునని ప్రకటించుమనెను. అప్పుడు యోనా యెహోవా సన్నిధిలోనుండి తర్షీషుకు పోవలెనని యొప్పేకుపోయి, తర్షీషునకు పోవు ఒక ఓడను చూచి, ప్రయాణమునకు కేవు ఇచ్చి , యెహోవా సన్నిధిలో నిలువక తర్షీషునకు పోవుటకు ఓడ ఎక్కెను. యెహోవా సముద్రమీద పెద్ద గాలి పుట్టింపగా సముద్రమందు గొప్ప తుఫాను రేగి ఓడ బ్రద్దలైపోవు గతి వచ్చెను. అప్పుడు ఓడవారు భయపడి  చీట్లు వేసిరి..చీటి యోనా పేరుకు వచ్చెను. వెంటనే యోనాయొక్క ఆలోచననుబట్టి యోనాను ఎత్తి సముద్రములో పడవేసిరి. యోనాను మ్రింగు టకు ఒక గొప్ప మత్స్యమును యెహోవా నియమించియుండెను.ఆ మత్స్యము కడుపులో యోనా మూడు దినములు ఉండి, తన నేరమునకు పశ్చాత్తాపపడి యెహోవాకు మనవి చేసెను. యెహోవా మత్స్యమునకు ఆజ్ఞ ఇయ్యగా అది యోనాను నేలమీద కక్కెను.

అంతట రెండవమారు యెహోవా వాక్కు యోనాకు ప్రత్యక్షమై, నీవు లేచి నీనెవె పురమునకు వెళ్లి నేను నీకు తెలియజేయు సమాచారమును దానికి తెలియజేయుమనెను. యోనా లేచి నీనెవెకి వెళ్లి ఇక నలువది దినములకు నీనెవె పట్టణము నాశనమగునని ప్రసంగించెను. అప్పుడు నీనెవెలోని ప్రజలును, రాజును దేవునియందు విశ్వాసముంచి తమ్మును తగ్గించుకొనిరి. ఘనులేమి అల్పులేమి అందరు గోనె పట్ట కట్టుకొనిరి. ఆ సంగతి నీనెవె రాజునకు వినబడినప్పుడు, అతడును తన సింహాసనముమీదినుండి దిగి, తన రాజ

వస్త్రములు తీసివేసి గోనెపట్టకట్టుకొని బూడిదలో కూర్చుండెను. రాజును మంత్రులును నీనెవెలోయున్న మనుష్యులందరును ఏదియు పుచ్చుకొనకూడదు. పశువులుగాని, యెద్దులుగాని, గొర్రెలుగాని మేతమేయకూడదు, నీళ్లు త్రాగకూడదు. మనుష్యులందరు తమ దుర్మార్గతలను విడిచి, తాము చేయు బలాత్కారములను మానివేయవలెను.మనుష్యులేమి పశువులేమి సమస్తమును గోనెపట్టకట్టుకొనవలెను. జనులు మన:హపూర్వముగా దేవుని వేడుకొనవలెను. ఈ నీనెవెవారు తమ చెడు నడతలను మానుకొనగా, వారు చేయుచున్న క్రియలను దేవుడు చూచి, పశ్చాత్తాప్తుడైవారికి వేయుదునని మాట ఇచ్చిన కీడు చేయక మానెను. [యోనా. అధ్యా. 1-3]

ఈ విధముగా నూట ఇరువది వేలకంటె [లక్ష ఇరువదివేలు] ఎక్కువై కుడియెడమలు ఎరుగని జనమును బహు పశువులుగల నీనెవె పురము విషయములో విచారపడిన యెహోవా ఆ పట్టణమును రక్షించెను.

**VII** **<u>నీతిబోధ</u> :- మనము దేవుని చిత్తములోనుండి తొలగిపోయినయెడల, మనము, మనకును ఇతరులకును కలవరము కలిగించుదుము.**

- - - - -

Std - 8 పాఠము - 9

## అపో.. పౌలు యొక్క రెండవ సువార్త ప్రయాణము

**I** **<u>కంఠత వాక్యము</u> :**

**II కొరింథీయులకు 4 : 8 - 10 :-** ఎటుబోయినను శ్రమపడుచున్నను ఇరికింపబడువారము కాము, అపాయములోనున్నను కేవలము ఉపాయములేనివారము కాము.తరుమబడుచున్నను దిక్కులేని వారము కాము. పడద్రోయబడినను నశించువారము కాము

యేసుయొక్క జీవము మా శరీరమందు ప్రత్యక్షపరచబడుటకై యేసుయొక్క మరణానుభవమును మా శరీరమందు ఎల్లప్పుడును వహించుకొనిపోవుచున్నాము.

**II** <u>సందర్భములు వ్రాయుము : ఎవరు ? ఎప్పుడు ఎవరితో చెప్పిరి ?</u>

1. "నేను ప్రభువునందు విశ్వాసముగలదానినని మీరు ఎంచితే, నా యింటికి వచ్చి యుండుమని వేడుకొనెను" [అపో. 16:15]

   **ఎవరు** - తుయతైర పట్టణస్థురాలైన లూదియ **ఎవరితో** - పౌలు, సీలతో

**ఎప్పుడు :-** పౌలు, సీల తన రెండవ సువార్త ప్రయాణమందు ఫిలిప్పీ పట్టణములో బసచేసిరి. విశ్రాంతి దినమున గవిని దాటి నది తీరమున ప్రార్ధన జరుగు ననుకొని అక్కడకు వచ్చి కూర్చుండి, కూడి వచ్చిన స్త్రీలతో మాటలాడుచుండిరి. అప్పుడు లూదియ అను దైవభక్తిగల ఒక స్త్రీ వినుచుండెను. ఆమె ఊదా రంగు అమ్ము తురతైర పట్టనస్థురాలు. ప్రభువు ఆమె హృదయమును తెరచెను. ఆమెయు ఆమె ఇంటివారును బాప్తీస్మము పొందినప్పుడు ఆమె పౌలును సీలను చూచి ఈ విధముగా వేడుకొనెను.

2. "నీవు ఏ హానియు చేసికొనవద్దు. మేమందరము ఇక్కడనే ఉన్నాము." [అపో, 16:28]

**ఎవరు** - పౌలు **ఎవరితో** - చెరసాల నాయకునితో

**ఎప్పడు :-** పౌలు సీలయు ఫిలిప్పీ పట్టణము చెరసాలలో యున్నప్పుడు మధ్య రాత్రివేళ దేవునికి ప్రార్థించుచు కీర్తనలు పాడుచుండిరి. అప్పడు అకస్మాత్తుగా మహా భూకంపము కలిగి చెరసాల పునాదులు అధిరెను. వెంటనే తలుపులన్నియు తెరచుకొనెను. అందరి బంధకములు ఊడెను. చెరసాల నాయకుడు మేలుకొని, చెరసాల తలుపులన్నియు తెరచియుండుటచూచి, ఖయిదీలు పారిపోయిరనుకొని, కత్తిదూసి తన్నుతాను చంపుకొనబోయెను. అప్పడు పౌలు "నీవు ఏ హానియు చేసికొనవద్దు. మేమందరము ఇక్కడనే ఉన్నామని" బిగ్గరగా చెప్పెను.

3. "అయ్యలారా, రక్షణ పొందుటకు మేమేమి చేయవలెను." [అపో 16:30]

**ఎవరు** - చెరసాల నాయకుడు **ఎవరితో** - పౌలు, సీలతో

**ఎప్పుడు :-** పౌలు సీలయు ఫిలిప్పీ పట్టణము చెరసాలలో యున్నప్పుడు మధ్య రాత్రివేళ దేవునికి ప్రార్థించుచు కీర్తనలు పాడుచుండిరి. అప్పడు అకస్మాత్తుగా మహా భూకంపము కలిగి చెరసాల పునాదులు అధిరెను. వెంటనే తలుపులన్నియు తెరచుకొనెను. అందరి బంధకములు ఊడెను. చెరసాల నాయకుడు మేలుకొని, చెరసాల తలుపులన్నియు తెరచియుండుటచూచి, ఖయిదీలు పారిపోయిరనుకొని, కత్తిదూసి తన్నుతాను చంపుకొనబోయెను. అప్పడు పౌలు "నీవు ఏ హానియు చేసికొనవద్దు. మేమందరము ఇక్కడనే ఉన్నామని" బిగ్గరగా చెప్పెను. చెరసాల నాయకుడు దీపము తెమ్మని చెప్పి, లోపలికి వచ్చి వణకుచు, పౌలుకు సీలకు సాగిలపడి, వారిని వెలుపలికి తీసుకొనివచ్చి ఈ విధముగా అడిగెను.

4. "ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము, అప్పుడు నీవును నీ యింటి

వారును రక్షణ పొందుదురు" [అపో16:31]

**ఎవరు** - పౌలు **ఎవరితో** - సెరసాల నాయకునితో

**ఎప్పుడు :-** ఫిలిప్పీ పట్టణముయొక్క చెరసాలయందు యున్నప్పుడు మధ్య రాత్రివేళ దేవునికి ప్రార్థించుచు కీర్తనలు పాడుచుండిరి. అప్పడు అకస్మాత్తుగా మహా భూకంపము కలిగి చెరసాల పునాదులు అధిరెను. వెంటనే తలుపులన్నియు తెరచుకొనెను. అందరి బంధకములు ఊడెను. చెరసాల నాయకుడుమేలుకొని, చెరసాల తలుపులన్నియు తెరచియుండుటచూచి, ఖయిదీలు పారిపోయిరనుకొని, కత్తిదూసి తన్నుతాను చంపుకొనబోయెను. అప్పడు పౌలు "నీవు ఏ హానియు చేసికొనవద్దు. మేమందరము ఇక్కడనే ఉన్నామని" బిగ్గరగా చెప్పెను. చెరసాల నాయకుడు దీపము తెమ్మని చెప్పి, లోపలికి వచ్చి వణకుచు వెలుపలికి తీసుకొని వచ్చి "రక్షణ పొందుటకు నేనేమి చేయవలెను అని అడిగెను. అప్పుడు పౌలు ఈ విధముగా చెప్పెను.

5. "భూలోకమును తలక్రిందుగా చేసిన వీరు ఇక్కడికి కూడివచ్చి యున్నారు" [అపో.17:6]

**ఎవరు** - దెస్సలోనీక పట్టణమందున్న విశ్వసించని యూదులు **ఎవరితో** - దెస్సలోనీక పట్టపు అధికారులతో

**ఎప్పుడు :-** పౌలు, సీల తన రెండవ సువార్త ప్రయాణమందు దెస్సలోనీక పట్టణమునకు వచ్చినప్పుడు పౌలు యూదులయొక్క సమాజమందిరములో యేసుక్రీస్తుని గురించి ప్రసంగించెను. వారిలో భక్తిగల గ్రీసుదేశస్థులలో చాలామందియు ఘనతగల స్త్రీలలో అనేకులును. ఒప్పుకొని పౌలుతోను సీలతోను కలుసుకొనిరి. అయితే విశ్వసించని యూదులు మత్సరపడి, పనిబాటలులేక తిరుగు కొందరు దుష్టులను వెంటబెట్టుకొని అల్లరిచేయుచు, యాసోను యింటిమీద పడి పౌలును సీలను వెదకిరి. అయితే వారు కనబడనందున యాసోనును కొందరు సహోదరులను ఆ పట్టణపు అధికారుల యొద్దకు ఈడ్చుకొనిపోయి

వారియొద్ద ఈ విధముగా చెప్పిరి.

6 [a] "నీవు చేయుచున్న ఈ నూతన బోధ ఎట్టిదో మేము తెలుసుకొనవచ్చునా ?"

[b] "కొన్ని క్రొత్త సంగతులు మా చెవులకు వినిపించుచున్నావు గనుక వీటి భావమేమో మేము తెలుసుకొనగోరు చున్నాము" [అపో. 17:19,20]

**ఎవరు** - ఎపికూరీయులలోను స్తోయికులలోను ఉన్న కొందరు జ్ఞానులు

**ఎవరితో** - పౌలుతో

**ఎప్పుడు :-** పౌలు ఏథెన్సు పట్టణమునకు వచ్చినప్పుడు, విగ్రహములతో నిండియుండుట చూచినందున అతని ఆత్మ పరితాపము పట్టలేక పోయెను. సమాజ మందిరములో యూదులతోను భక్తిపరులైనవారితోను సంత వీదులలో తన్ను కలుసుకొనువారితోను తర్కించుచువచ్చెను. అప్పుడు ఎఫీకూరీయులలోను స్తోయికులలోను ఉన్న కొందరు జ్ఞానులు పౌలుతో వాధించిరి. ఈ వదరుబోతు చెప్పునది ఏమిటని కొందరు చెప్పుకొనిరి. పౌలు యేసును గూర్చియు పునరుత్థానమును గూర్చియు ప్రకటించెను. కొందరు వీడు అన్య

దేవతలలు ప్రకటించుచున్నాడని చెప్పుకొనిరి. అంతట పౌలును వెంటబెట్టుకొని పోయి అరేయొపగు సభయొద్దకు తీసుకొనిపోయి ఈ విధముగా చెప్పిరి.

7. [a] "మీరు సమస్త విషయములో అతి దేవతాభక్తిగలవారై యున్నట్టు నాకు కనబడుచున్నది." [అపో 17:23]

[b] "మీరు తెలియక దేనియందు భక్తిగవారైయున్నారో దానినే నేను మీకు ప్రచురపరచుచున్నాను."[అపో17:23]

[c] "ఆయన మనలో ఎవరికిని దూరముగా ఉండువాడు కాడు" [అపొ 17:27]

**ఎవరు** - పౌలు **ఎవరితో** - ఏథెన్సువారితో

**ఎప్పుడు :-** పౌలుయొక్క రెండవ సువార్త ప్రయాణమందు ఆయన ఏథెన్సు పట్టణమునకు వచ్చినప్పుడు ఆ పట్టణమందున్న ఎపికూరీయులతోను స్తోయికులతోను ఉన్న కొందరు జ్ఞానులు పౌలును అరెయొపతు అను సభ యొద్దకు తీసుకొనిపోయి నీవు చేయుచున్న ఈ నూతన బోధ ఎట్టిదో మేము తెలుసుకొనవచ్చునా ? కొన్ని క్రొత్త సంగతులు మా చెవులకు వినిపించుచున్నావు గనుక వీటి భావమేమో మేము తెలుసుకొనగోరు చున్నామనిరి. అప్పుడు పౌలు అరెయొపగు మధ్య నిలిచి పట్టణపు వారికి ఈ విధముగా చెప్పెను.

8. "మీ నాశనమునకు మీరే ఉత్తరవాదులు. నేను నిర్దోషిని. ఇక మీదట అన్యజనులయొద్దకు పోవుదును." [అపో 18:6]

**ఎవరు** - పౌలు **ఎవరితో** - కొరింథు పట్టణమందున్న యూదులతో

**ఎప్పుడు:-** పౌలు, తన రెండవ సువార్త ప్రయాణమందు ప్రతి విశ్రాంతి దినమున సమాజమందిరములో తర్కించుచు యూదులను గ్రీసుదేశస్థులను ఒప్పించుచుండెను. సీలయు తిమోతియు మాసిదోనియానుండి వచ్చినప్పుడు, పౌలు వాక్యము బోధించుటయందు అతురతగలవాడై యేసే క్రీస్తని యూదులకు దృడముగా సాక్ష్యమిచ్చు చుండెను. వారు ఎదురాడి దూషించినప్పుడు, పౌలు తన వస్త్రములను చింపు కొని వారిని చూచి ఈ మాటలు పలికెను.

9. [a] "నీవు భయపడక మాటలాడుము. మౌనముగా ఉండకుము" [అపో 18:9]

[b] "నేను నీకు తోడైయున్నాను. నీకు హాని చేయుటకు ఎవడును నీ మీదికి రాడు"

[c] "ఈ పట్టణములో నాకు బహు జనమున్నది " [అపో 18:10]

**ఎవరు** - ప్రభువు **ఎవరితో** - పౌలుతో

**ఎప్పుడు :-** పౌలు, తన రెండవ సువార్త ప్రయాణమందు ప్రతి విశ్రాంతి దినమున సమాజమందిరములో తర్కించుచు యూదులను గ్రీసుదేశస్థులను ఒప్పించెను. సమాజ మందిరపు అధికారియైన కిస్పు తన ఇంటివారందరితో కూడ ప్రభువునందువిశ్వాసముంచిరి. మరియు కొరింథీయులలో అనేకులు విని విశ్వసించి బాప్తీస్మము పొందిరి. రాత్రివేళ పౌలుకు దర్శనమందు యెహోవా ఈ మాటలను చెప్పెను.

10. "దేవుని చిత్తమైతే మీయొద్దకు తిరిగి వత్తును." [అపో 18:21]

**ఎవరు** - పౌలు **ఎవరితో** - యూదులతో

**ఎప్పడు :-** పౌలు, తన రెండవ సువార్త ప్రయాణమందు ఎఫేసుకు వచ్చినప్పుడు, ప్రిస్కిల్ల అకులను ఎఫేసులో విడిచిపెట్టి, తాను మాత్రము సమాజమందిరములో ప్రవేశించి యూదులతో తర్కించుచుండెను. వారింకను కొంత కాలముండుమని పౌలును వేడుకొనిరి. పౌలు ఒప్పక ఈ మాటలు చెప్పెను.

**III. ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము :**

1. బర్నబా మార్కును వెంటబెట్టుకొని పౌలు ఎచ్చటికి వెళ్లెను?

   కుప్రకు వెళ్లెను. [అపో 15:39]

2. పౌలు ఎవరిని ఏర్పరచుకొని సిరియ కిలికియకు వెళ్లెను ?

   పౌలు సీలని ఏర్పరచుకొని సిరియ కిలికియకు వెళ్లెను. [అపొ 15:41]

3. పౌలు తిమోతి అను శిష్యుని ఎచ్చట దర్శించెను ?

లుస్త్రలో దర్శించెను. [అపొ 16:1]

4. యూదులనుబట్టి ఎవరికి సున్నతి చేయించెను ?

యూదులనుబట్టి తిమోతికి సున్నతి చేయించెను. [అపొ 16:3]

5. పౌలును సీలను ఏ స్థలమందు వాక్యము చెప్పకూడదని పరిశుద్ధాత్మ ఆటంకపరచెను ?

ఆసియాలో వాక్యము చెప్పకూడదని పరిశుద్ధాత్మ పౌలును సీలను ఆటంకపరచెను. [అపొ 16:6]

6. పౌలును సీలను ఏ దేశమునకు పరిశుద్ధాత్మ వెళ్లనియ్యలేదు ?

బితూనీయకు వెళ్లుటకు పరిశుద్ధాత్మ వెళ్లనీయలేదు. [అపొ 16:8]

7. ఎవరు తనను పిలిచినట్లు దర్శనములో పౌలు చూచెను ?

మాసిదోనీయ దేశస్థుడొకడు తనను పిలిచినట్లు దర్శనములో పౌలు చూచెను [అపొ 16:9]

8. పౌలు ఏ ఊరులో ఉన్నప్పుడు, మాసిదోనీయ దేశస్థుడొకడు వచ్చి తన్ను పిలిచినట్లు దర్శనము చూచెను ?

త్రోయలో ఉన్నప్పుడు పౌలు దర్శనము చూచెను. [అపొ 16:9]

9. ఫిలిప్పీ పట్టణములో ఎవరి హృదయము యెహోవా తెరచెను ?

లూదియయొక్క హృదయము [అపొ 16:14]

10. పౌలు సీలను ఏ పట్టణముయొక్క చెరసాలలో వేయబడినప్పుడు భూకంపము కలిగెను ?

ఫిలిప్పీ పట్టణము చెరసాలలోయున్నప్పుడు భూకంపము కలిగెను. [అపొ 16:12,26]

11. విశ్వసించని యూదులు దెస్సలోనీకయలో ఎవరియింటిమీద పడిరి ?

యాసోను యింటిమీద పడిరి. [అపొ 17:5]

12. ఏ పట్టణస్థులు వాక్యమును ఆసక్తితో అంగీకరించిరి ? [లేక] ఏ పట్టణస్థులు ప్రతి దినము లేఖనములను

పరిశోధించుచు వచ్చిరి ? [లేక] దెస్సలోకయలో ఉన్నవారికంటె ఘనులైయుండినవారు ఎవరు ?

బెరయ పట్టణస్థులు [అపొ 17:11]

13. విగ్రహములతో నిండియున్న పట్టణమేది ?

ఏథెన్సు పట్టణము [అపొ 16:22]

14. ఏథెన్సు పట్టణములో ఎచ్చట పౌలు నిలిచి ప్రసంగించెను ?

అరేయొపగు మధ్య నిలిచి ప్రసంగించెను. [అపొ 17:22]

15. ఏథెన్సుయొక్క బలిపీఠముమీద ఏమని వ్రాయబడి యుండెను ?

తెలియబడని దేవునికి అని వ్రాయమడియుండెను. [అపొ 17:23]

16. ఏథెన్సు పట్టణములో పౌలుయొక్క ప్రసంగము విని విశ్వసించినవారు ఎవరు ?

అరెయొపగీతుడైన దియొనీసియు, దమరి అను ఒక స్త్రీయు విశ్వసించిరి. [అపొ 17:34]

17. యూదులందరు రోమాను విడిచి వెళ్లిపోవలెనని ఆజ్ఞ ఇచ్చినది ఎవరు ?

క్లౌదియ చక్రవర్తి [అపొ 18:2]

18. కొరింథు పట్టణములో పౌలు ఎవరియొద్ద కాపురముండెను ?

పొంతు వంశీయుడైన అకుల అతని భార్యయైన ప్రిస్కిల్లయొద్ద కాపురముండెను. [అపొ 18:3]

19. కొరింథు పట్టణములో పౌలు ఏ వృత్తి చేయుచుండెను ? అకుల ప్రిస్కిల్ల యొక్క వృత్తి ఏమి ?

పౌలు డేరాలు కుట్టు వృత్తి చేయుచుండెను. అకుల ప్రిస్కిల్ల వృత్తికి డేరాలు కుట్టువారు [అపొ 18:3]

20. కొరింథు పట్టణమందు ఎవరి ఇల్లు సమాజమంధిరమునకు ఆనుకొనియుండెను **?**

దేవునియందు భయభక్తులుగల యోస్తు ఇల్లు. [అపొ 18:7]

21. కొరింథులో తమ ఇంటివారందరితోకూడ ప్రభువు నందు విశ్వాసముంచిన సమాజమందిరపు అధికారి ఎవరు ?

సమాజమందిరపు అధికారియైన క్రిస్పు [అపొ 18:8]

22. గ్రీకువారందరు న్యాయపీఠము ఎదుట ఎవరిని కొట్టసాగిరి ?

సమాజమందిరపు అధికారియైన సోస్తెనేసును [అపొ 18:17]

23. పౌలు ఎచ్చటికి వచ్చినప్పుడు అకులను ప్రిస్కిల్లను అక్కడ విడిచి వెళ్లెను ?

ఎఫెసు పట్టణమునకు వచ్చినప్పుడు.

24. అపో. పౌలు తన రెండవ సువార్త ప్రయాణమును ఎచ్చట ఎవరితో ప్రారంభించెను ?

అపో. పౌలు తన రెండవ సువార్త ప్రయాణమును అంతియొకయనుండి సీలతో ప్రారంబించెను. [అపొ 15:35,40]

25. అపో. పౌలు తన రెండవ సువార్త ప్రయాణమును ఎప్పుడు ప్రారంభించెను ? ఎప్పుడు ముగించెను ?

అపొ.పౌలు క్రీ. శ. 49 వ. సంవత్సరమున తన రెండవ సువార్త ప్రయాణమును ప్రారంభించెను. క్రీ. శ. 54వ. సంవత్సరము ముగించెను.[సిలబస్]

**IV ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. పౌలు, బర్నబాయు అంతియొకయలో చేసిన సేవ ఏమి ?

పౌలు, బర్నబాయు అంతియొకయలో నిలిచి, ఇంక అనేకులతోకూడ ప్రభువు వాక్యమును బోధించుచు ప్రకటించిరి. [అపొ 15:35]

2. పౌలు లుస్త్రలో సంధించిన శిష్యుడు ఎవరు ? అతడు ఎటువంటివాడై యుండెను ?

పౌలు లుస్త్రలో తిమోతీ అను ఒక శిష్యుని సంధించెను. అతడు లుస్త్రలోను ఈకొనియలోను ఉన్న సహోదరుల వలన మంచిపేరు పొందినవాడు. [అపొ 16:1,2]

3. పౌలు ఎందుకు తిమోతికి సున్నతి చేయించెను ?

పౌలు తిమోతిని తనతో కూడ బయలుదేరి రావలెనని కోరి, అతని తండ్రి గ్రీసుదేశస్థుడని ఆ ప్రదేశములోని యూదులందరికి తెలియును గనుక వారిని బట్టి అతనికి సున్నతి చేయించెను. [అపొ 16:3]

4. పౌలు రెండవ సువార్త ప్రయాణము చేయునప్పుడు సంఘములు విశ్వాసమందు స్థిరపడి అనుదినము విస్తరించుటకు గల కారణమేమి ?

పౌలును సీలయు ఆ యా పట్టణముల ద్వారా వెళ్లుచు, యెరుషలేములోనున్న అపోస్తులులును పెద్దలును నిర్ణయించిన విధులను గైకొనుటకు వాటిని వారికి అప్పగించిరి. గనుక సంఘములు విశ్వాసమందు స్థిరపడి అనుదినము లెక్కకు విస్తరించుచుండెను. [అపొ 16:4,5]

5. పౌలును సీలను ఏ స్థలమందు వాక్యము చెప్పకూడదని పరిశుద్ధాత్మ ఆటంకపరచెను ?

ఆసియాలో వాక్యము చెప్పకూడదని పరిశుద్ధాత్మ పౌలును సీలను ఆటంకపరచెను. [అపొ 16:6]

6. పౌలు త్రోయ పట్టణములో నుండగా చూచిన దర్శనమేమి ?

పౌలు త్రోయ పట్టణములో నుండగా దర్శనమందు మాసిదోనీయ దేశస్థుడొకడు నిలిచి, నీవు మాసిదోనీయకు వచ్చి మాకు సహాయము చేయుమని తనను వేడుకొనుచున్నట్టు రాత్రివేళ పౌలుకు దర్శనము కలిగెను.

7. ఫిలిప్పీ పట్టణములో లూదియ ఏ విధముగా యెహోవాయందు విశ్వాసముగలదాయెను ?

ఫిలిప్పీ పట్టణములో బసచేసిరి. విశ్రాంతి దినమున గవిని దాటి నది తీరమున ప్రార్థన జరుగుననుకొని అక్కడకు వచ్చి కూర్చుండి, కూడి వచ్చిన స్త్రీలతో మాటలాడుచుండిరి. అప్పుడు లూదియ అను దైవభక్తిగల ఒక స్త్రీ వినుచుండెను. ఆమె ఊదా రంగు అమ్ము తురతైర పట్టనస్థురాలు. ప్రభువు ఆమె హృదయమును తెరచెను. ఆమెయు ఆమె ఇంటివారును బాప్తీస్మము పొందిరి. ఈ విధముగా ఆమె ప్రభువునందు విశ్వాసముంచెను. [అపొ. 16:13-15]

8. ఫిలిప్పీ పట్టణములో పౌలును సీలని చెరసాలలో వేయుటకు గల కారణమేమి ?

ఫిలిప్పీ పట్టణములో సోదెచెప్పు దయ్యము పట్టినదైన ఒక చిన్నది తన యజమానులకు బహు లాభము సంపాధించుచుండెను. పౌలు ఆజ్ఞ ఇయ్యగా వెంటనే ఆ దయ్యము ఆమెను వదలి పోయెను. ఆమె యజమానులు తమ లాభసాధము పోయెనని చూచి, పౌలును సీలను పట్టుకొని గ్రామపు చావడిలోనికి అధికారులయొద్దకు ఈడ్చుకొని పోయిరి. జనులుకూడ వారికి విరోధముగా లేచిరి. అధికారులు వారిని కొట్టి వారి వస్త్రములను చింపి చెరసాలలో వేయుమని ఆజ్ఞాపించిరి. [అపొ 16:16-23]

9. మధ్య రాత్రివేళ పౌలును సీలయు ప్రార్థించి కీర్తనలు పాడినప్పుడు ఏమి సంభవించెను ?

ఫిలిప్పీ పట్టణములో చెరసాలలో పౌలును సీలయు మధ్య రాత్రివేళ దేవునికి ప్రార్థించుచు కీర్తనలు పాడుచుండిరి. అప్పడు అకస్మాత్తుగా మహా భూకంపము కలిగి చెరసాల పునాదులు అధిరెను. వెంటనే తలుపులన్నియు తెరచుకొనెను. అందరి బంధకములు ఊడెను. [అపొ 16:25,26]

10. దెస్సలోనీకలో ఉన్నవారికంటె బెరయ పట్టణస్థులు ఘనులై యుండుటకు కారణమేమి ?

బెరయ పట్టణస్థులు ఆసక్తితో దేవుని వాక్యమును అంగీకరిచి, పౌలును సీలయు చెప్పిన సంగతులు ఆలాగున్నవో లేవో అని ప్రతిదినము లేఖనములను పరిశోధించుచు

వచ్చిరి. అందున దెస్సలోనీకలో ఉన్నవారికంటె బెరయలో ఉన్నవారు ఘనులైయుండిరి. [అపొ. 17:11]

11. ఏథెన్సు పట్టణము విగ్రహములతో నిండియుండుట చూచిన పౌలు ఏమి చేసెను ? ఎవరెవరితో తర్కించుచువచ్చెను ?

ఏథెన్సు పట్టణము విగ్రహములతో నిండియుండుట చూచిన పౌలు తన ఆత్మ పరితాపము పట్టలేకపోయెను. కాబట్టి సమాజమందిరములలో యూదులతోను భక్తి పరులైనవారితోను ప్రతిదినము సంతవీదిలోతన్ను కలుసుకొనువారితోను తర్కించుచు వచ్చెను. [అపొ 17:16,17]

12. ఏథెన్సు పట్టణములో పౌలుతో వాధించినవారు ఎవరు ?

ఎపీకూరీయులలోను, స్తోయికులలోను ఉన్న కొందరు జ్ఞానులు ఏథెన్సు పట్టణములో పౌలుతో వాధించిరి.

13. ఏథెన్సు పట్టణస్థులు తమ కాలమును ఏ విధముగా గడుపుచుండిరి ?

ఏథెన్సు పట్టణస్థులు ఏదోయొక క్రొత్త సంగతి చెప్పుటయందును, వినుటయందును మాత్రమే తమ కాలము గడుపుచుండిరి. [అపొ 17:21]

14. కొరింథు పట్టణమందు ప్రభువు దర్శనమందు పౌలుకు ఏమని చెప్పెను ?

రాత్రివేళ పౌలుకు దర్శనమందు, నీవు భయపడక మాటలాడుము. మౌనముగా ఉండకుము. నేను నీకు తోడైయున్నాను. నీకు హాని చేయుటకు ఎవడును నీ మీదికి రాడు. ఈ పట్టణములో నాకు బహు జనమున్నదని పౌలుతో చెప్పెను.[అపో 18:9,10]

## V <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :

1. ఫిలిప్పీ పట్టణములో పౌలు సీలయు చేసిన సేవను గురించి వ్రాయుము.

ఫిలిప్పీ మాసిదోనీయలోని ఒక పట్టణము. పౌలును సీలను పట్టణమునకు వెలుపట నది తీరమునందు ప్రార్థించుటకు వెళ్లిరి. అచ్చట తురతైర పట్టణస్థురాలైన లూదియ ఊదా రంగు అమ్ముకొను స్త్రీ విశ్వసించి బాప్తీస్మము పొందెను.

ఫిలిప్పీ పట్టణములో సోదెచెప్పు దయ్యము పట్టిన ఒక చిన్నదానియొక్క దయ్యమును వెళ్లగొట్టిరి. ఆమె యొక్క యజమానులకు బహు లాభసాధనము పోయెనని పౌలును సీలను గ్రామపు చావడిలోనికి ఈడ్చుకొనిపోయిరి. వారిద్దరిని కొట్టి చెరసాలలో బంధించిరి. మధ్య రాత్రివేళ దేవునికి ప్రార్థించుచు కీర్తనలు పాడుచుండిరి. అప్పుడు అకస్మా

త్తుగా మహా భూకంపము కలిగి చెరసాల పునాదులు అధిరెను. వెంటనే తలుపులన్నియు తెరచుకొనెను. అందరి బంధకములు ఊడెను. చెరసాల నాయకుడును అతని యింటి వారును రక్షించబడి బాప్తీస్మము పొందిరి. ప్రభువు పౌలును సీలను అద్భుతముగా విడిపించెను. [అపొ 16:12-40]

2. పౌలు సీల ఏథెన్సు పట్టణములో చేసిన సేవ ఏమి ?

ఏథెన్సు పట్టణము విగ్రహములతో నిండియుండుట చూచిన పౌలు తన ఆత్మ పరితాపము పట్టలేకపోయెను. కాబట్టి సమాజమందిరములలో యూదులతోను భక్తి పరులైనవారితోను ప్రతిదినము సంతవీదిలో తన్ను కలుసుకొనువారితోను తర్కించుచు వచ్చెను. పౌలు అరెయొపగు సభయొద్దకుపోయి ప్రసంగించెను. ఎపీకూరీయులలోను, స్తోయికులలోను ఉన్న కొందరు జ్ఞానులు ఏథెన్సు పట్టణములో పౌలుతో వాధించిరి. యేసును గూర్చియు పునరుత్థానమును గూర్చియు ప్రకటించెను. వీరు అన్యదేవతలను ప్రచురించుచున్నాడని చెప్పుకొనిరి. కొందరు వాక్యమును అంగీకరించి విశ్వసించిరి. [అపొ 17:16-34]

3. కొరింధు పట్టణమందు పౌలు సీలయు చేసిన సేవను గూర్చి వ్రాయుము ?

కొరింధు పట్టణము రోమా సామ్రాజ్యములో ముఖ్యమైన ఒక పట్టణము. పౌలు వృత్తియందు డేరాలు కుట్టువాడు గనుక అకుల ప్రిస్కిల్లతో చేరి వృత్తిచేయుచుండెను. అతడు ప్రత విశ్రాంతి దినమున సమాజమంధిరములో తర్కించుచు యూదులను గ్రీసుదేశస్థులను ఒప్పించుచుండెను. కొందరు యూదులు ఎదురాడి దూషించినప్పుడు అచ్చటనుండి వెళ్లి సమాజ మందిరమును ఆనుకొనియున్న యూస్తు యింటికి వచ్చెను. ఆ సమాజమందిరపు అధికారియైన క్రిస్పు తన యింటివారందరితోకూడ ప్రభువునందు విశ్వాసముంచెను. మరియు కొరింధీయులలో అనేకులు విని విశ్వసించి బాప్తీస్మము పొందిరి.

రాత్రివేళ పౌలుకు దర్శనమందు, నీవు భయపడక మాటలాడుము. మౌనముగా ఉండకుము. నేను నీకు తోడైయున్నాను. నీకు హాని చేయుటకు ఎవడును నీ మీదికి రాడు. ఈ పట్టణములో నాకు బహు జనమున్నదని పౌలుతో చెప్పెను. అతడు వారి మధ్య దేవుని వాక్యము బోధించుచు ఒక సంవత్సరము ఆరు నెలలు అక్కడ నివసించెను. కొంతమంది యూదులు గల్లియోను అను అధిపతి యెదుట పౌలు మీద నేరము మోపిరి. అతడైతే మీ ధర్మశాస్త్రమును గూర్చిన వాదమైతే మీరే దానిని చూచుకొనుడని చెప్పి వారి తోలివేసెను. [అపొ 18:1-17]

**VI** <u>వివరించి వ్రాయుము</u> :

1. పౌలు, సీల తమ రెండవ సువార్త ప్రయాణమును ఎప్పుడు ? ఎచ్చట ప్రారంభించిరి ? ఎప్పుడు? ఎచ్చట ముగించిరి? పౌలు యొక్క రెండవ సువార్త ప్రయాణముయొక్క ఉద్ధేశమేమి ? వారు ఏఏ పట్టణములకు వెళ్లిరి ? వరుస క్రమముగా వ్రాయుము. పౌలును సీలను ఫిలిప్పీ పట్టణమందు చెరసాలలో వేయుటకు గల కారణమేమి ? చెరసాలలో ఉన్నప్పుడు జరిగిన సంభవమేమి ? చెరసాల నాయకుడు ఏ విధముగా తన యింటివారితోకూడ బాప్తీస్మము పొందెనో వివరించుము.

1. పౌలు, సీలయు క్రీ. శ. 49 వ. సంవత్సరమున తన రెండవ సువార్త ప్రయాణమును ప్రారంభించెను. క్రీ. శ. 54వ. సంవత్సరము ముగించెను.[సిలబస్]

2. **ఉద్ధేశము :-** పౌలు బర్నబాతో మనము [మొదటి ప్రయాణమందు] ప్రభువుయొక్క వాక్యము ప్రకటింపబడిన సకల పట్టణములోనున్న సహోదరులు ఎలాగున్నారని చూచుటకు ఇదియే రెండవ సువార్త ప్రయాణము యొక్క ఉద్ధేశమైయున్నది. [అపొ 15:36]

3. క్రింద ఇవ్వబడిన పట్టణములకు వారు రెండవ సువార్త ప్రయాణముగా వెళ్లిరి :-

| | | |
|---|---|---|
| 1. అంతియొకయ | 5. ముసియ | 9. బెరయ |
| 2. సిరియ, కిలికియ | 6. త్రోయ | 10. ఏథెన్సు |
| 3. దెర్బె, లుస్త్ర . | 7. ఫిలిప్పీ | 11. కొరింథు |
| 4. ప్రుగియ, గలతీయ | 8. దెస్సలోనీక | 12. ఎఫేసు |

4. **పౌలును సీలను చెరసాలలో వేయుటకు కారణము :-** ఫిలిప్పీ పట్టణములో సోదెచెప్పు దయ్యము పట్టిన ఒక చిన్నదానియొక్క దయ్యమును వెళ్లగొట్టిరి. ఆమె యొక్క యజమానులకు బహు లాభసాధనము పోయెనని పౌలును సీలను గ్రామపు చావడిలోనికి ఈడ్చుకొనిపోయిరి. వారిద్దరిని కొట్టి చెరసాలలో బంధించిరి. చెరసాలలో బద్రముగా కనిపెట్ట వలెనని చెరసాల నాయకునికి ఆజ్ఞాపించిరి. వారిని లోపలి చెరసాలలోనికి త్రోసి,వారి కాళ్లకు బొండవేసి బిగించిరి. [అపొ 16:18-24]

5. **చెరసాల నాయకుడు రక్షించబడిన విధము :-** మధ్య రాత్రివేళ పౌలును సీలయు దేవునికి ప్రార్ధించుచు కీర్తనలు పాడుచుండిరి. అప్పడు అకస్మాత్తుగా మహా భూకం పము కలిగి చెరసాల పునాదులు అధిరెను. వెంటనే తలుపులన్నియు తెరచుకొనెను. అందరి

బంధకములు ఊడెను. చెరసాల నాయకుడు మేలుకొని, చెరసాల తలుపులన్నియు తెరచి యుండుటచూచి, ఖయిదీలు పారిపోయిరనుకొని, కత్తిదూసి తన్నుతాను చంపుకొనబోయెను. అప్పుడు పౌలు "నీవు ఏ హానియు చేసికొనవద్దు. మేమందరము ఇక్కడనే ఉన్నామని" బిగ్గరగా చెప్పెను. చెరసాల నాయకుడు దీపము తెమ్మని చెప్పి, లోపలికి వచ్చి వణకుచు వెలుపలికి తీసుకొని వచ్చి అయ్యలారా "రక్షణ పొందుటకు నేనేమి చేయవలెను అని అడిగెను.

అందుకు వారు ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము అప్పుడు నీవును నీ యింటివారును రక్షణపొందుదురని చెప్పి, అటని యింటనున్న వారందరికిని దేవుని వాక్యము బోధించిరి. రాత్రి ఆ గడియలోనే అతడు వారిని తీసుకొనివచ్చి వారి గాయములు కడిగెను. అతడు అతని యింటివారందరును బాప్తీస్మముపొందిరి. [అపొ 16:25-33]

2. అపో. పౌలుయొక్క రెండవ సువార్త ప్రయాణమందు దేవునియొక్క క్రియయు, ఆత్మయొక్క నడిపింపు ఏ స్థలమందు చూచుచున్నామో ఉదాహరణముతో వ్రాయుము.

పౌలు సీలయు సహోదరులవలన దేవుని కృపకు అప్పగించి బయలుదేరినప్పుడు దేవునియొక్కక్రియలు ఆత్మయొక్క నడిపింపు పలు సందర్భములలో బయల్పరచబడెను :-

1. లుస్త్రలో మంచిపేరు పొందినవాడును మరియు సేవయందు పౌలుకు మిక్కిలి సహాయముగా నున్నవాడైన తిమోతి అను శిష్యుని దేవుడు పౌలుకు ఇచ్చెను. [అపొ 16:1,3]

2. ఆసియాలో వాక్యము చెప్పకూడదని పరిశుద్ధాత్మ ద్వారా ఆటంకపరచబడెను. [అపొ 16:6]

3. బితూనియకు వెళ్లుటకు ప్రయత్నము చేసిరిగాని పరిశుద్ధాత్మ వెళ్లనీయలేదు. [అపొ 16:7,8]

4. ఒక దర్శనములో మాసిదోనియ దేశస్థుడొకడు మాసిదొనియకు పౌలును పిలిచెను. అందును బట్టి సువార్తను ప్రకటించుటకు దేవుడు తమను పిలిచెనని నిశ్చయించు కొని వెంటనే బయలు దేరిరి. [అపొ16:9,10]

5. పౌలు చెప్పు మాటలను శ్రద్ధగా వినుటకు దేవుడు ఫిలిప్పీ పట్టణముయొక్క నది తీరమున లూదియయొక్క హృదయమును తెరచెను. ఆమెయు ఆమె యింటివారును బాప్తీస్మము పొందిరి. [అపొ 16:14,15]

6. దయ్యము పట్టినదైన సోదెచెప్పు చిన్నదానిలోనున్న దయ్యమును వెళ్ళ గొట్టిరి [అపొ 16:18]

7. ఫిలిప్పీ చెరసాలలో మధ్య రాత్రియందు పౌలు సీల ప్రార్ధన చేయుచొ కీర్తనలు పాడుచున్నప్పుడు గొప్ప భూకంపము కలిగెను. తలుపులు తెఱవబడెను. బంధకములు ఊడెను. [అపొ 16:25,26]

8. చెరసాల నాయకుడు ఆ రాత్రియందు దేవుని వాక్యమునకు లోబడి, రక్షించబడి, తన యింటివారందరు బాప్తీస్మము పొందిరి.

9. పౌలు అరెయొపగు మధ్య నిలిచి ప్రసంగించినప్పుడు అరెయొపగీతుడైన దియోనూనియ, దమరి అను ఒక స్త్రీయు, వీరితోకూడ మరి కొందరు విశ్వసించిరి. [అపొ 17:22,34]

10. సమాజమందిరపు అధికారియైన కిస్పు అతని యింటివారు, కొరింధులో అనేకులు విశ్వసించి బాప్తీస్మము పొందిరి. [అపొ 17:8]

11. పౌలు కొరిందు పట్టణములో యున్నప్పుడు ప్రభువు రాత్రివేళ దర్శనమందు నీవు భయపడక మాటలాడుము. మౌనముగా ఉండకుము.నేను నీకు తోడైయున్నాను. నీకు హాని చేయుటకు ఎవడును నీ మీదికి రాడు. ఈ పట్టణములో నాకు బహు జనమున్నదని పౌలుతో చెప్పెను. [అపొ 18:9,10]

ఈ విధముగా పౌలుయొక్క రెండవ సువార్త ప్రయాణమందు దేవునియొక్క క్రియలు, పరిశుద్ధాత్మ నడిపింపును పలు సందర్బములలో మనము చూచుచున్నాము.

VII <u>నీతిబోధ :-</u> **దేవుని ఆత్మ నిర్ణయించిన కొన్ని స్థలములకు వెళ్లవలెనని చెప్పినను, లేక ఆటంకపరచినను అపొస్తలులు సంపూర్ణముగా పరిశుద్ధాత్మ యొక్క నడిపింపుమీద ఆధారపడి యుండిరి. మనము కూడ మన అనుదిన జీవితములో అన్ని కార్యములలోను పరిశుద్ధాత్మకు మనస్పూర్తిగా విధేయులగుటకు సిద్ధముగా యుండవలెను.**

- - - - - -

Std - 8 పాఠము - 10

## మారు మనస్సు పొందుట [తిరిగి జన్మించు అనుభవము]

I <u>**కంఠత వాక్యము :**</u>

**రోమా 6:23 :-** ఏలయనగా పాపము వలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్యజీవము.

**రోమా 10:9,10 :-** అదేమనగా. యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు. ఏలయనగా, నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును. రక్షణకలుగు నట్లు నోటితో ఒప్పుకొనును.

**II సందర్భములు : ఎవరు ? ఎవరితో ఎప్పుడు చెప్పిరి ?**

1. "సహోదరులారా మేమేమి చేయవలెను ?" [అపొ 2:37]

**ఎవరు** - యెరుషలేములో సమకూడిన ఇశ్రాయేలీయులు **ఎవరితో** - పేతురును ఇతర అపోస్తులులను చూచి అడిగిరి.

**ఎప్పుడు :-** పెంతెకొస్తు దినమందు సకల దేశములనుండి వచ్చిన భక్తిగల యూదులు యెరుషలేములో కూడియుండిరి. యెరుషలేములో కూడిన శిష్యులు పరిశుద్ధాత్మ చేత నింపబడి పలు భాషలతో మాటలాడుట వినినప్పుడు వీరు క్రొత్త మద్యముతో నిండియున్నారని అపహాస్యము చేసిరి. అప్పుడు అపోస్తులుడైన పేతురు లేచి ప్రసంగించెను. ఈ మాటలు వినిన జనులు హృదయములో నొచ్చుకొని పేతురును ఇతర అపోస్తులులును చూచి ఈ విధముగా అడిగిరి.

2. "మీలో ప్రతివాడును తన సహోదరుని హృదయపూర్వకముగా క్షమింపనియెడల నా పరలోకపు తండ్రియు ఆ ప్రకారమే మీయెడల చేయును" [మత్తయి 18:35]

**ఎవరు** - యేసు **ఎవరితో** - పేతురుతో

**ఎప్పుడు :-** పేతురు యేసుయొద్దకు వచ్చి ప్రభువా, నా సహోదరులు నా యెడల తప్పిదము చేసిన యెడల నేనెన్నిమారులు అతనిని క్షమింపవలెను ? ఏడు మారుల మట్టుకా అని అడిగెను. అందుకు యేసు ఒక ఉపమానమును చెప్పి ఈ మాటలను పేతురుతో చెప్పెను.

3. "నేనెవని యొద్దనైనను అన్యాయముగా దేనినైనను తీసుకొనినయెడల అతనికి నాలుగంతలు మరల చెల్లింతును". [లూకా 19:8]

**ఎవరు** - జక్కయ్య అను సుంకపు గుత్తదారుడు **ఎవరితో** - యేసుతో

**ఎప్పుడు** :- యేసు యెరికో పట్టణములో ప్రవేశించి పోవుచుండగా జక్కయ్య అను ఒక సుంకరి, యేసు ఎవరోయని చూడగోరి ఒక మేడిచెట్టు ఎక్కెను. యేసు ఆ

చోటికివచ్చినప్పుడు కన్నులెత్తి చూచి, జగ్గయ్యా త్వరగా దిగుము. నేడు నేను నీయింట నుండవలసియున్న దనెను. అతడు దిగి సంతోషముతో తన యింటికి పిలుసుకొనిపోయెను. ఇతర మనుష్యులు సణుగుకొనినప్పుడు జగ్గయ్య నిలువబడి ప్రభువును చూచి ఈ విధముగా చెప్పెను.

III **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u>** :

1. రక్షణయొక్క మొదటి మెట్టు ఏమి ?

   మారుమనస్సు పొందుట. [సిలబస్]

2. పాప స్వభావమనగా ఏమి ?

   పాప స్వభావమనగా పుట్టుకతోనే ఒకనియొద్దనుండు స్వభావమే పాపస్వభావము.[కీర్త 51:5;ఎఫేసీ2:3]

3. పాప క్రియలు అనగా ఏమి ?

   క్రియలమూలముగా వేయు పాపములే పాప క్రియలనబడుచున్నది.[కొలొ 1:21l గలతీ 5:19-21]

4. మారుమనస్సు యొక్క అనుభవమునకు నడిపించు యేడు మెట్లలో మొదటి మెట్టు ఏది ?

   పాపముయొక్క గ్రహింపు [సిలబస్]

5. పశ్చాత్తపము అనగా ఏమి ?

   ఒకనియందు కలుగు పాపపు గ్రహింపు అతడు తాను చేసిన దానిని బట్టి మిగుల దు:ఖము పుట్టించును. పాపియైన మనుష్యుడు దేవుని కనికరమును క్షమాపనమును వెదకుచు ఆయన యొద్దకు తిరుగుచున్నాడు. దీనినే పశ్చాత్తాపమనబడును. [II కొరింధీ 7:10,11]

6. మరల ఇచ్చు ప్రమాణమునుగైకొనిది ఎవరు ? ఎప్పుడు ?

   జగ్గయ్య అను సుంకరి. రక్షించబడునప్పుడు మరల ఇచ్చు ప్రమాణమును గైకొనెను. [లూకా19:8]

7. మనము ఎప్పుడు దేవునితో సమాదానపడగలము ?

   మన పాపములను నిజమైన పశ్చాత్తాపముతో ఒప్పుకొనుట వలన దేవునియొద్ద క్షమాపణపొంది, దేవునితో సమాదానపడగలము. [సిలబస్]

8. నీతిమంతులుగా తీర్చబడుట అనగా ఏమి ?

నీతిమంతులుగా తీర్చబడుట అనునది మనము ఏ పాపమును ఎప్పుడును చేయనివానివలె యెంచబడుటయగును. [రోమా 3:24]

9. పరిశుద్ధపరచబడుట అనునది దేనిని చూపుచున్నది ?

పరిశుద్ధపరచబడుట అనునది మనము దేవుని కొరకు సంపూర్ణముగా ప్రత్యేకింప బడుటను చూపుచున్నది. [సిలబస్]

10. మన అపరాధముల నిమిత్తము అప్పగింపబడినది ఎవరు ? మనము నీతిమంతులుగా తీర్చబడుటకై లేపబడినది ఎవరు ?

ప్రభువైన యేసుక్రీస్తు. [రోమా 3:24]

11. మనము ఎప్పుడు పాపములోనుండియు పాపులలోనుండియు ప్రత్యేకింపబడుచున్నాము ?

మనము రక్షణపొందునప్పుడు పాపములోనుండియు పాపులలోనుండియు ప్రత్యేకింపబడుచున్నాము.

12. ఇశ్రాయేలీయులు ఎప్పుడు దేవునికొరకు సంపూర్ణముగా ప్రత్యేకింపబడిరి ?

ఇశ్రాయేలీయులు పస్కా గొర్రెపిల్ల యుక్క రక్తమువలన విమోచింపబడిన ఆ దినమున ఐగుప్తులోనుండియు ఐగుప్తు దాసత్వములోనుండియు విడిపించబడి దేవునికొరకు సంపూర్ణముగా ప్రత్యేకింపబడిరి.

13. మనము ఎప్పుడు దేవుని జనులమగుచున్నాము ?

ప్రభువైన యేసు రక్తమువలన విమోచింపబడిన మనము పాప క్రియలలోనుండియు పాపులలోనుండియు ప్రత్యేకింపబడి దేవుని మగుచున్నాము. [సిలబస్]

14. పరిశుద్ధపరచబడుట అను క్రియ మనలో ఎప్పుడు ప్రారంభమగుచున్నది ?

రక్షణ పొందిన మనము ప్రత్యేకింపబడిన అనుభవముద్వారా పరిశుద్ధపరచబడు క్రియ మనయందు ప్రారంభమగుచున్నది. [సిలబస్]

**IV <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u> :**

1. పాప క్షమాపణయైన రక్షణకు ఉపయోగింపబడు పలు విధములైన పథములు ఏవి ?

మారుమనస్సు పొందుట, క్రొత్తగా జన్మించుట, తిరిగి జన్మించు రక్షణ అను పదము లన్నియు పాపములు క్షమింపభడు రక్షణను గుర్తించు పలు విధములైన పదములై యున్నవి. [సిలబస్]

2. ఈ లోకములో జన్మించు ప్రతి మనుష్యుడును దేవుని యెదుట ఎటువంటి వాడుగా యున్నాడు ? మనుష్యుని బట్టి దేవుని చిత్తమేమి ?

ఈ లోకములో జన్మించు ప్రతి మనుష్యుడును దేవుని యెదుట ఒక పాపిగానే యున్నాడు [రోమా 3:23]. మనుష్యుడు పాపిగానే తన జీవితమును కొనసాగింపవెననునది దేవుని చిత్తము కాదు. మనుష్యులందరు రక్షణ పొంది, సత్యమును గూర్చిన అనుభవ జ్ఞానముగలవారై యుండవలెనని దేవుడు యిచ్ఛయించుచున్నాడు. [I తిమోతి 2:4]

V **<u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము :</u>**

1. మనుష్యుడు ఏ రెండు విధములలో పాపిగాయున్నాడు ? వాటిలోనుండి అతడు ఏ విధముగా విడుదల పొందగలడు ?

[a] **పాప స్వభావము** :- ఇది పుట్టినప్పుడే ఒకనిలోయుండు స్వభావము. [కీర్త 51:5]

[b] **పాప క్రియలు** :- ఒకడు క్రియలవలన చేయు పాపము ద్వారా పాపియగుచున్నాడు. [కొలొస్స1:21; గలతీ 5:19,21] అతడు దేవుని వాక్యము వలన మరల జన్మించి. పాప క్రియలలోనుండి విడుదల పొందవలెను.

2. ఒప్పుకొనుట అనగా ఏమి ?

**ఒప్పుకొనుట :-** [సామెతలు 28:13; I యోహాను 1:9]

మనము మన ప్రభువైన యేసుక్రీస్తును సొంత రక్షకునిగా అంగీకరించి మన నోటితో ఆయనను ఒప్పుకొనవలెను [రోమా 10:9,10]. గతించిన కాలములో మనము చేసిన పాపములను యధార్థమైన పశ్చాత్తాపముతో ఒప్పుకొని విడిచిపెట్టవలెను. అప్పుడు మన పాపములు క్షమింపబడును. యేసు ప్రభువు యొక్క రక్తము మన పాపములను క్షమించి మనలను కడిగి పవిత్రపరచును.

3. సంక్షిప్త వివరముగా వ్రాయుము. **పాపగ్రహింపు; మరల చెల్లించుట.**

**పాపగ్రహింపు :-** ఇది మారుమనస్సు పొందు అనుభవమునకు నడిపించు మెట్లలో మొదటి మెట్టు అగును. పెంతెకొస్తు దినమున జనులు పేతురుయొక్క ప్రసంగమును వినినప్పుడు హృదయములో నొచ్చుకొని, పేతురును కడమ అపొస్తులులను చూచి " సహోదరులారా రక్షింపబడుటకు మేమేమి చేతుమని అడిగిరి". వారి హృదయములో ఏర్పడిన పాప గ్రహింపే ఆ విధముగా అడుగుటకు వారిని పురికొల్పెను. [అపొ 2:37]

**మరల చెల్లించుట :-** ఇది మారుమనస్సు పొందు అనుభవమునకు నడిపించు మెట్లలో నాలుగవ మెట్టు.[యెహె 33:15]. మనము అన్యాయముగా ఎవరియొద్దనైనను దేనినైనను తీసుకొనినయెడల, వారియొద్ద ఊరక క్షమాపణ మాత్రము అడిగితే చాలదు. ఆ వస్తువులను వారికి తిరిగి ఇవ్వవలెను. ఎందుకనగా, అది దేవుని ఆజ్ఞయైయున్నది [నిర్గమ 20:17]. జగ్గయ్య రక్షింపబడినప్పుడు అతడు అన్యాయముగా తీసుకొనిన వాటిని మరల చెల్లొంచెనని మనము చూచుచున్నాము. [లూకా 19:8]

4. సంక్షిప్త వివరముగా వ్రాయుము : **సమాదానపడుట. నీతిమంతులుగా తీర్చబడుట.**

**సమాదానపడుట :-** [మత్త 5:23,24; 18:35] మనము మన పాపములను ఒప్పుకొనుట మూలముగా దేవుని యొద్దనుండి క్షమాపణపొంది, ఆయనతో సమాదానపడు చున్నాము. మనము మనుష్యులయొద్దనుండియు క్షమాపణ పొంది, వారితో సమాదాన పడవలెను. ఇతరులుచేయు తప్పిదములను మనము క్షమించవలెను.

**నీతిమంతులుగా తీర్చబడుట** :- [రోమా 3:24; 4:24,25; 5:1,19]

నీతిమంతులుగా తీర్చబడుట అనునది మనము ఏ పాపమును ఎన్నడును చేయలేనివానివలె యెంచబడుటయగును. క్రీస్తు మన అపరాధముల నిమిత్తము అప్పగింపబడి, మనము నీతిమంతులుగా తీర్చబడుటకై లేపబడెను. ప్రభువైన యేసును మృతులలోనుండి లేపినవానియందు విశ్వాసముంచిన మనకును ఆ విశ్వాసము నీతిగా ఎంచబడుచున్నది. యేసు మరణించి పునరుత్థానుడగుట వలన మనము నీతిమంతులముగా తీర్చబడుచున్నాము. [రోమా 4:21-25]

## VI <u>వివరించి జవాబులు వ్రాయుము</u> :

1. మారుమనస్సు పొందు అనుభవమునకు నడిపించు యేడు మేట్లను వరుస క్రమముగా వాక్యాధారముతో వ్రాసి మొదటి మూడు మెట్లను గురించి వివరించి వ్రాయుము. [లేక] మారుమనస్సు పొందు చివరి నాలుగు మెట్లను వాక్యాధారముతో వ్రాయుము.

మారుమనస్సు పొందు అనుభవమునకు నడిపించు యేడు మేట్లు :-

1. పాపగ్రహింపు [అపొ 2:37]
2. పశ్చాత్తాపము [II కొరింథీ 7:10,11]
3. ఒప్పుకొనుట [సామె 28:13; Iయోహా 1:9]
4. మరల చెల్లించుట [యెహె 33:15]
5. సమాదానపడుట [మత్త 5:23,24; 18:35]
6. నీతిమంతులుగా తీర్చబడుట [రోమా 3:24; 4:24,25]
7. పరిశుద్ధపరచబడుట [I యోహా 1:7; [హెబ్రీ 13:12]

1. **పాపగ్రహింపు :-** ఇది మారుమనస్సు పొందు అనుభవమునకు నడిపించు మెట్లలో మొదటి మెట్టు అగును. పెంతెకొస్తు దినమున జనులు పేతురుయొక్క ప్రసంగమును వినినప్పుడు హృదయములో నొచ్చుకొని, పేతురును కడమ అపొస్తలులను చూచి " సహోదరులారా రక్షింపబడుటకు మేమేమి చేతుమని అడిగిరి".వారి హృదయములో ఏర్పడిన పాప గ్రహింపే ఆ విధముగా అడుగుటకు వారిని పురికొల్పెను.[అపొ2:37]
2. **పశ్చాత్తాపము :-** [II కొరింథీ 7:10.11] ఒకనియందు కలుగు పాపపు గ్రహింపు అతడు తాను చేసిన దానిని బట్టి మిగుల దు:ఖము పుట్టించును.పాపియైన మనుష్యుడు దేవుని కనికరమును క్షమాపనమును వెదకుచు ఆయన యొద్దకు తిరుగుచున్నాడు. దీనినే పశ్చాత్తాపమనబడును.
3. **ఒప్పుకొనుట :-** [సామెతలు 28:13; I యోహాను 1:9]

   మనము మన ప్రభువైన యేసుక్రీస్తును సొంత రక్షకునిగా అంగీకరించి మన నోటితో ఆయనను ఒప్పుకొనవలెను [రోమా 10:9,10]. గతించిన కాలములో మనము చేసిన పాపములను యధార్ధమైన పశ్చాత్తాపముతో ఒప్పుకొని విడిచిపెట్టవలెను. అప్పుడు మన పాపములు క్షమింపబడును. యేసు ప్రభువుయొక్క రక్తము మన పాపములను క్షమించి మనలను కడిగి పవిత్రపరచును.
4. **మరల చెల్లించుట :-** ఇది మారుమనస్సు పొందు అనుభవమునకు నడిపించు మెట్లలో నాలుగవ మెట్టు.[యెహె 33:15]. మనము అన్యాయముగా ఎవరియొద్దనైనను దేనినైనను తీసుకొనినయెడల, వారియొద్ద ఊరక క్షమాపణ మాత్రము అడిగితే చాలదు. ఆ వస్తువులను వారికి తిరిగి ఇవ్వవలెను. ఎందుకనగా, అది దేవుని ఆజ్ఞయైయున్నది [నిర్గమ 20:17]. జగ్గయ్య రక్షింపబడినప్పుడు అతడు అన్యాయముగా తీసుకొనిన వాటిని మరల చెల్లొంచెనని మనము చూచుచున్నాము. [లూకా 19:8]
5. **సమాదానపడుట :-** [మత్త 5:23,24; 18:35] మనము మన పాపములను ఒప్పు కొనుట మూలముగా దేవుని యొద్దనుండి క్షమాపణపొంది, ఆయనతో సమా దానపడుచున్నాము. మనము మనుష్యులయొద్ద నుండియు క్షమాపణ పొంది, వారితో సమాదానపడవలెను. ఇతరులుచేయు తప్పిదములను మనము క్షమించవలెను.
6. **నీతిమంతులుగా తీర్చబడుట** :- [రోమా 3:24; 4:24,25; 5:1,19]

నీతిమంతులుగా తీర్చబడుట అనునది మనము ఏ పాపమును ఎన్నడును చేయలేనివానివలె యెంచబడుటయగును. క్రీస్తు మన అపరాధముల నిమిత్తము అప్పగింపబడి, మనము నీతిమంతులుగా తీర్చబడుటకై లేపబడెను. ప్రభువైన యేసును మృతులలోనుండి లేపినవానియందు విశ్వాసముంచిన మనకును ఆ విశ్వాసము నీతిగా ఎంచబడుచున్నది. యేసు మరణించి పునరుత్థానుడగుట వలన మనము నీతిమంతులముగా తీర్చబడుచున్నాము. [రోమా 4:21-25]

7. **పరిశుద్ధపరచబడుట :-** [I యోహా 1:7; హెబ్రీ 13:12]

ఈ అనుభవము మనము దేవునికొరకు సంపూర్ణముగా ప్రత్యేకింపబడుటను చూపుచున్నది. రక్షణ పొందునప్పుడు మనము పాపములోనుండియు, పాపులలోనుండియు ప్రత్యేకింపబడుచున్నాము. ఇశ్రాయేలీయులు పస్కా గొర్రెపిల్ల యొక్క రక్తమువలన విమోచింపబడిన ఆ దినమున ఐగుప్తులోనుండియు ఐగుప్తు దాసత్వములోనుండియు విడిపించబడి దేవునికొరకు సంపూర్ణముగా ప్రత్యేకింపబడిన విధముగా, ప్రభువైన యేసు రక్తము వలన విమోచింపబడిన మనమును పాపక్రియలలోనుండియు పాపులలోనుండియు ప్రత్యేకింపబడి దేవుని జనులమగు చున్నాము. ఈ విధముగా పరిశుద్ధపరచబడుట అను క్రియ మనలో ప్రారంభమగు చున్నది.

VII **నీతిబోధ :- ఆదాము పాపము చేసి నిత్య జీవము పోగొట్టుకొనెను. మనము పశ్చాత్తాపముతో మన పాపములను ఒప్పుకొనినప్పుడు రక్షణ పొంది, నిత్యజీవమును ప్రాప్తించుకొనుచున్నాము.**

- - - - -

Std - 8 పాఠము - 11

# నీటి బాప్తీస్మము [భాగము - 1]

I **కంఠత ప్రాయము :**

**కొలస్సయులకు 2:12 :-** మీరు బాప్తీస్మమందు ఆయనతో కూడ పాతిపెట్టబడినవారై ఆయనను మృతులలో నుండిలేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుటద్వారా ఆయన కూడ లేచితిరి.

**గలతీయులకు 5:24 :-** క్రీస్తుయేసు సంబంధులు శరీరమును దాని యిచ్ఛలతోను దురాశలతోను సిలువవేసి యున్నారు.

## II సందర్భములు : ఎవరు ? ఎవరితో ? ఎప్పుడు చెప్పిరి ?

1. "నీతి యావత్తు ఈలాగు నెరవేర్చుట మనకు తగియున్నది" [మత్తయి 3:15]

   **ఎవరు** - ప్రభువైన యేసు **ఎవరితో** - బాప్తీస్మమిచ్చు యోహానుతో

   **ఎప్పుడు :-** యోహానుచేత బాప్తీస్మము పొందుటకు యేసు గలిలయనుండి యోర్దాను దగ్గరనున్న యోహాను యొద్దకు వచ్చెను. అందుకు యోహాను - నేను నీచేత బాప్తీస్మము పొందవలసినవాడనై యుండగా నీవు నాయొద్దకు వచ్చుచున్నావా అని యేసును నివారింపజూచెను. యేసు అతనికి ప్రత్యుత్తరముగా ఈ విధముగా చెప్పెను.

2. "ఒకడు నీటిమూలముగాను ఆత్మమూలముగాను జన్మించితేనేగాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను." [యోహాను 3:5]

   **ఎవరు** - ప్రభువైన యేసు **ఎవరితో** - యూదుల అధికారియైన నికొదేమను పరిసయ్యునితో

   **ఎప్పుడు :-** నీకొదేము రాత్రియందు ప్రభువైన యేసుయొద్దకు వచ్చి, బోధకుడా, నీవు దేవుని యొద్దనుండి వచ్చిన బోధకుడవని మేమెరుగుదుము. దేవుడతనికి తోడైయుంటేనేగాని నీవు చేయుచున్న చూచక క్రియలను ఎవడును చేయలేడని యేసుతో చెప్పెను. అందుకు యేసు అతనితో , ఒకడు క్రొత్తగా జన్మించితేనేగాని అతడు దేవుని రాజ్యము చూడలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను. అందుకు నీకొదేము - ముసలివాడైన మనుష్యుడేలాగు జన్మింపగలడు అని యేసును అడిగెను. అందుకు యేసు ప్రత్యుత్తరముగా ఈలాగు చెప్పెను.

3. "మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తీస్మము పొందుడి, అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు", [అపొ 2:38]

   **ఎవరు** - పేతురు **ఎవరితో** - యూదులు మరియు యెరుషలేములో నివసించుచున్న జనులతో

   **ఎప్పుడు :-** పెంతెకొస్తు దినమందు పరిశుద్ధాత్మ కుమ్మరింపబడినది చూచిన జనులు విభ్రాంతినొంది ఆశ్చర్యపడి కొందరు అపహాస్యము చేసిరి.అప్పడు పేతురు ఆ పదునొకరితోకూడ లేచి, నిలిచి యోవేలు ప్రవక్త ద్వారా చెప్పబడిన ప్రవచనము ఏ విధముగా

నెరవేరెననియు, యేసును దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెననియు వారికి వివరముగా చెప్పెను. జనులు ఈ మాట విని హృదయములో నొచ్చుకొని పేతురును కడమ అపొస్తలులను చూచి "సహోదరులారా మేమేమి చేతుమని అడిగిరి ? అందుకు పేతురు వారిని చూచి ఈ విధముగా చెప్పెను.

III **ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము :**

1. మనకు మాదిరిగా బాప్తీస్మము పొందినది ఎవరు ?

   మన ప్రభువైన యేసు [మత్తయి 3:15,16]

2. నీటి బాప్తీస్మము పొందుట ఎవరి సంకల్పమై యున్నది ?

   దేవుని సంకల్పమై యున్నది. [లూకా 7:30]

3. యోహాను చేత బాప్తీస్మము పొందక తమ విషయమైన దేవుని సంకల్పమును నిరాకరించినది ఎవరు ?

   పరిసయ్యులు, ధర్మశాస్త్రోపదేశకులు [లూకా 7:30]

4. దేవుని విషయమై నిర్మలమైన మనసాక్షినిచ్చు ప్రత్యుత్తరమేది ?

   నీటి బాప్తీస్మము. [I పేతురు 3:21]

5. మనము ఎప్పుడు పాప స్వభావమునకు మరణించుచున్నాము ?

   నీటి బాప్తీస్మములో మనము పాపస్వభావమునకు మరణించుచున్నాము. [రోమా 6:2,3]

6. మరల జన్మించి పాప క్రియలలోనుండి విడుదల చేయబడియున్నను, ఎందుకు అతడు మరల పాపము చేయుచున్నాడు ?

   అతనిలోయున్న పాప స్వభావమునుబట్టి అతడు మరల పాపము చేయు చున్నాడు. [కీర్త 51:5;ఎఫే2:3]

7. మనము ఎప్పుడు జయజీవితము చేయుటకు ప్రారంభించుచున్నాము ?

   మనము నీటి బాప్తీస్మమందు జయజీవితము చేయుటకు ప్రారంభించుచున్నాము. [రోమా 6:6.7.9]

8. మనము ఎప్పుడు క్రీస్తును ధరించుకొనుచున్నాము ?

   మనము నీటి బాప్తీస్మములో క్రీస్తును ధరించుకొనుచున్నాము [గలతీ 3:26-28]

9. మనము ఎప్పుడు దేవుని కుమారులమగుచున్నాము ?

నీటి బాప్తిస్మములో మనము క్రీస్తుని ధరించుకొని, విశ్వాసమువలన దేవుని కుమారుల మగుచున్నాము. [గలతీ 3:26-28]

10. ప్రభువుయొక్క రాకడలో శరీరము పురుత్థానమగుటకు అవసరమైన అర్హత ఏమి ?

    నీటి బాప్తిస్మము [రోమా 6:4,5]

11. నీతి యావత్తు నెరవేరుటకు నీటి బాప్తిస్మము పొందినది ఎవరు ? తమ విషయమైన దేవుని సంకల్పమును నిరాకరించినది ఎవరు ?

    1. యేసు [మత్తయి 3:15] 2. పరిసయ్యులు, ధర్మశాస్త్రోపదేశకులు [లూకా 7:30]

**IV <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u> :**

1. ప్రభుయొక్క రాకడలో శరీరము పురుత్థానమగుటకు నీటి బాప్తిస్మము పొందుట అవసరమైన అర్హతయైయున్నదనుటకు వాక్యాధారముతో వ్రాయుము.

   ఆయన మరణముయొక్క సాదృశ్యమందు [బాప్తిస్మములో] ఆయనతో ఐక్యముగల వారమైన యెడల ఆయన పునరుత్థానముయొక్క సాదృశ్యమందును ఆయనతో ఐక్యతగల వారమైయుందుము. [రోమా 6:4,5]

2. మనము ఎప్పుడు పాప స్వభావములకు మరణించి, నూతన జీవముగలవారుగా నడచుకొనువారుముగా యుందుము ?

   మనము నీటి బాప్తిస్మము పొందు క్రియలతో ఆగిపోకూడదు. మనము నీటి బాప్తిస్మము ఉపదేశమును సరిగా నేర్చుకొని, ఆ సత్యమునకు మనలము అప్పగించు కొనవలెను. నూతన జీవముగలవారమై నడచుకొనుటకు, ప్రతిదినము మనలను మనము పాపము విషయమై మృతులుగా ఎంచుకొని, మన శరీరము యొక్క ఒక్కొక్క అవయవ మును దేవునికి అప్పగించుకొనవెను. ఇది ప్రభువుయొక్క రాకడలో కొనిపోగుటకు మన శరీరము సిద్ధముగా కాపాడును.

**V <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :**

1. మనము ఎందుకు నీటి బాప్తిస్మము పొందవలెను ? [లేక] నీటి బాప్తిస్మముయొక్క ప్రాముఖ్యత ఏమి ? వాక్యాధారముతో వివరించుము.

   యేసుతానే "నీతి యావత్తు ఈలాగు నెరవేర్చుట మనకు తగియున్నదని" చెప్పి మనకు మాదిరిగా బాప్తిస్మము పొందెను. [మత్తయి 3:15,16] బాప్తిస్మమనునది మన ప్రభువుయొక్క ఆజ్ఞకు విధేయపడు క్రియయై యున్నది [మత్త 28:19]. ఇది దేవుని

సంకల్పమైయున్నది [లూకా 7:10]. ఇది దేవుని విషయమై నిర్మలమైన మనసాక్షినిచ్చు ప్రత్యుత్తరమే [I పేతురు 3:21]

ఇది మాత్రమేగాక ఉన్నతమైన అనుభవమునకును, లోతైన జీవితమునకును అది మనలను స్థిరపరచుచున్నది. అందుచేత మనము బాప్తీస్మము పొందవలెను.

2. మనకును పాప స్వభావమునకును మధ్యలో ఎప్పుడు ఏ విధముగా ఒక ప్రత్యేకించుకొనుట సంభవించుచున్నది ?

నీటి బాప్తీస్మములో మనము పాపస్వభావమునకు మరణించుచున్నాము [రోమా 6:2,3]. ఒకడు మరల జన్మించి పాపక్రియలలోనుండి విడుదల చేయబడియున్నను అతనిలోయున్న పాపస్వభావము [కీర్త 51:5;ఎఫే2:3] తొలగించబడనియెడల, అతడు మరల పాప క్రియలు చేయుటకు ఆస్పదము కలుగును [రోమా 6:6]. నీటి బాప్తీస్మములో ప్రాచీనపురుషుడు పాప శరీరముతో క్రీస్తు మరణములోనుకి పాతిపెట్టబడుచున్నాడు [రోమా 6:4-6]. ఇందు వలన మనకును పాపస్వభావమునకును ఒక ప్రత్యేకించుకొనుట సంభవించుచున్నది.

## VI <u>వివరముగా జవాబులు వ్రాయుము :</u>

1. మనము బాప్తీస్మము పొందుటవలన మనము ప్రాప్తించుకొను ఆశీర్వాదములు ఏవి ?
   1. దేవుని రాజ్యములోనికి ప్రవేశించుటకు నీటి బాప్తీస్మము ఒక మెట్టుగా యున్నది [యోహాను 3:5].
   2. నీటి బాప్తీస్మములో మనము పాపస్వభావమునకు మరణించుచున్నాము [రోమా 6:2,3]. ఒకడు మరల జన్మించి పాపక్రియలలోనుండి విడుదల చేయబడి యున్నను అతనిలోయున్న పాపస్వభావము [కీర్త51:5;ఎఫేసి 2:3] తొలగించబడని యెడల, అతడు మరల పాప క్రియలు చేయుటకు ఆస్పదములుగును [రోమా 6:6]. నీటి బాప్తీస్మములో ప్రాచీనపురుషుడు పాప శరీరముతో క్రీస్తు మరణములోనికి పాతిపెట్టబడుచున్నాడు [రోమా 6:4-6]. ఇందు వలన మనకు పాపస్వభావము నకును ఒక ప్రత్యేకించుకొనుట సంభవించుచున్నది.
   3. పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందుటకు నీటి బాప్తీస్మము ఒక సిద్ధరచు మెట్టుగాయున్నది. [అపొ 2:38; 5:32].
   4. నీటి బాప్తీస్మము ఒక రక్షణయనియు పిలువబడుచున్నది [మర్కు 16:16].

ఈ రక్షణ అనునది పాపస్వభావములోనుండి మనము పొందు విడుదలయగును.

5. నీటి బాప్తిస్మములో మనము జయజీవితము చేయుటకు ప్రారంభించు చున్నాము [రోమా 6:6-9].
6. నీటి బాప్తిస్మములో మనము క్రీస్తును ధరించుకొని, విశ్వాసమువలన దేవుని కుమారులమగుచున్నాము. ఇందులో భేదము లన్నియు తొలగించబడుచున్నది [గలతీ 3:26-29].
7. ప్రభువుయొక్క రాకడలో శరీరము పునరుత్థానమగుటకు నీటి బాప్తిస్మము పొందుట అవసరమైన అర్హతయైయున్నది. ఆయన మరణముయొక్క సాదృశ్యమందు [బాప్తీస్మములో] ఆయనతో ఐక్యముగల వారమైన యెడల ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్యమందును ఆయనతో ఐక్యతగలవారమై యుందుము [రోమా 6:4,5]. [మూలభాషలో పునరుత్థానముయొక్క సాదృశ్యము అని చెప్పబడక, పున రుత్థానములో అని చెప్పబడియున్నది].

- - - - -

Std - 8

పాఠము - 12

## నీటి బాప్తిస్మము [భాగము - II]

I **కంఠత వాక్యము :.**

**మార్కు 16:16 :-** నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షించబడును. నమ్మనివానికి శిక్ష విధింపబడును,

**రోమా 6:2-4 :-** అట్లనరాదు. పాపము విషయమై చనిపోయిన మనము, ఇకమీదట ఏలాగు దానిలో జీవించుదుము ? క్రీస్తుయేసులోనికి బాప్తీస్మము పొందిన మన మందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా ?

కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలోనుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనము నూతన జీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తోస్మమువలన మరణములో పాలుపొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి.

II **సందర్భములు ఎవరు ? ఎవరితో ? ఎప్పుడు చెప్పిరి ?**

1. "మీరు విశ్వసించినప్పుడు పరిశుద్ధాత్మను పొందితిరా ?" [అపొ 19:1]

**ఎవరు** - పరి. పౌలు **ఎవరితో** - ఎఫేసులోనున్న శిష్యులను చూచి

**ఎప్పుడు** :- పరి. పౌలు తన మూడవ సువార్త ప్రయాణమందు పై ప్రదేశములలో సంచరించుచు ఎఫేసుకు వచ్చెను. అచ్చట కొందరు శిష్యులను చూచి వారియొద్ద ఈ విధముగా అడిగెను.

2. "పరిశుద్ధాత్మ ఉన్నాడన్న సంగతియే మేము వినలేదనిరి" [అపొ 19:2]

**ఎవరు** - ఎఫేసులోయున్న కొందరు శిష్యులు **ఎవరితో** - పరి. పౌలుతో

**ఎప్పుడు** :- పరి. పౌలు తన మూడవ సువార్త ప్రయాణమందు పై ప్రదేశములలో సంచరించుచు ఎఫేసుకు వచ్చెను. అచ్చట కొందరు శిష్యులను చూచి, .మీరు విశ్వసించి నప్పుడు పరిశుద్ధాత్మను పొందితిరా అని అడిగెను. అందుకు వారు పరిశుద్ధాత్మ ఉన్నాడన్న సంగతియే మేము వినలేదని చెప్పిరి.

3. "అయితే మీరు దేనినిబట్టి బాప్తీస్మము పొందితిరి ?" [అపొ 19:3]

**ఎవరు** - పరి. పౌలు **ఎవరితో** - ఎఫేసులోయున్న కొందరు శిష్యులు

**ఎప్పుడు** :- పరి. పౌలు తన మూడవ సువార్త ప్రయాణమందు పై ప్రదేశములలో సంచరించుచు ఎఫేసుకు వచ్చెను. అచ్చట కొందరు శిష్యులను చూచి, .మీరు విశ్వసించి నప్పుడు పరిశుద్ధాత్మను పొందితిరా అని అడిగెను. అందుకు వారు పరిశుద్ధాత్మ ఉన్నాడన్న సంగతియే మేము వినలేదని చెప్పిరి. అప్పుడు పౌలు ఈ విధముగా అడిగెను.

**III** **ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము :**

1. నీటి బాప్తీస్మము అను పదము ఏ మూలభాషనుండి వచ్చెను ?

నీటి బాప్తీస్మము అను పదము మూల గ్రీకు భాషనుండి వచ్చెను. [సిలబస్]

2. "బాప్ టైజో" [Baptizo] అను పదమునకు అర్ధమేమి ?

బాప్ టైజో అనగా "ముంచడము" అని అర్ధము. [సిలబస్]

3. బాప్తీస్మము ఇచ్చు యోహాను ఏ స్థమలమందు జనులకు బాప్తీస్మము ఇచ్చెను ?

సలీము దగ్గరనున్న ఐనోనను స్థలమున నీళ్లు విస్తారముగా యుండెను గనుక యోహాను అక్కడ బాప్తీస్మము ఇచ్చుచుండెను. [యోహాను 3:23]

4. సరియైన బాప్తీస్మము ఏది ?

ముంచడము బాప్తీస్మమే సరియైన బాప్తీస్మము. [సిలబస్]

5. ప్రభువైన యేసు ఏ బాప్తీమము పొందెను ?

యేసు ముంచడము బాప్తీస్మము పొందెను. [మార్కు 1:9,10]

6. అపొల్లో ఏ పట్టణమందు నివసించుచుండెను ? అచ్చట ఎంతమందికి బాప్తీస్మమ్ము ఇచ్చెను ?

అపొల్లో ఎఫేసు పట్టణములో నివసించుచుండెను. అతడు అచ్చట పండ్రెండు మందికి నీటి బాప్తీస్మము ఇచ్చెను. [అపొ 19:7]

7. లేఖనములయందు ప్రవీణుడును, ఆత్మయందు తీవ్రతగలవాడైయున్నను పరిశుద్ధాత్మ బాప్తీస్మము పొందని యూదుడు ఎవడు ? అతనికి దేవుని మార్గమును పూర్తిగా విశదపరచినది ఎవరు ?

1. అపొల్లో 2. అకుల, ప్రిస్కిల్ల [అపొ 18:24,26]

## IV <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u> :

1. ఎవరు నీటి బాప్తీస్మము పొందవలెను ?

ఒకడు మారుమనస్సు పొంది [అపొ 2:38], తన పాపములను ఒప్పుకొని [మార్కు 1:5], నమ్మి [మార్కు 16:16], అటు తరువాత నీటి బాప్తీస్మము పొందవలెను.

2. యేసు తన యొద్దకు వచ్చిన చిన్న పిల్లలకు ఏమి చేసెను ?

యేసు తన యొద్దకు వచ్చిన చిన్న పిల్లలమీద చేతులుంచి వారిని ఆశీర్వధించెను. వారికి బాప్తీస్మము ఇయ్యలేదు [మత్తయి 19:13-15].

3. శిశువు బాప్తీస్మము దేవుని వాక్యప్రకారమైనది కాదు. ఎందుకు ?

ఒకడు మారుమనస్సు పొంది [అపొ 2:38], తన పాపములను ఒప్పుకొని [మార్కు 1:5], నమ్మి [మార్కు 16:16], అటు తరువాత నీటి బాప్తీస్మము పొందవలెను. శిశువులు ఈ విధులను నెరవేర్చలేరు గనుక శిశువు బాప్తీస్మము దేవుని వాక్యప్రకారమైనది కాదు [సిలబస్]

4. నీటి బాప్తీస్మము అను పదము ఏ మూలభాషనుండి వచ్చెను ? దాని అర్థమేమి ?

నీటి బాప్తీస్మము అను పదము "బాప్ టైజో" [Bapatizo] అను గ్రీకు మూల భాషనుండి పదము వచ్చెను. దీనికి "ముంచడము" అని అర్థము. అందువలన నీటిలో మునిగి బాప్తీస్మము తీసుకొనవలెను.

5. నీటి బాప్తీస్మము ఎవరి నామములోనికి ఇవ్వబడవలెను ? ఎవరు నీటి బాప్తీస్మము ఇవ్వవలెను ?

నీటి బాప్తిస్మము తండ్రియొక్కయు, కుమారునియొక్కయు, పరిశుద్ధాత్మయొక్క నామమును లోనికి ఇవ్వబడవలెను. పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందిన దేవుని సేవకులు మాత్రమే నీటి బాప్తిస్మము ఇవ్వవలెను [మత్తయి 28:19].

6. పౌలు ఎఫెసులో, అపొల్లో బాప్తిస్మము ఇచ్చిన పండ్రెండు మందికి ఎందుకు మరల బాప్తీస్మము ఇచ్చెను ?

పౌలు ఎఫెసుకు వెళ్ళినప్పుడు, పరిశుద్ధాత్మయొక్క బాప్తిస్మము పొందని వారి చేత వీరు బాప్తిస్మము పొందియున్నారని తెలుసుకొని, వారికి మరల నీటి బాప్తిస్మము ఇచ్చెను. [అపొ 19:1-7]

V **<u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :**

1. ఎవరు నీటి బాప్తీస్మము పొందవలెను?

ఒకడు మారుమనస్సు పొంది [అపొ 2:38], తన పాపములను ఒప్పుకొని [మార్కు 1:5], నమ్మి [మార్కు 16:16], అటు తరువాత నీటి బాప్తిస్మము పొందవలెను. శిశువులు ఈ విధులను నెరవేర్చలేరు గనుక శిశువు బాప్తీస్మము దేవుని వాక్యప్రకారమైనది కాదు. యేసు ప్రభువు శిశువు బాప్తీస్మము పొందలేదు. శిశువులకు బాప్తీస్మము ఇవ్వనులేదు. యేసు తన యొద్దకు వచ్చిన చిన్న పిల్లలమీద చేతులుంచి వారిని ఆశీర్వధించెను. వారికి బాప్తీస్మము ఇయ్యలేదు [మత్తయి 19:13-15]. [సిలబస్]

2. నీటి బాప్తీస్మము ఏ విధముగా ఇవ్వబడవలెను ?

నీటి బాప్తిస్మము అను పదము "బాప్ టైజో" [Bapatizo] అను గ్రీకు మూల భాషనుండి పదము వచ్చెను. దీనికి "ముంచడము" అని అర్థము. యేసు ముంచడము బాప్తీస్మము పొందెను.[మార్కు1:9,10] సలీము దగ్గరనున్న ఐనోనను స్థలమున నీళ్లు విస్తారముగా యుండెను గనుక యోహాను అక్కడ బాప్తీస్మము ఇచ్చుచుండెను [యోహా 3:23]. కాబట్టి ముంచడము బాతీస్మమే సరియైన బాప్తీస్మము. బాప్తీస్మము తండ్రి యొక్క,యు కుమారునియొక్కయు, పరిశుద్ధాత్మయొక్క నామము లోనికి ఇవ్వబడవలెను [మత్త 28:19].

3. ఎవరు నీటి బాప్తీస్మము ఇవ్వవలెను ?

పరిశుద్ధాత్మ బాప్తీస్మము పొందిన దేవుని సేవకులు మాత్రమే నీటి బాప్తీస్మము ఇవ్వవలెను [మత్తయి 28:19]. పరిశుద్ధాత్మ పొందని వారిచేత ఇవ్వబడు బాప్తీస్మము సరియైనదికాదు. ఇట్టి బాప్తీస్మము పొందినవారు మరల బాప్తీస్మము పొందవలెను. అపొల్లో అనువాడు లేఖనములయందు ప్రవీణుడును, ఆతమయందు తీవ్రతగలవాడై యున్నను, అటడు పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందలేదు. అతడు ఎఫేసులో పండ్రెండుగురికి నీటి బాప్తీస్మము ఇచ్చెను. పౌలు ఎఫేసుకు వెళ్ళినప్పుడు, వారు పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందనివాని చేత నీటి బాప్తీస్మము పొందియున్నారని తెలుసుకొని, వారికి మరల నీటి బాప్తీస్మము ఇచ్చెను. [అపొ 18:24-28; 19:1-7]

4. మనము ఎప్పుడు పాప స్వభావమునకు మరణించి, నూతన జీవముగలవారమై నడచుకొనువారముగా యుందుము ?

మనము నీటి బాప్తీస్మము పొందు క్రియతో ఆగిపోకూడదు. మనము నీటి బాప్తీస్మముయొక్క ఉపదేశమును సరిగా నేర్చుకొని, ఆ సత్యమునకు మనము అప్పగించుకొనవలెను. నూతన జీవముగలవారమై నడచుకొనుటకు ప్రతి దినము మనలను మనము పాపము విశయమై మృతిలుగా ఎంచుకొనిమన శరీరముయొక్క ఒక్కొక్క అవయవమును దేవునికి అప్పగించుకొనవలెను. ఇది ప్రభువుయొక్క రాకడలో కొనిపోబడుటకు మన శరీరమును సిద్ధముగా కాపాడును. [నీతిబోధ]

VI <u>నీతిబోధ</u> :

**మనము నీటి బాప్తీస్మము పొందు క్రియతో ఆగిపోకూడదు. మనము నీటి బాప్తీస్మము యొక్క ఉపదేశమును సరిగా నేర్చుకొని, ఆ సత్యమునకు మనము అప్పగించుకొనవలెను. నూతన జీవముగలవారమై నడచుకొనుటకు ప్రతి దినము మనలను మనము పాపము విశయమై మృతిలుగా ఎంచుకొని మన శరీరముయొక్క ఒక్కొక్క అవయవమును దేవునికి అప్పగించుకొనవలెను. ఇది ప్రభువుయొక్క రాకడలో కొనిపోబడుటకు మన శరీరమును సిద్ధముగా కాపాడును.**

- - - - -

# **ప్రత్యేకించుకొనుట** [భాగము I]

I **కంఠత వాక్యము :**

**II కొరింథీయులకు 6:16-18 :-** దేవుని ఆలయమునకు విగ్రహములతో ఏమి పొందిక ? మనము జీవముగల దేవుని ఆలయమైయున్నాము. అందుకు దేవుడీలాగు సెలవిచ్చుచున్నాడు. నేను వారిలో నివసించి సంచరింతును. నేను వారి దేవుడనై యుందును. వారు నా ప్రజలైయుందురు.

కావున మీరు వారి మధ్యనుండి బయలువెడలి ప్రత్యేకముగా ఉండుడి. అపవిత్రమైన దానిని ముట్టకుడని ప్రభువు చెప్పుచున్నాడు.

మరియు నేను మిమ్ముకను చేర్చుకొందును. మీకు తండ్రినైయుందును. మీరు నాకు కుమారులును కుమార్తెలునై యుందురని సర్వ శక్తిగల ప్రభువు చెప్పుచున్నాడు.

II **సందర్భములు : ఎవరు ? ఎవరితో ఎప్పుడు చెప్పిరి ?**

1. "మీరు మూర్ఖులగు ఈ తరమువారికి వేరై రక్షణ పొందుడి: [అపొ 2:40]

**ఎవరు** - పేతురు **ఎవరితో** - జనులతో

**ఎప్పుడు** :- పెంతెకొస్తు దినమున పేతురు పదునొకరితో కూడ లేచి, యెరుషలేములో కాపురమున్న జనులతో ఈ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెనని ప్రసంగించెను. జనులుఈ మాటలు విని హృదయమందు నొచ్చుకొనినవారై, సహోదరులారా మేమేమిచేతుమని పేతురునుకడమ అపొస్తలులను అడిగిరి. అప్పుడు పేతురు వారిని చూచి ఈ విధముగా చెప్పెను.

III **ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము :**

1. మనము దేనిమూలముగా విమోచింపబడితిమి ?

   మనము అమూల్యమైన క్రీస్తు రక్తముచేత విమోచింపబడితిమి.[I పేతురు 1:19]

2. మనము దేనిమూలముగా పుట్టింపబడుచున్నాము ?

   మనము దేవుని వాక్యమగు అక్షయ బీజమునుండి లేక సువార్తమూలముగా పుట్టింపబడుచున్నాము. [I పేతురు 1:22-24].

3. ఎవడు వర్ధిల్లడు ? ఎవడు కనికరము పొందును ?

తన అతిక్రమములను దాచిపెట్టువాడు వర్ధిల్లడు. వాటిని ఒప్పుకొని విడిచిపెట్టువాడు కనికరము పొందును. [సామె 28:13]

4. మన పాపములను మనకు క్షమించి, సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులుగా చేయుటకు నమ్మదగినవాడు నీతిమంతుడు ఎవడు ?

ప్రభువైన యేసుక్రీస్తు [I యోహాను 1:9]

5. యేసుక్రీస్తు మన పాపములను క్షమించి, సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులుగా చేయుటకు మనమేమి చేయవలెను ?

మన పాపములను మనము ఒప్పుకొనవలెను. [I యోహాను 1:9]

6. ప్రేమా శిష్యుడు ఎవరు ? [లేక] యేసును అధికముగా ప్రేమించిన శిష్యుడు ఎవరు ?

యోహాను [సిలబస్]

7. మనము ఎవరికి "శుభము" అని చెప్పకూడదు ?

ఉపదేశములో మూర్ఖతగలవారికి "శుభమని" చెప్పకూడదు. [II యోహాను 10,11]

8. త్రిత్వమును విశ్వసించనివారు ఎవరు ?

1. యూనిటేరియన్లు 2. యేసునామ సంఘస్థులు [సిలబస్]

9. మూర్ఖులగు ఈ తరమువారికి వేరై రక్షణ పొందుడి అని చెప్పిన అపొస్తలుడు ఎవరు ? వారికి శుభమని చెప్పవద్దని చెప్పిన అపొస్తలుడు ఎవరు ?

1. పేతురు [అపొ 2:40] 2. యోహాను [II యోహాను 10,11,వ]

**IV <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u> :**

1. మూర్ఖులగు ఈ తరమువారిని ఎన్ని గుంపులుగా విభజింపవచ్చును ? అవి ఏవి ?

1. ఉపదేశములో మూర్ఖతగలవారు 2. జీవితములో మూర్ఖతగలవారు

2. రక్షింపబడిన క్రైస్తవుడనబడినవాడు ఎవరు ?

రక్షింపబడిన క్రైస్తవుడనబడినవాడు సువార్తమూలముగా ప్రభువైన యేసును తన సొంత రక్షకునిగాను, ప్రభువుగాను అంగీకరించి [యోహాను 1:12; రోమా 10:9], తన ప్రతి పాపముకొరకును పశ్చాత్తాపపడి, వాటిని ఒప్పుకొని విడిచిపెట్టుకొనువాడుగా యుండును. [సామె 28:13]

3. తప్పయిన బాప్తీస్మములను వ్రాయుము.

1. శిశువు బాప్తీస్మము  3. పరిశుద్ధాత్మ యొక్క బాప్తీస్మము పొందనివారు ఇచ్చు బాప్తీస్మము

2. చిలకరింపు బాప్తీస్మము  4. త్రిత్వములో విశ్వాసము లేకుండ, యేసు నామములో ఇచ్చు బాప్తీస్మము

4. అన్య భాషల గుర్తుతో పొందు పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మమును విశ్వసించని గుంపువారి పేర్లను వ్రాయుము ?

1. బ్రదర్ మిషన్ వారు  2. యెహోవా సాక్షులు  3. సెవెంత్ డే అడ్వెన్ టిస్టువారు

5. ప్రేమా శిష్యుడైన యోహాను, మనము ఎవరికి శుభమని చెప్పవద్దని చెప్పుచున్నాడు ? ఇది దేనిని చూపుచున్నది ?

ప్రేమా శిష్యుడైన యోహాను, ఉపదేశములో మూర్ఖతగలవారికి శుభమని చెప్పవద్దని చెప్పుచున్నాడు. అటువంటి వారిని విడిచిపెట్టి ప్రత్యేకముగా యుండుట ఎంత ప్రాముఖ్యమైనదని ఇది చూపుచున్నది. [II యోహాను 10,11 వ]

6. మూర్ఖతగల ఉపదేశములను బోధించువారితో మనము ఎందుకు సహవాసము కలిగియుండకూడదు ?

క్రీస్తుయొక్క ఉపదేశము మనలను రక్షణలోకి నడిపించుట మాత్రమేగాక, అది మనలోపరిశుద్ధపరచు క్రియనుకూడ జరిగించుచున్నది. మూర్ఖతగల ఉపదేశములు దేవుని యొద్దనుండి వచ్చునవి కావు గనుక, ఈ ఉద్దేశములను అవి నెరవేర్చుటలేదు. అందువలన మూర్ఖతగల ఉపదేశములను బోధించువారితో మనము సహవాసము కలిగియుండకూడదు. [నీతిబోధ]

V **<u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :**

1. ఉపదేశములో మూర్ఖతగలవారు ఎవరు ? వాక్యాధారమిమ్ము ?

1. మారు మనస్సుయొక్క ఉపదేశములేనివారు [యోహాను 1:9; రోమా 10:9]
2. నీటి బాప్తీస్మమును గూర్చిన తప్పయిన ఉపదేశముగలవారు.
3. అన్య భాషల గుర్తుతోపొందు పరిశుద్ధాత్మ బాప్తీస్మమును విశ్వసించనివారును, దానికి విరోధముగా ప్రసంగించువారును, బోధించువారును. [ఉదా: బ్రదర్ మిషన్ వారు, యెహోవా సాక్షులు, సెవెంత్ డే అడ్వెన్ టిస్టువారు]

4. త్రిత్వమును విశ్వసించనివారు [యూనిటేరియన్లు, యేసునామ సంఘస్థులు]

5. పూర్తిగా ప్రతిష్టగల అపొస్తుల సేవను విశ్వసించనివారు. [లూకా 14:25,26,33]

మొదలైనవారు ఉపదేశములో మూర్ఖతగలవారైయున్నారు.

2. మారు మనస్సుయొక్క ఉపదేశము లేనివారిని గురించిచి క్లుప్తముగా వ్రాయుము ?

ఒకడు క్రైస్తవ కుటుంబములో జన్మించుటవలనను, క్రైస్తవ తల్లిదండ్రులచేత పెంచబడుటవలనను, క్రైస్తవ పేరు పెట్టుకొనుటవలనను, క్రమముగా ఆలయమునకు వెళ్లుట వలనను, సన్మార్గము లేక నైతిక జీవితము వేయుటవలనను, కానుకలను అర్పించుట మొదలైన వాటివలనను, తానొక క్రైస్తవుడని పిలువబడనేరడు. కొందరు ఇట్టి జీవితము జీవించిన యెడల చాలునని బోధించుచున్నారు. అటువంటి బోధన దేవుని వాక్యమునకు పూర్తిగా విరుద్ధమైనది.

పరి. పౌలు తన పత్రికలో మనము పితృపారంపర్యమైన వ్యర్ధప్రవర్తన విడిచిపెట్టునట్లుగా వండి బంగారు చేత విమోచింపబడలేదుగాని అమూల్యమైన క్రీస్తు రక్తముచేత విమోచింపబడితిమనియు [I పేతురు 1:18,19], దేవుని వాక్యమగు అక్షయ బీజమునుండి లేక సువార్తమూలముగా తిరిగి పుట్టింపబడినవారమని వివరించుచున్నాడు [I పేతురు 1:22-24]. కాబట్టి రక్షింపబడిన క్రైస్తవుడనబడినవాడు సువార్తమూలముగా ప్రభువైన యేసును తన సొంత రక్షకునిగాను, ప్రభువుగాను అంగీకరించి [యోహాను 1:12; రోమా 10:9], తన ప్రతి పాపముకొరకును పశ్చాత్తాపపడి, వాటిని ఒప్పుకొని విడిచిపెట్టు కొనువాడుగా యుండును. [సామె 28:13]

VI **నీతిబోధ :** క్రీస్తుయొక్క ఉపదేశము మనలను రక్షణలోకి నడిపించుట మాత్రమేగాక, అది మనలో పరిశుద్ధపరచు క్రియనుకూడ జరిగించుచున్నది. మూర్ఖతగల ఉపదేశములు దేవుని యొద్దనుండి వచ్చునవి కావు గనుక, ఈ ఉద్ధేశములను అవి నెరవేర్చుటలేదు. అందువలన మూర్ఖతగల ఉపదేశములను బోధించువారితో మనము సహవాసము కలిగియుండకూడదు.

- - - - -

Std - 8

పాఠము - 14

## ప్రత్యేకించుకొనుట [భాగము - II]

I **కంఠత వాక్యము :**

**రోమీయులకు** 16:17:- సహోదరులారా, మీరు నేర్చుకొనిన బోధకు వ్యతిరేకముగా బేదములను ఆటంకములను కలుగజేయువారిని కనిపెట్టియుండుడని మిమ్మును బతిమాలికొనుచున్నాను. వారిలోనుండి తొలగిపోవుడి.

## II ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :

1. ఎవరిని సంఘములోనుండి వెలివేయవలెనని పౌలు కొరింధీ సంఘమునకు వ్రాయుచున్నాడు ?

   వ్యభిచారము, లోబి, విగ్రహారధన, తిట్టుబోతు, త్రాగుబోతు, దోచుకొనువాడు అయియున్నయెడల అట్టివానిని సంఘములోనుండి వెలివేయవలెను. [I కొరింధీ 5:11,13]

2. క్రమమ్ములేని సహోదరులు ఎవరు ? వారు ఏమిచేయవలెను ?

   ఒక కాలములో దేవుని వాక్యప్రకారము జీవించి, తరువాత అక్రమముగా నడచుకొను సహోదరులు క్రమములేని సహోదరులనబడుదురు. అట్టివారిమి కనిపెట్టి, వారు సిగ్గుపడునట్లు వారితో సాంగత్యము చేయకుడి [II దెస్స 3:6,14]

3. మనము నేర్చుకొనిన ఉపదేశమునకు [బోధకు] వ్యతిరేకముగా బేదములను ఆటంకములను కలుగజేయువారిని ఏమి చేయవలెను ?

   మనము నేర్చుకొనిన బోధకు వ్యతిరేకముగా బేదములను ఆటంకములను కలుగజేయువారిని కనిపెట్టి వారియొద్దనుండి తొలగిపోవలెను [రోమా 16:17].

4. ఒక దేవుని బిడ్డ తాను పొందిన దైవీక స్వభావములను పోగొట్టుకొనునట్లు చేయునది ఏది ?

   అవిశ్వాసులతోను క్రమములేని జీవితముచేయు సహోదరులతోను సహవాసము కలిగియుండుట ఒక దేవుని బిడ్డ తాను పొందిన దైవీక స్వభావములను పోగొట్టుకొనునట్లు చేయును [నీతిబోధ]

## III క్లుప్తముగా జవాబులు వ్రాయుము :

1. జీవితములో మూర్ఖతగలవారు ఎవరు ? వాక్యాధారమిమ్ము ?

   1. మారుమనస్సు పొందనివారు [II కొరింధీ 6:14-18]
   2. దుర్మార్గులైన సహోదరులు [I కొరిధీ 5:11,13]
   3. క్రమములేని సహోదరులు [II దెస్స 3:6,14]
   4. సంఘములో బేదము కలుగజేయు సహోదరులు [రోమా 16:17]

5. పైకి భక్తిగలవారివలెయుండియు, దాని శక్తిని ఆశ్రయించనివారు [II తిమోతీ 3:1-5]. మొదలగువారు జీవితములో మూర్ఖతగలవారైయున్నారు.

2. జీవితములో మూర్ఖతగలవారిని గురించి వివరముగా వ్రాయుము.

జీవితములో మూర్ఖతగలవారినుండి దేవుని బిడ్డలమగు మనము ప్రత్యేకముగా ఉండి జీవించవలెను..

1. **మారుమనస్సు పొందనివారు** :- మారుమనస్సు పొందనివారినుండి మనము ప్రత్యేకముగా ఉండి జీవించవలెను [II కొరింథీ 6:14-18]
2. **దుర్మార్గులైన సహోదరులు** :- సంఘపు విశ్వాసులలో ఎవరైనను వ్యభిచారము వంటి పాపములో జీవించుచున్నయెడల అట్టివానిని సంఘములోనుండి వెలివేయవలెను. [I కొరింథీ 5:11,13]
3. **క్రమములేని సహోదరులు** :- ఒక కాలములో దేవుని వాక్యప్రకారము జీవించి, తరువాత అక్రమముగా నడచుకొను విశ్వాసులు.
4 **సంఘములో బేదము కలుగజేయు సహోదరులు** [రోమా 16:17],
5. **పైకి భక్తిగలవారివలెయుండియు, దాని శక్తిని ఆశ్రయించనివారు** [II తిమోతీ 3:1-5]..

3. మనము ఎందుకు రక్షణ పొందనివారినుండి ప్రత్యేకింపబడి జీవింపవలెను ?

మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి. నీతికి దుర్నీతికి ఏమి సాంగత్యము. వెలుగుకు చీకటికి ఏమి పొత్తు. క్రీస్తునకు బెలియాలుతో ఏమి సంబంధము ? అవిశ్వాసికి విశ్వాసికి పాలెక్కడిది ? దేవుని ఆలయమునకు విగ్రహములతో ఏమి పొందిక ?

మనము జీవముగల దేవుని ఆలయమైయున్నాము. అందుకు దేవుడీలాగు సెలవిచ్చుచున్నాడు. నేను వారిలో నివసించి సంచరింతును. నేను వారి దేవుడనై యుందును. వారు వారు నా ప్రజలైయుందురు.

కావున మీరు వారిమధ్యనుండి బయలువెడలి ప్రత్యేకముగా ఉండుడి. అపవిత్రమైనదానిని ముట్టకుడని ప్రభువు చెప్పుచున్నాడు [II కొరింథీ 6:14-17]

IV <u>**నీతిబోధ**</u> **:-** అవిశ్వాసులతోను క్రమములేని జీవితముచేయు సహోదరులతోను సహవాసము కలిగియుండుట ఒక దేవుని బిడ్డ తాను పొందిన దైవీక స్వభావములను పోగొట్టుకొనునట్లు చేయును. కాబట్టి, అట్టివారినుండి ప్రత్యేకముగా ఉండవలెను.

\- - - - - -

పాఠము - 15

# పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము

**I** **కంఠత వాక్యము :**

**II కొరింధీయులకు 6:19,20 :-** మీ దేహము దేవుని వలన మీకు అనుగ్రహింపబడి, మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమైయున్నదని మీరెరుగరా ? మీరు మీసొత్తుకారు.

విలువబెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి.

**II** **సందర్భములు : ఎవరు ? ఎవరితో ? ఎప్పుడు చెప్పిరి ?**

1. "నాయందు విశ్వాసముంచువాడెవడో లేఖనము చెప్పినట్టు వాని కడుపులోనుండి జీవనదులు పారును."[యోహాను 7:38]

**ఎవరు** - యేసు **ఎవరితో** - యూద జనులతో

**ఎప్పుడు** :- పండుగలో మహా దినమైన అంత్యదినమున యేసు దేవాలయమునందు ప్రసంగించునప్పుడు తనయందు విశ్వాసముంచువారు పొందబోవు ఆత్మను గూర్చి ఆయన ఈ మాట చెప్పెను.

2.[a] "ఆయన చెప్పులు మోయుటకైనను నేను పాత్రుడనుకాను"

[b] "ఆయన పరిశుద్ధాత్మలోను అగ్నితోను మీకు బాప్తీస్మము ఇచ్చును" [మత్తయి 3:11]

**ఎవరు** - బాప్తీస్మము ఇచ్చు యోహాను **ఎవరితో** -తనయొద్దకు బాప్తీస్మము పొందుటకు వచ్చిన పరిసయ్యులు, సద్దూకయ్యులతో

**ఎప్పుడు** :- బాప్తీస్మమిచ్చు యోహాను యోర్దాను నదిలో బాప్తీస్మము ఇచ్చుచున్నప్పుడు పరిసయ్యులు సద్దూకయ్యులు అనేకులు ఆయన యొద్దకు బాప్తీస్మము పొందుటకు వచ్చిరి. అప్పుడు యోహాను వారిని చూచి, మారు మనస్సు నిమిత్తము నేను నీళ్లలో బాప్తీస్మమిచ్చు చున్నాను. అయితే, నా వెనుక వచ్చుచున్నవాడు నాకంటె శక్తిమంతుడు. ఆయన చెప్పులు మోయుటకైనను నేను పాత్రుడను కాను. ఆయన పరిశుద్ధాత్మలోను అగ్నితోను మీకు బాప్తీస్మమిచ్చునని చెప్పెను.

**III** **ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము :**

1. ఆది అపొస్తలుల అనుభవములలో ఒకటిని వ్రాయుము ?

పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము [హెబ్రీ 6:12 సిలబస్]

2. పరిశుద్ధాత్మ పొందుటయొక్క బాహ్యమైన సూచన ఏమి ?

అన్యభాషలతో మాట్లాడుట [అపొ 2:4]

3. దేనిమూలముగా త్రిత్వదేవుడు మనలోనికి నివసించుటకు వచ్చుచున్నాడు ?

పరిశుద్ధాత్మ బాప్తీస్మము మూలముగా [యోహాను 14:16,20]

4. మనము ఎప్పుడు దేవునికి నివాసస్థల మగుచున్నాము?

పరిశుద్ధాత్మ బాప్తీస్మము పొందునప్పుడు [I కొరింధీ 3:16,17]

5. ఆది అపొస్తలులు ఎప్పుడు పరిశుద్ధాత్మయొక్క అభిషేకము పొందిరి ?

పెంతెకొస్తు దినమున [అపొ 2:1-3]

6. పాత నిబంధన కాలములో యాజకులు రాజులు దేనిచేత అభిషేకించబడిరి ?

పరిశుద్ధ అభిషేక తైలముతో అభిషేకించబడిరి. [లేవీ 8:12; I సమూ 10:1]

## IV <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u>

1. పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మమునకు ఇవ్వబడిన పలు పేర్లు వ్రాయుము.

    1. పరిశుద్ధాత్మతో నింపబడుట [అపొ 9:17]
    2. పరిశుద్ధాత్మాభిషేకము [అపొ 10:38]
    3. పరిశుద్ధాత్మయొక్క కుమ్మరింపు [అపొ 2:33; 10:46]
    4. పరిశుద్ధాత్మ పొందుట [గలతీ 3:2]
    5. పరిశుద్ధాత్మయొక్క ముద్ర [ఎఫేసీ 1:13; 4:30]
    6. ఆత్మయొక్క సంచకరవు [II కొరింధీ 5:5; 1:22; ఎఫేసీ 1:14] వంటి పలు పేర్లు ఇవ్వభడినవి.

2. పరిశుద్ధాత్మ దేనికి పోల్చబడియున్నది ?

పరిశుద్ధాత్మ **అగ్ని**కిని [మత్త 3:11; అపొ 2:3], **నీటికిని** [యోహాను 7:38,39], **గాలి**కిని [యోహా 3:3], **తైలము**నకును [కీర్త 89:20] పోల్చబడియున్నది.

3. అతి పరిశుద్ధ స్థలము ఎప్పుడు దేవునియొక్క నివాస స్థలమాయెను ?

యెహోవా తేజస్సు మందిరములోనికి దిగిన తరువాతనే అతి పరిశుద్ధ స్థలము దేవునియొక్క నివాస స్థలమాయెను. [II దిన 6:41; 7:1; కీర్త 132:8]

4. పాతనిబంధన కాలములో ప్రతిష్టాభిషేక తైలముతో అభిషేకము చేయబడిన వారు ఎవరు ? ఈ అభిషేకము క్రొత్త నిబంధన కాలములో దేనికి ఛాయగా ఉన్నది ? .

పాతనిబంధన కాలములో యాజకులును, రాజులును ప్రతిష్టాభిషేక తైలముతో అభిషేకించబడిరి. క్రొత్త నిబంధన కాలములో మనము పరిశుద్ధాత్మను పొందుటకు ఇది ఛాయగా ఉన్నది.[లేవీ 8:12; I సమూ 10:1]

V **<u>వివరించి జవాబులు వ్రాయుము</u> :**

1. పరిశుద్ధాత్మను పొందుటయొక్క బాహ్యమైన సూచన "అన్యభాషలతో మాటలాడుటయై యున్నది" దీనిని వాక్యాధారముతో వివరించుము.

    1. పెంతెకొస్తు పండుగ దినమున 120 మంది శిష్యులు కూడి యుండినప్పుడు వారందరు పరిశుద్ధాత్మతో నింపబడి, ఆత్మవారికి వాక్ శక్తి అనుగ్రహించిన కొలది అన్య భాషలు మాటలాడసాగిరి [అపొ 2:1,4].
    2. పేతురు కొర్నేలి ఇంటిలో దేవునియొక్క మాటలను చెప్పుచుండగా అతని బోధ వినినవారందరిమీదికి పరిశుద్ధాత్మ దిగెను. సున్నతి పొందినవారిలో పేతురుతోకూడ వచ్చిన విశ్వాసులందరు పరిశుద్ధాత్మ వరము అన్యజనుల మీద సయితము కుమ్మరింపబడి వారు భాషలతో మాటలాడుచు దేవుని ఘన పరచుచుండగా విని విభ్రాంతి నొందిరి. [అపొ 10:44-46]
    3. ఎఫేసులోయున్న శిష్యులమీద పేతురు చేతులుంచగా, పరిశుద్ధాత్మ వారి మీదికి వచ్చెను. అప్పుడు వారు భాషలతో మాటలాడుటకును ప్రవచించు టకును మొదలు పెట్టిరి. [అపొ 19:6]
    4. నిజమే అలసినవానికి నెమ్మది కలుగజేయుడి. ఇదే నెమ్మది ఇదే విశ్రాంతి అని చెప్పిన వాడు, నత్తివారి పెదవుల చేతను అన్యభాషతోను ఈ జనులతో మాటలాడుచున్నాడు. అయినను వారు విననొల్లరైరి. [యెషయా 28:11-13]
    5. అన్యభాషలు మాటలాడు జనుల ద్వారాను, పరజనుల పెదవుల ద్వారాను, ఈ జనులతో మాటలాడుదును. అప్పటికైనను వారు నా మాట వినకపోవుదురని ప్రభువు చెప్పుచున్నాడని ధర్మ శాస్త్రములో వ్రాయబడియున్నదని పరి. పౌలు I కొరింథీ 14:21 లో చెప్పుచున్నాడు.

    పైన చెప్పబడిన వాక్యాధారములు చూచినప్పుడు పరిశుద్ధాత్మను పొందుట యొక్క బాహ్యమైన సూచల అన్యభాషలతో మాటలాడుటయైయున్నదని గ్రహించుచున్నాము.

2. పరిశుద్ధాత్మయొక్క భాప్తీస్మము అనగా ఏమి ? దానికి ఇవ్వబడిన పలు పేర్లు ఏవి ? పాత నిబంధన కాలములో దీనికి తగిన అనుభవమేది ? వివరించుము.

పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము అది అపొస్తులులయొక్క అనుభవములలో ఒకటి. వారు దీనిని తమ ఉపదేశములలో ఒకటిగా ప్రసంగించిరి [హెబ్రీ 6:1,2]. తనయందు విశ్వాసముంచువాని కడుపులోనుండి జీవజలనదులు పారునని యేసు చెప్పినది ఈ అనుభవమును చూపుచున్నది [యోహా7:38,39]. పరిశుద్ధాత్మను పొందుటయొక్క భాహ్యామైన సూచన అన్యభాషలతో మాటలాడుటయైయున్నది. [అపొ 2:4;10:44,46; 19:6; I కొరింధీ 14:21; యెషయా 28:11-13]

పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మమునకు, **పరిశుద్ధాత్మాభిషేకము, పరిశుద్ధాత్మయొక్క కుమ్మరింపు, పరిశుద్ధాత్మ పొందుట, పరిశుద్ధాత్మయొక్క ముద్ర , ఆత్మయొక్క సంచకరవు** వంటి పలు పేర్లు ఇవ్వబడినవి.

పరిశుద్ధాత్మ **అగ్ని**కిని [మత్త 3:11; అపొ 2:3], **నీటికిని** [యోహాను 7:38,39], **గాలి**కిని [యోహా 3:3] **తైలము**నకును [కీర్త 89:20] పోల్చబడియున్నది.

పాతనిబంధన కాలములో యెహోవా తేజస్సు మందిరములోనికి దిగిన తరువాతనే అతి పరిశుద్ద స్థలము దేవునియొక్క నివాస స్థలమాయెను. [II దిన 6:41; 7:1; కీర్త 132:8]. ఇది క్రొత్త నిబంధనయొక్క నిజవస్తువుకు ఛాయగా ఉన్నది. క్రొత్త నిబంధనలో పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము మూలముగా త్రిత్వదేవుడు మనలోనికి నివసించుటకు వచ్చుచున్నాడు [యోహాను 14:16,20]. మరియు మనము దేవునికి నివాస స్థలమగు చున్నాము. [I కొరింధీ 3:16,17; ఎఫేసీ 2:21,22]

పాతనిబంధన కాలములో యాజకులును, రాజులును ప్రతిష్టాభిషేక తైలముతో అభిషేకించబడిరి. క్రొత్త నిబంధన కాలములో మనము పరిశుద్ధాత్మను పొందుటకు ఇది ఛాయగా ఉన్నది.[లేవీ 8:12; I సమూ 10:1]

VI <u>నీతిబోధ</u> : **పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము మూలముగా మన శరీరము దేవునియొక్క ఆలయమగుచున్నది గనుక, మన శరీరమును పరిశుద్ధతయందు కాపాడుకొనుటను గురించి మనము చాలా జాగ్రత్తగా యుండవలెను.**

\- - - - - -

Std - 8 పాఠము - 16

# పరిశుద్ధాత్మ మనలో జరిగించు క్రియలు

I **కంఠత వాక్యము:**

**ఎఫేసీయులకు 4 : 30, 31 :-** దేవుని పరిశుద్ధాత్మను దు:ఖపరచుకుడి. విమోచన దినము వరకు ఆయనయందు మీరు ముద్రింపబడియున్నారు.

సమస్తమైన ద్వేషము, కోపము, క్రోదము, అల్లరి, దూషణ. సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి.

II **సందర్భములు : ఎవరు ? ఎవరితో ? ఎప్పుడు చెప్పిరి ?**

1. ".. . . .ఒక కాలము వచ్చుచున్నది, ఆ కాలమందు ఈ పర్వతముమీదనైనను యెరుషలేములోనైనను మీరు తండ్రిని ఆరాధింపరు. నా మాట నమ్ముము" [యోహాను 4:21] **ఎవరు** - యేసు **ఎవరితో** - సమరయ స్త్రీతో

**ఎప్పుడు** :- యేసు సమరయ స్త్రీయొద్ద దాహమునకు నీళ్లు అడిగెను. ఆమె ఆయనను

ప్రవక్త

యని తెలుసుకొని, మా పితరులు ఈ పర్వతమందు గాని, ఆరాధింపవలసిన స్థలము యెరుషలేములో యున్నదని మీరు చెప్పుదురని ఆయనతో చెప్పగా యేసు ఆమెతో ఇట్లనెను.

2. "ఆదణకర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పు సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును.[యోహాను 14:26]

**ఎవరు** - యేసు **ఎవరితో** - శిష్యులతో

**ఎప్పుడు :-** యేసు శిష్యులతో, నేను తండ్రిని వేడుకొందును మీయొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణ కర్తను అనగా సత్యస్వరూపియగు ఆత్మను మీకనుగ్రహించును. అని తండ్రి మనకు పంపబోవు పరిశుద్ధాత్మను గురించి చెప్పునప్పుడు ఈ విధముగా చెప్పెను.

3. "ప్రభువుయొక్క మహా శక్తినిబట్టి ఆయనయందు బలవంతులైయుండుడి." [ఎఫేసీ 6:10] **ఎవరు** - పరి. పౌలు **ఎవరితో** - ఎఫేసునందు క్రీస్తుయేసునందు విశ్వసించిన పరిశుద్ధులతో.

**ఎప్పుడు :-** పరి. పౌలు సంఘములోయుండు విశ్వాసులకు బుద్ధి చెప్పునప్పుడు, చివరిగా ఈ విధముగా చెప్పెను.

**III** **ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము :**

1. మన స్వాస్థ్యమునకు సంచకరవుగా ఉన్నవారు ఎవరు ?

    పరిశుద్ధాత్మ [ఎఫేసీ 1:14]

2. మనము విమోచన దినము వరకు ఎవరి వలన ముద్రింపబడియున్నాము ?

    పరిశుద్ధాత్మ వలన [ఎఫేసీ 4:30]

3. అలసినవానికి నెమ్మది కలుగజేయునది ఏది ?

    పరిశుద్ధాత్మ [యెషయా 28:11]

4. ఒకనిని పాప మరణములనుండి విడిపించునది ఏది ?

    దేవుని ఆత్మయొక్క నియమము [రోమా 8:2].

5. రాబోవు యుగము ఏది ?

    పరిశుద్ధులయొక్క రాజ్యము [సిలబస్]

6. పరిశుద్ధాత్మ ఎందుకు మనలను శక్తినొందజేయుచున్నాడు ?

    క్రీస్తుకు మనము సాక్షులుగా యుండుటకై శక్తినొందజేయుచున్నాడు. [అపొ 1:8]

7. ఎవరికి శిక్షావిధియు లేదు ?

    దేవుని ఆత్మయొక్క నియమము క్రింద జీవించువారికి ఏ శిక్షావిధియు లేదు. [రోమా 8:1,2]

8. అంతరంగ పురుషునిలో పరిశుద్ధాత్మ క్రియ చేయుట వలన ఏమి జరుగుచున్నది ?

    పరిశుద్ధపరచబడుట జరుగుచున్నది. [సిలబస్]

9. జీవమునిచ్చు ఆత్మయొక్క నియమములోనికి తేబడినవారిమీద, ఏ నియమమునకు అధికారము లేదు?

    పాప మరణముల నియమమునకు వీరిమీద అధికారము లేదు. [రోమా 8:2]

10. పరిశుద్ధాత్మ, పరిశుద్ధులతో చేరి ఇచ్చు సాక్ష్యమేమి ?

    యేసు క్రీస్తుయొక్క పునరుత్థానమును గూర్చి ఆయన పరిశుద్ధులతో చేరి సాక్ష్యమిచ్చుచున్నాడు [అపొ 1:8]

11. పరిశుద్ధాత్మ మన ఆత్మతోకూడ ఏమని సాక్ష్యమిచ్చుచున్నాడు ?

    మనము దేవుని కుమారులమని ఆత్మతానే మన ఆత్మతోకూడ సాక్ష్యమిచ్చుచున్నాడు. [రోమా 8:16]

**IV** **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. పరిశుద్ధాత్మ ఎప్పుడు మనలోనుండి విజ్ఞాపన చేయును ?

పలు విధములైన చింతలతోను బహీనలతోను మనము దేవుని కొరకు ఏలాగు ప్రార్ధన చేయవలెనో తెలియకయున్నప్పుడు, ఆత్మ తానే మనలోయుండి విజ్ఞాపనము చేయుచున్నాడు.[రోమా 8:26]

2. మనము ఏ విధముగా పరిశుద్ధాత్మలో ప్రార్ధన చేయుటకు, పరిశుద్ధాత్మ సహాయము చేయుచున్నాడు ?

పరిశుద్ధాత్మ మన మూలముగా ప్రార్ధించి, మన చింతలను తొలగించి, మన ఆత్మలను ఉజ్జీవింపజేసి, పరిశుద్ధాత్మలో ప్రార్ధన చేయుటకు మనకు సహాయము చేయుచున్నాడు [యూదా 20,21.వ.]

3. పరిశుద్ధాత్మ శారీరక్రియలను వేటిని ఎప్పుడు చంపుచున్నాడు ?

మనము మనలను పరిశుద్ధాత్మకు అప్పగించుకొనినప్పుడు, ఆయన మన చెడు అలవాటులను, వాడుకలను, శారీరక్రియలను నశింపజేయుచున్నాడు. [రోమా 8:13 సిలబస్]

4. పరిశుద్ధాత్మ చావునకులోనైన మన శరీరములను ఎప్పుడు జీవింపజేయును ?

మనము రోగులమగునప్పుడు లేక క్రీస్తుకొరకు శ్రమల మార్గముల ద్వారా వెళ్లునప్పుడు ఆయన మన శరీరములను జీవింపజేయును. [రోమా 8:11 సిలబస్]

5. ఎందుకొరకు మనకు అంతరంగ బలము అవసరమైయున్నది ?

పరిశోధనల [శ్రమల] మధ్యలోమనము ఆనందముతోను, ఓర్పుతోను ఉండుటకును, అపవాధిని ఎదిరించి వానిని జయించుటకును మనకు అంతరంగ పురుషుని బలము అవసరమైయున్నది. [కొలొ1:9-12; ఎఫేసీ 6:10,11]

6. పరిశుద్ధాత్మ సంఘములో చేయు పని ఏమి ?

దేవుని సేవకులను దేవుని చిత్తప్రకారము సంఘములకు నియమించుటయు, వారి మూలముగా సంఘములకు అవసరమైన వర్తమానములను ఇచ్చుటయు పరిశుద్ధాత్మ పనియైయున్నది.[అపొ 13:2;20:28; ప్రక. అధ్యా. 2.3]

7. పరిశుద్ధాత్మ దేవుని మనస్సు మనకు ఏ విధముగా బయలుపరచుచున్నాడు ?

సంఘములో తొమ్మిది వరములు క్రియ చేయుటద్వారా పరిశుద్ధాత్మ దేవుని మనస్సును మనకు బయలుపరచుచున్నాడు. [I కొరింధీ 12:8-11]

**VI** **<u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము :</u>**

1. పరిశుద్ధాత్మ సంఘములో జరిపించు క్రియలు ఏవి ?

   1. పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము మూలముగా సంఘములో అనేకులమైన మనము ఒక్క శరీరమగు చున్నాము [I కొరింథీ 12:13]

   2. పరిశుద్ధాత్మ ఆయన చిత్తప్రకారము వరములను పంచి ఇచ్చుచున్నాడు [I కొరింథీ 12:7-11]

   3 దేవుని సేవకులను దేవుని చిత్తప్రకారము సంఘములకు నియమించుటయు, వారి మూలముగా సంఘములకు అవసరమైన వర్తమానములను ఇచ్చుటయు పరిశుద్ధాత్మ పనియైయున్నది [అపో 13:2; 20:28; ప్రక. అధ్యా. 2.3]

2. ఆత్మలో మనము దేవున ఆరాధించుటకును, ఆత్మలోప్రార్థించుటకును పరిశుద్ధాత్మ మనకు ఏ విధముగా సహాయము చేయుచున్నాడు ?

   పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందిన మనము మన ఆత్మను పరిశుద్ధాత్మ స్వాధీనములోనికి తీసుకొనివచ్చి దేవుని సన్నిధానములోనికి ప్రవేశించుచున్నాము [యోహాను 4:24; ఫిలిప్పీ 3:3]. అప్పుడు మనము ఆత్మయందు దేవుని ఆరాధించు వారమైయున్నాము.

   పలు విధములైన చింతలతోను బహీనలతోను మనము దేవుని కొరకు ఏలాగు ప్రార్ధన చేయవలెనో తెలియకయున్నప్పుడు, ఆత్మ తానే మనలోయుండి విజ్ఞాపనము చేయుచున్నాడు.[రోమా 8:26] పరిశుద్ధాత్మ మన మూలముగా ప్రార్థించి, మన చింతలను తొలగించి, మన ఆత్మలను ఉజ్జీవింపజేసి, పరిశుద్ధాత్మలో ప్రార్థన చేయుటకు మనకు సహాయము చేయుచున్నాడు [యూదా20,21.వ.రోమా8:26]
   ఈ విధముగా పరిశుద్ధాత్మ ఆత్మయందు ప్రార్థించుటకు సహాయము చేయుచున్నాడు.

3. దేవుని వాక్యమును ఎరుగుటకు పరిశుద్ధాత్మయైన సత్యస్వరూపి మనకు ఏ విధముగా సహాయము చేయుచున్నాడు ?

   1. పరిశుద్ధాత్మ దేవుని వాక్యములోనుండి సత్యమును మనకు బలపరచుచున్నాడు [I యోహాను 2:27]

   2 సత్యస్వరూపియగు ఆత్మ మనము నడువవలసిన త్రోవలో మనలను వ్యక్తి గతముగా నడిపించుచున్నాడు [యోహాను 16:13]

3. మరుగైన సత్యములను మనకు ఆయన బయల్పరచుచున్నాడు. [I కొరింథీ 2:9-11]

4. సంఘములో తొమ్మిది వరములు క్రియచేయుట ద్వారా పరిశుద్ధాత్మ దేవుని మనస్సును మనకు బయల్పరచుచున్నాడు [I కొరింథీ 12:8-11].

VII **<u>వివరించి జవాబులు వ్రాయుము :</u>**

1. పరిశుద్ధాత్మ మనలో జరిగించు ఏపైన పది క్రియలు వ్రాయుము.

1. పరిశుద్ధాత్మ వలన మనము విమోచన దినము వరకు ముద్రింపబడియున్నాము [ఎఫేసీ 4:30].మన జీవము అంతకుమునుపే విమోచింపబడియున్నది. మనము మన దేహముయొక్క విమోచనకొరకు కనిపెట్టుకొనియున్నాము[రోమా8:23]. మనము క్రీస్తుయొక్క మహిమకు కీర్తికలుగుటకై విమోచింపబడునంతవరకు ఆత్మ మన స్వాస్థ్యమునకు సంచకరవుగా యున్నాడు. [ఎఫే1:13,14]

2. ఆత్మతో మనము దేవుని ఆరాధించుటకు పరిశుద్ధాత్మ మనకు సహాయము చేయుచున్నాడు. పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందిన ఒక విశ్వాసి తన ఆత్మను పరిశుద్ధాత్మయొక్క స్వాదీనములోనికి తీసుకొనివచ్చి దేవుని సన్నిధానములోనికి ప్రవేశించగలుగుచున్నాడు [యోహా 4:24; ఫిలిప్పీ 3:3].

3. పలు విధములైన చింతలతోను బహీనలతోను మనము దేవుని కొరకు ఏలాగు ప్రార్థన చేయవలెనో తెలియకయున్నప్పుడు, ఆత్మ తానే మనలోయుండి విజ్ఞాపనము చేయు చున్నాడు. [రోమా 8:26] పరిశుద్ధాత్మ మన మూలముగా ప్రార్థించి, మన చింతలను తొలగించి, మన ఆత్మలను ఉజ్జీవింపజేసి, పరిశుద్ధాత్మలో ప్రార్థన చేయుటకు మనకు సహాయము చేయుచున్నాడు [యూదా 20,21.వ]

4. పరిశుద్ధాత్మ మనలను ఆదరించుచున్నాడు [యోహాను 14:26]. అన్యభాషలు మాట్లాడుటవలన మనకు విశ్రాంతి కలుగుచున్నది. [యెషయా 28:11-13].

5. క్రీస్తుకు మనము సాక్షమైయుండుటకు పరిశుద్ధాత్మ మనక శక్తిననుగ్రహించుచున్నాడు. యేసు క్రీస్తుయొక్క పునరుత్థానమును గూర్చి ఆయన పరిశుద్ధులతో చేరి సాక్ష్యమిచ్చుచున్నాడు [అపొ 1:8]. మనము దేవుని కుమారులమని ఆత్మతానే మన ఆత్మతోకూడ సాక్ష్యమిచ్చు చున్నాడు.[రోమా 8:16],

6. పరిశుద్ధాత్మ శారీరక్రియలను చంపుచున్నాడు. మనము మనలను పరిశుద్ధాత్మకు అప్పగించుకొనినప్పుడు, ఆయన మన చెడు అలవాటులను,వాడుకలను, శారీరక్రియలను నశింప జేయుచున్నాడు. [రోమా 8:13]

7. పరిశుద్ధాత్మమన చావునకులోనైన మన శరీరములను జీవింపజేయుచున్నాడు. మనము రోగులమగునప్పుడు లేక క్రీస్తుకొరకు శ్రమల మార్గముల ద్వారా వెళ్లునప్పుడు ఆయన మన శరీరములను జీవింపజేయుచున్నాడు. [రోమా 8:11]

8. పరిశుద్ధాత్మ జీవమినిచ్చు ఆత్మయొక్క నియమమును మిక్కిలి గొప్ప నియమము లోనికి మనలను తీసుకొనివచ్చుచున్నాడు.[రోమా 8:1,2]. ఈ నియమము క్రింద జీవించువారికి ఏ శిక్షావిధియు లేదు. పాపమరణముల నియమమునకు వీరిమీద అధికారము లేదు.

9. పరిశుద్ధాత్మ మన అంతరంగ పురుషుని శక్తివంతముగా బలపరచుచున్నాడు [ఎఫేసీ 3:15-18]. పరిశోధనల [శ్రమల] మధ్యలోమనము ఆనందముతోను, ఓర్పుతోను ఉండుటకును, అపవాధిని ఎదిరించి వానిని జయించుటకును మనకు అంతరంగ పురుషుని బలము అవసరమై యున్నది. [కొలొ1:9-12; ఎఫేసీ 6:10,11]

10. మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడినది మొదలుకొని [రోమా 5:5; గలాతీ 5:22-24] లో చెప్పబడిన ఆతమ ఫలము మనలో రూపొందించబడుట ఆరంభమగుచున్నది..

11. పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము మూలముగా సంఘములో అనేకులమైన మనము ఒక్క శరీరమగుచున్నాము. [I కొరింథీ 12:13]

12. దేవుని సేవకులను దేవుని చిత్తప్రకారము సంఘములకు నియమించుటయు, వారి మూలముగా సంఘములకు అవసరమైన వర్తమానములను ఇచ్చుటయు పరిశుద్ధాత్మ పనియై యున్నది [అపొ 13:2; 20:28; ప్రక. అధ్యా. 2.3]

13. పరిశుద్ధాత్మ దేవుని వాక్యములోనుండి సత్యమును మనకు బలపరచుచున్నాడు [I యోహా 2:27] సత్యస్వరూపియగు ఆత్మ మనము నడువవలసిన త్రోవలో మనలను వ్యక్తిగతముగా నడిపించుచున్నాడు [యోహాను 16:13] మరుగైన సత్యములను మనకు ఆయన బయల్పరచుచున్నాడు. [I కొరింథీ 2:9-11] సంఘములో తొమ్మిది వరములు క్రియచేయుట ద్వారా పరిశుద్ధాత్మ దేవుని మనస్సును మనకు బయల్పరచుచున్నాడు [I కొరింథీ 12:8-11].

14. పరిశుద్ధాత్మకూడా మనలను పరిశుద్ధపరచుచున్నాడు [రోమా 15:15,16;

I పేతురు 1:1,2]. అంతరంగ పురుషునిలో పరిశుద్ధాత్మ క్రియ చేయుటవలన ఈ పరిశుద్ధపరచ బడుట జరుగుచున్నది.

15. ప్రభువైన యేసుక్రీస్తుయొక్క సారూప్యము లేక స్వభావగలవారమగుటకు మనము పిలువబడియున్నాము [రోమా 8:29,30]. ఈ రూపాంతరపరచుపనిని పరిశుద్ధాత్మ దిన దినము మన అంతరంగ పురుషునిలో చేయుచు మనలను మహిమనుండి అధిక మహిమను పొందునట్లు చేయు చున్నాడు [II కొరింథీ 3:18]

**VIII నీతిబోధ :- పరిశుద్ధాత్మ మనలో సంపూర్ణముగా క్రియచేయునట్లుగా మనలను ఆయనకు అప్ప గించుకొని ఎల్లప్పుడును మనలను పవిత్రులుగా కాపాడుకొనుటకు మనము జాగ్రత్తగా యుండవలెను. అప్పుడు మాత్రమే పరిశుద్ధాత్మ తన రూపాంతరపరచు పనిని మనలో జరిగించి, మనలను ప్రభువు రాకడకొరకు అర్హులునుగా చేయును.**

\- - - - -

Std - 8 పాఠము - 17

## క్రొత్త నిబంధన సంఘము కలుగజేయబడిన విధము

**I కంఠత వాక్యము :**

**I పేతురు 2:4,5 :-** మనుష్యులచేత విసర్జింపబడినను,దేవుని దృష్టికి ఏర్పరచబడినదియు అమూల్యమును సజీవమునైన రాయినొద్దకు వచ్చినవారై ,క్రీస్తుద్వారా దేవునికి అనుకూలములగు ఆత్మ సంబంధమైన బలులనర్పించుటకు పరిశుద్ధయాజకులుగా యుండునట్లు, మీరును సజీవమైన రాళ్లవలెనుండి ఆత్మ సంబంధమైన మందిరముగా కట్టబడుచున్నారు.

**I కొరింథీయులకు 12:13 :-** ఏలాగనగా, యూదులమైనను, గ్రీసుదేశస్థులమైనను, దాసులమైనను, స్వతంత్రులమైనను మనమందరము ఒక్క శరీరములోనికి, ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి. మనమందరము ఒక్క పానము చేసినవారమైతిమి.

**II సందర్భములు : ఎవరు ? ఎవరితో ? ఎప్పుడు చెప్పిరి ?**

.1. "... . . . ఈ బండమీద నా సంఘమును కట్టుదును. పాతాళలోక ద్వారము దాని యెదుట నిలువనేరదు" [మత్తయి 16:18] **ఎవరు** - యేసు **ఎవరితో** - సీమోను పేతురుతో

**ఎప్పుడు** :- యేసు తన శిష్యులతో - మీరైతే నేనెవడనని చెప్పుకొనుచున్నారని వారినడిగెను. అందుకు సీమోను పేతురు - నీవు సజీవుడవగు దేవుని కుమారుడైన క్రీస్తువని చెప్పెను. అప్పుడు యేసు, పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలుపరచెనేకాని, నరులు [రక్త మాంసములు] నీకు బయలుపరచలేదు అని చెప్పి ఈ విధముగా ఈ బండమీద నా సంఘమును కట్టుదును అని చెప్పెను.

2. "మీరు మూర్ఖులగు ఈ తరమువారికి వేరై రక్షణ పొందుడి" [అపొ 2:40]

**ఎవరు** - పేతురు **ఎవరితో** - వాక్యమును విని హృదయమున నొచ్చుకొనినవారితో

**ఎప్పుడు** :- పేతురుయొక్క మాటలను విని, హృదయములో నొచ్చుకొని "సహోదరులారా మేమేమి చేతుమని" అని అడిగిన ఇశ్రాయేలీయులకు బుద్ధి చెప్పుచు ఈ విధముగా చెప్పెను.

3. "సహోదరులారా మేమేమి చేయవలెను" [అపొ 2:37]

**ఎవరు** - వాక్యమును వినిన ఇశ్రాయేలీయులు **ఎవరితో** - మేడమీద కనిపెట్టియున్న అపొస్తులతో

**ఎప్పుడు** :- పెంతెకొస్తు దినమున మేడమీద కనిపెట్టియున్న 120 మంది పరిశుద్ధాత్మను పొంది అన్యభాషలతో మాటలాడుట పండుగకు వచ్చిన జనులు గుంపులుగా కూడి వచ్చి విని విభ్రాంతినొంది ఆశ్చర్యపడిరి. కొందరైతే, వీరు క్రొత్త మద్యముతో యున్నారని అపహా స్యము చేసిరి. అప్పుడు పేతురు లేచి బిగ్గరగా పునరుత్థానుడైన యేసును గూర్చియు, ఈ యేసును దేవుడు లేపెననియు ప్రసంగించెను. ఈ యేసునే దేవుడు ప్రభువుగాను, క్రీస్తుగాను నియమించెననెను. వారు ఈ మాటలు విని హృదయములో నొచ్చుకొని, పేతురును ఇతర అపొస్తులులను చూచి ఈ విధముగా అడిగిరి.

III **ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము** :

1. "ఈ బండమీద నా సంఘమును కట్టుదును" అని యేసు ఎవరితో చెప్పెను?ఆ బండ ఎవరు ?

యేసు పేతురుతో చెప్పెను, ఆ బండ ప్రభువైన యేసుక్రీస్తు. [మత్తయి 16:18]

2. మనుష్యులచేత విసర్జించబడినదియు, దేవుని దృష్టికి ఏర్పరచబడినదియునైన రాయి ఏది ? అది ఎచ్చట స్థాపింపబడెను ?

యేసు క్రీస్తు.  సీయోనులో [I పేతురు 2:4,6]

3. "ఆత్మ సంబంధమైన మందిరము" అని పేతురు దేనిని చెప్పుచున్నాడు ?

 సంఘమును [I పేతురు 2::5]

4. పెంతెకొస్తు దినమందు మేడమీద కనిపెట్టినవారు ఎంతమంది ?

 120 మంది [అపొ 1:15]

5. క్రొత్త నిబంధన సంఘము కలుగజేయబడిన దినము ఏది ?

 పెంతెకొస్తు దినము [సిలబస్]

6. పరిశుద్ధాత్మతో నింపబడుట బాహ్యమైన సూచన ఏమి ?

 అన్యభాషలతో మాటలాడుట [అపొ 2:4]

7. పెంతెకొస్తు పండుగను ఆచరించుటకు యూదులు ఎన్ని దేశములనుండి ఏ పట్టణమునకు కూడి వచ్చిరి?

 18 దేశములనుండి యెరుషలేము పట్టణమునకు కూడి వచ్చిరి. [అపొ 2:6-11]

8. పెంతెకొస్తు దినమున పేతురుయొక్క ప్రసంగమును విని ఎంత మంది బాప్తీస్మము పొందిరి ?

 ఇంచుమించు 3000 మంది [అపొ 2:41]

9. ప్రభువు ఎవరిని అనుదినము సంఘములో చేర్చుకొనుచుండెను ?

 రక్షింపబడినవారిని [అపొ 2:47]

## IV <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u> :

1. యేసుక్రీస్తు అయిన రాయిని గురించి,పేతురు తన పత్రికయందు ఏ విధముగా చెప్పుచున్నాడు ?

 1. మనుష్యులచేత విసర్జింపబడినది    3. అమూల్యమైనది
 2. దేవునిచేత ఏర్పరచబడినది    4. జీవముసైన రాయి

2. పెంతెకొస్తు దినమునకు పాత నిబంధనలో ఇవ్వబడిన పేర్లు వ్రాయుము ?

 1. వారముల పండుగ [ద్వితి 16:10]
 2. కోత పండుగ [నిర్గమ 23:16]
 3. ప్రధమ ఫలములను అర్పించు పండుగ [సంఖ్యా 28:26] అని పిలువబడెను.

3. పరిశుద్ధాత్మను గురించి యోవేలులో చెప్పబడిన ప్రవచన వాక్యమును వ్రాయుము ?

"తరువాత నేని సర్వజనులమీద నా ఆత్మను కుమ్మరింతును. మీ కుమారులును కుమార్తెలును ప్రవచనములు చెప్పుదురు. మీ ముసలివారు కలలుకందురు. మీ యౌవనులు దర్శనములు చూతురు. [యోవేలు 2:28]

4. పెంతెకొస్తు దినమందు పేతురు దేనిని గురించి ప్రసంగించెను ?

   1. యేసు సిలువవేయబడుట  2. పునరుత్థానుడగుట
   3. మహిమ పొందుట [అపొ 2:7-36, సిలబస్]

5. పేతురుయొక్క ప్రసంగము విని, బాప్తీస్మము పొందిన మూడు వేలమంది వేటియందు ఎడతెగక యుండిరి?

   1. అపొస్తలుల బోధయందు  3. రొట్టె విరుచుటయందు
   2. సహవాసమందు  4. ప్రార్థించుటయందు [అపొ 2:42]

6. యేసుక్రీస్తుయొక్క సంపూర్ణతకు సమానమైన సంపూర్ణతకు ఎదుగుటకు మనము ఏమి చేయవలెను ?

దేవుడు సర్వజనులమీద తన ఆత్మను కుమ్మరించుచున్నాడు. కావున, మనము మారు మనస్సుపొంది, నీటి బాప్తీస్మము పొంది, దేవుని సన్నిధిలో కనిపెట్టి పరిశుద్ధాత్మ యొక్క బాప్తీస్మము పొంది, అపొస్తలుల సహవాసములో నిలిచియుండి, క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణతగలవారమగువరకు ఎదిగెదము. [నీతిబోధ]

V **<u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :**

1. "ఈ బండమీద నా సంఘమును కట్టుదును" అని యేసుక్రీస్తు చెప్పిన రాయిని, పేతురు తన పత్రికయందు ఏ విధముగా వివరించుచున్నాడు ?

యేసు భూమిమీద నున్నప్పుడు, "ఈ బండమీద నా సంఘమును కట్టుదును" [మత్తయి 16:18] అని పేతురుతో చెప్పెను. పేతురు తన పత్రికలో, ఈ రాయి, మనుష్యుల చేత విసర్జింపబడినను, దేవుని దృష్టికి ఏర్పరచబడినదియు, అమూల్యమైనది, జీవమునైన రాయియగు యేసే అని వ్రాయుచున్నాడు.సంఘము అనునది ఈ రాతిమీద కట్టబడిన సజీవమైన రాళ్లుగల ఆత్మ సంబంధమైన మందిరముగాయున్నదనియు అతడు చెప్పుచున్నాడు. ఈ మూలరాయి సీయోనులో స్థాపింపబడియున్నదని లేఖనములో నుండి అతడు చెప్పుచున్నాడు. యేసు సిలువవేయబడుట ద్వారా ఆయన యిల్లు కట్టువారు నిషే

దించిన రాయి ఆయెను. అయితే తన మరణమునకు తరువాత దేవుడు ఆయనను సజీవముగా లేపి సీయోనుకు హెచ్చించెను [I పేతురు 2:4-7]. అక్కడ ఆయన క్రొత్త నిబంధన సంఘమునకు మూలరాయిగాను, సమస్తము పైని శిరస్సుగాను మహిమపరచ బడెను. [ఎఫేసీ 1:20-23]

2. పెంతెకొస్తు దినమందు పేతురుయొక్క ప్రసంగమును వినినవారు హృదయమందు నొచ్చుకొని పేతురును కడమ అపొస్తులులను చూచి ఏమని అడిగిరి ? పేతురు వారికిచ్చిన ప్రత్యుత్తరమేమి ?

పేతురుయొక్క ప్రసంగమును వినినవారు హృదయమందు నొచ్చుకొని పేతురును కడమ అపొస్తులులను చూచి మేమేమి చేయవలెనని అడిగిరి. పేతురు వారిని చూచి, మారుమనస్సుపొంది, బాప్తీస్మము పొందుడి. అప్పుడు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు అని చెప్పి మూర్ఖులగు ఈ తరమువారికి వేఐయుండవలెనని పేతురు వారిని హెచ్చరించెను. ఈ వాగ్ధానము మీకును మీ పిల్లలకును దూరస్థులందరికిని, అనగా ప్రభుపైన మన దేవుడు తన యొద్దకు పిలిచినవారినందరికిని చెందునని వారితో చెప్పెను. ఇంకను అనేక విధములైన మాటలతో సాక్ష్యమిచ్చెను. [అపొ 2:37-40]

**VI <u>వివరముగా జవాబులు వ్రాయుము</u> :.**

1. పెంతెకొస్తు దినమున జరిగిన సంభవములను వ్రాయుము ?

పెంతెకొస్తు దినమున శిష్యులు కనిపెట్టుకొనియున్నప్పుడు, బలమైన గాలివంటి యొక ధ్వనిఆకాశమునుండి అకస్మాత్తుగా వచ్చెను. అగ్ని జ్వాలలవంటి నాలుకలు విభాగింపబడినట్టుగా వారికి కనబడి, వారిలో ఒక్కొక్కరిమీద వ్రాలెను. అందరు పరిశు ద్ధాత్మతో నిండినవారై అన్యభాషలు మాటలాడసాగిరి. పెంతెకొస్తు పండుగను ఆచరించుటకు ఇంచుమించు పదునెనిమిది దేశములనుండి సమకూడివచ్చిన యూదులు, గలిలయులైన వీరు తాము పుట్టిన దేశపుభాషలతో దేవుని గొప్ప కార్యములను వివరించుట విని ఆశ్చర్యపడిరి. కొందరైతే వీరు క్రొత్త మధ్యముతో నిండియున్నారని అపహాస్యము చేసిరి.

అప్పుడు పేతురు లేచి మిలిచి, "తరువాత నేని సర్వజనులమీద నా ఆత్మను కుమ్మరింతును. మీ కుమారులును కుమార్తెలును ప్రవచనములు చెప్పుదురు. మీ ముసలివారు కలలుకందురు. మీ యౌవనులు దర్శనములు చూతురు [యోవేలు 2:28] .

అని యోవేలు చెప్పిన ప్రవచనము నెరవేరునట్లుగా ఇవన్నియు సంభవించెనని రుజువు పరచెను. యేసు సిలువవేయబడుట, పునరుత్థానుడగుట,మహిమ పొందుట మొదలైన వాటిని గురించి పేతురు వారికి ప్రసంగించెను [అపొ 2:7-36].

అతని మాటలు వినినవారు హృదయమందు నొచ్చుకొని పేతురును కడమ అపొస్తులులను చూచి మేమేమి చేయవలెనని అడిగిరి. పేతురు వారిని చూచి, మారు మనస్సుపొంది, బాప్తీస్మము పొందుడి. అప్పుడు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు అని చెప్పి మూర్ఖులగు ఈ తరమువారికి వేఐయుండవలెనని పేతురు వారిని హెచ్చరించెను. వాక్యమును సంతోషముగా అంగీకరించిన ఇంచుమించు మూడు వేలమంది బాప్తీస్మము పొందిరి [అపొ 2:37-41]. వారు అపొస్తులుల బోధయందును, సహవాస మందును, రొట్టె విరుచుటయందుము, ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి. ప్రభువు, రక్షణ పొందుచున్నవారిని అనుదినము సంఘములో చేర్చుచుండెను. [అపొ 2:42-47]

2. క్రొత్త నిబంధన సంఘము కలుగజేయబడిన విధమును వ్రాయుము ?

యేసు భూమిమీద నున్నప్పుడు "ఈ బండమీద నా సంఘమును కట్టుదును" [మత్త 16:18] అని పేతురుతో చెప్పెను. పేతురు తన పత్రికలో, ఈ రాయి, మనుష్యులచేత విసర్జింపబడినను, దేవుని దృష్టికి ఏర్పరచబడినదియు, అమూల్యమైనది, జీవమునైన రాయియగు యేసే అని వ్రాయుచున్నాడు. సంఘము అనునది ఈ రాతిమీద కట్టబడిన సజీవమైన రాళ్లుగల ఆత్మ సంబంధమైన మందిరముగా యున్నదనియు అతడు చెప్పు చున్నాడు. ఈ మూలరాయి సీయోనులో స్థాపింపబడియున్నదని లేఖనములోనుండి అతడు చెప్పుచున్నాడు. యేసు సిలువవేయబడుట ద్వారా ఆయన యిల్లు కట్టువారు నిషే దించిన రాయి ఆయెను. అయితే తన మరణమునకు తరువాత దేవుడు ఆయనను సజీవముగా లేపి సీయోనుకు హెచ్చించెను [I పేతురు 2:4-7]. అక్కడ ఆయన క్రొత్త నిబంధన సంఘమునకు మూలరాయిగాను, సమస్తము పైని శిరస్సుగాను మహిమ పరచబడెను. [ఎఫేసీ 1:20-23]

యోహాను తన సువార్తలో, యేసు ఇంకను మహిమపరచభడలేదు గనుక ఆత్మ ఇంకను అనుగ్రహింపబడలేదు అని వ్రాయుచున్నాడు [యోహాను 7:39]. యేసు మహిమ పరచబడి, ఆకాశమండలముకంటే పైగా సీయోనుకు హెచ్చింపబడిన తరువాత, తండ్రియొద్ద

నుండి వాగ్ధానము చేయబడిన పరిశుద్ధాత్మను పొంది, మేడ గదిలో కనిపెట్టియుండిన అపొస్తలులు, విశ్వాసులు ఇంచుమించు 120 మంది మీద పరిశుద్ధాత్మను కుమ్మరించెను [అపొ 1:13, 15; 2:1-4,33]. ఇది పెంతెకొస్తు దినమున అనగా, యేసు పరలోకమునకు ఆరోహణయైన పది దినముల తరువాత సంభవించెను. పెంతెకొస్తు దినము పాతనిబంధనలో, వారముల పండుగ అనియు [ద్వితి 16:10], కోత పండుగ అనియు [నిర్గమ 23:16],
ప్రధమ ఫలము అర్పించు పండుగ అనియు [సంఖ్యా 28:26] పిలువబడుచున్నది. ఈ పండుగను ఆచరించుటకు అన్ని స్థలములలోయున్న యూదులు యెరుషలేములో సమకూడి వచ్చుట వాడుకయై యుండెను. ఈ దినముననే సంఘము కలుగజేయబడెను.

పెంతెకొస్తు దినమున శిష్యులు కనిపెట్టుకొనియున్నప్పుడు, పరిశుద్ధాత్మతో నిండినవారై అన్యభాషలు మాటలాడిరి. పెంతెకొస్తు పండుగను ఆచరించుటకు ఇంచుమించు పదునెనిమిది దేశములనుండి సమకూడివచ్చిన యూదులు, గలిలయులైన వీరు తాము పుట్టిన దేశపుభాషలతో దేవుని గొప్ప కార్యములను వివరించుట విని ఆశ్చర్యపడిరి. కొందరైతే వీరు క్రొత్త మధ్యముతో నిండియున్నారని అపహాస్యము చేసిరి.

అప్పుడు పేతురు లేచి మిలిచి, "తరువాత నేని సర్వజనులమీద నా ఆత్మను కుమ్మరింతును. మీ కుమారులును కుమార్తెలును ప్రవచనములు చెప్పుదురు. మీ ముసలివారు కలలుకందురు. మీ యౌవనులు దర్శనములు చూతురు [యోవేలు 2:28] . అని యోవేలు చెప్పిన ప్రవచనము నెరవేరునట్లుగా ఇవన్నియు సంభవించెనని రుజువు పరచెను. యేసు సిలువవేయబడుట, పునరుత్థానుడగుట, మహిమ పొందుట మొదలైన వాటిని గురించి పేతురు వారికి ప్రసంగించెను [అపొ 2:7-36].

అతని మాటలు వినినవారు హృదయమందు నొచ్చుకొని పేతురును కడమ అపొస్తులులను చూచి మేమేమి చేయవలెనని అడిగిరి. పేతురు వారిని చూచి, మారు మనస్సుపొంది, బాప్తీస్మము పొందుడి. అప్పుడు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు అని చెప్పి మూర్ఖులగు ఈ తరమువారికి వేరైయుండవలెనని పేతురు వారిని హెచ్చరించెను. వాక్యమును సంతోషముగా అంగీకరించిన ఇంచుమించు మూడువేలమంది బాప్తీస్మము పొందిరి [అపొ 2:37-41]. వారు అపొస్తులుల బోధయందును, సహవాసమందును,

రొట్టె విరుచుటయందుము, ప్రార్ధన చేయుటయందును ఎడతెగక యుండిరి. ప్రభువు, రక్షణ పొందుచున్నవారిని అనుదినము సంఘములో చేర్చుచుండెను. [అపొ 2:42-47]

VII **<u>నీతిబోధ</u> :** దేవుడు సర్వజనులమీద తన ఆత్మను కుమ్మరించుచున్నాడు. కావున, మనము మారు

మనస్సుపొంది, నీటి బాప్తీస్మము పొంది, దేవుని సన్నిధిలో కనిపెట్టి, పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొంది, అపొస్తలుల సహవాసములో నిలిచియుండి, క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణతగలవారమగువరకు ఎదిగెదము గాక.

- - - - -

Std - 8 పాఠము - 18

## క్రొత్త నిబంధన సంఘముయొక్క మూల సిద్ధాంతములు

I **<u>కంఠత వాక్యము</u> :**

**హెబ్రీయులకు 6:1,2 :-** కాబట్టి నిర్జీవక్రియలను విడిచి, మారుమనస్సు పొందుటయు, దేవునియందలి విశ్వాసమును బాప్తీస్మములను గూర్చిన బోధయు, హస్తనిక్షేపణమును, మృతుల పునరుత్థానమును నిత్యమైన తీర్పును అను పునాది మరల వేయక, క్రీస్తును గూర్చిన మూలోపదేశము మాని, సంపూర్ణులమగుటకు సాగిపోదము.

II **<u>సందర్భములు : ఎవరు ? ఎవరితో ? ఎప్పుడు చెప్పిరి ?</u>**

1 "ఒకడు క్రొత్తగా జన్మించితేనే కాని అతడు దేవుని రాజ్యమును చూడలేడు" [యోహాను 3:3]

**ఎవరు** - యేసు **ఎవరితో** - నీకొదేముతో

**ఎప్పుడు** :- యూదులకు అధికారియైన నీకొదేము అను పరిసయ్యుడు, యేసు యొద్దకు వచ్చి, బోదకుడా, నీవు దేవునియొద్దనుండి వచ్చిన బోధకుడవని మేమెరుగుదుము. దేవుడతనికి తోడైయుంటేనేగాని నీవు చేయుచున్న సూచక క్రియలను ఎవడు చేయలేడని యేసుతో చెప్పినప్పుడు, యేసు ఈ విధముగా చెప్పెను.

III **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u> :**

1. పరిశుద్ధాత్మయొక్క వరములు ఎన్ని ?

   తొమ్మిది [I కొరింథీ 12:8-10]

2. దేవుడు సంఘములో ఎన్ని విధములైన సేవలను నియమించెను ?

   ఎనిమిది [I కొరింథీ 12:28]

3. సంఘములో క్రీస్తుయొక్క [వరములనబడు] ఉద్యోగములు ఎన్ని ?

ఐదు [ఎఫేసీ 4:11-13]

4. క్రొత్త నిబంధనయొక్క మూల సిద్ధాతములను ఏ విధముగా పిలువబడుచున్నది ?

క్రీస్తును గూర్చి చెప్పబడిన మూలోపదేశ వాక్యములని పిలువబడుచున్నది [హెబ్రీ 6:1,2]

## IV **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. దేవునియందలి విశ్వాసము అనగా ఏమి ?

త్రిత్వదేవునియందును ఆయన నామమందును విశ్వాసముంచుటయే దేవునియందలి విశ్వాసమనబడును. [I యోహాను 5:7,8; యెషయా 48:16]

2. నీతిమంతులు, దుష్టులు నిత్యమునందు స్వతంత్రించుకొను స్థలములు ఏవి ?

నీతిమంతులు క్రొత్త ఆకాశమును, క్రొత్త భూమిని సీయోనుతోచేరి నూతన యెరుషలేమును స్వతంత్రించుకొందురు [ప్రక 21:1-4; 14:1]. దుష్టులు అపవాదికిని అతని దూతలకు సిద్ధపరచిన అగ్నిగుండములో పడవేయబడుదురు [మత్తయి 25:41; ప్రక 20:15].

3. క్రొత్త నిబంధన సంఘము ఎటువంటి సేవకుల ద్వారా ఇవ్వబడిన ఉపదేశములను వెంబడించవలెను ?

సంపూర్ణముగా పరిశుద్ధ పరచబడుటకును, జయజీవితమునకు నడిపించగలిగిన, పూర్తిగా ప్రతిష్టచేయబడిన దేవుని సేవకులయొక్క ఉపదేశమును వెంబడించవలెను. [సిలబస్]

4. సంఘమును సంపూర్ణతకు కొనిపోవుటకు దేవుడు సంఘములో నియమించినవి ఏవి ?

పరిశుద్ధాత్మయొక్క తొమ్మిది వరములును [I కొరింధీ 12:8-10], క్రీస్తుయొక్క వరము అని పిలువబడు ఐదు ఉద్యోగములను [ఎఫేసీ 4:11-13], ఎనిమిది సేవలను [I కొరింధీ 12:28] సంఘములో నియమించెను.

## V **క్లుప్తముగా జవాబులు వ్రాయుము :**

1. సంఘము సంపూర్ణతకు నడిపించబడుటకొరకు పునాదిగా కలిగియుండు మూల సిద్ధాంతములు ఏవి ?

| | |
|---|---|
| 1. నిర్జీవక్రియలను విడిచి మారుమనస్సు పొందుట | 4. హస్తనిక్షేపణము |
| 2. దేవునియందలి విశ్వాసము | 5. మృతుల పునరుత్థానము |
| 3. బాప్తీస్మములను గూర్చిన బోధ | 6. నిత్యమైన తీర్పు |

2. క్రొత్త నిబంధన సంఘము పునాదిగా కలిగియుండు మూల సిద్ధాంతములను ఏమని పిలుచుచున్నాము ? వాటిలో ఒకటియైన హస్తనిక్షేపణము ద్వారా చేయబడు సేవలు ఏవి ?

[a] క్రీస్తును గూర్చి చెప్పబడిన మూలోపదేశ వాక్యములు [హెబ్రీ 6:1,2]

[b] హస్తనిక్షేపణము ద్వారా చేయబడు సేవలు :-

[i] చిన్నపిల్లలను ప్రతిష్టచేయుటకొరకు [మత్తయి 19:13-15]

[ii] రోగులను స్వస్థపరచుటకొరకు [మార్కు 16:18; యాకోబు 5:14-16]

[iii] క్రొత్త నిబంధనయొక్క ఉపదేశ ప్రకారముగా, పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందిన జనులలోనుండి సేవకొరకు జనులను ప్రత్యేకపరచుటకొరకు [అపొ 13:2,3]

3. క్రొత్త నిబంధన సంఘము ఎటువంటి సేవకుల ద్వారా ఇవ్వబడిన ఉపదేశమును వెంబడించవలెను ? ఆ సేవకుల ప్రతిష్టను వాక్యాధారముతో వివరించుము ?

సంపూర్ణముగా పరిశుద్ధ పరచబడుటకును, జయజీవితమునకు నడిపించగలిగిన, పూర్తిగా ప్రతిష్టచేయబడిన దేవుని సేవకులయొక్క ఉపదేశమును వెంబడించి, సంపూర్ణతకు సాగిపోవలెను. ఇటువంటి దేవుని సేవకులయొక్క ప్రతిష్టను గురించి, ఒకడు తనకు కలిగిన దంతయు విడిచిపెట్టి, శరీరసంబంధమైన అన్ని బందుత్వములను ద్వేషించి, విడిచి పెట్టని యెడల, తనకు శిష్యుడుకానేరడని యేసుచెప్పెను [లూకా 14:25,26,33].

మరియు ఒక గొప్ప గోపురము కట్టింపగోరిన ఒకడు కూర్చుండి తగులబడి మొదట లెక్క చూచుకొనవలెను. లేనియెడల, పునాది వేసిన తరువాత అతడు దానిని పూర్తిగా కట్టి ముగించలేనివాడుగా యుండును. అని యేసు చెప్పెను [లూకా 14:28-30].

## VI <u>వివరించి జవాబులు వ్రాయుము :</u>

1. క్రొత్త నిబంధనయొక్క మూల సిద్ధాంతములు వివరించి వ్రాయుము.

క్రొత్త నిబంధనయొక్క మూల సిద్ధాంతములు హెబ్రీయులకు 6:1,2 లో, చెప్పబడి యున్నవి అవేవనగా :-

1. **నిర్జీవక్రియలను విడిచి మారుమనస్సు పొందుట** :- సకల పాపక్రియల కొరకు దైవ చిత్తానుసారమైన దు:ఖముతో కూడిన ఒప్పుకోలుతో రక్షణార్ధమైన యధార్ధమైన మారుమనస్సు పొందుట [II కొరింధీ 7:10,11; హెబ్రీ 9:14; యోహాను 3:3].
2. **దేవునియందలి విశ్వాసము** :- త్రిత్వదేవునియందును ఆయన నామమందును విశ్వాసముంచుట. [I యోహాను 5:7,8; యెషయా 48:16]

3. **బాప్తీస్మములను గూర్చిన బోధ** :- [యోహాను 3:5; అపొ 19:2-6]

**నీటి బాప్తీస్మము** :-

[a] పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందిన దేవుని సేవకుల చేత తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయుపరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి ఇవ్వబడు ముంచడము బాప్తీస్మము పొందుట [రోమా 6:2-7; మత్తయి 28:19].

[b] **పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము** :- అన్యభాషలతో మాటలాడునట్టి బాహ్యామైన చూచనతోపరిశుద్ధాత్మతో నింపబడుట [అపొ2:2-4; 10:44-47; 11:15,16].

దీని గురించి "నిజమే అలసినవానికి నెమ్మది కలుగజేయుడి ఇదే నెమ్మది ఇదే విశ్రాంతి" [యెషయా 28:11-13] అని వ్రాయబడియున్నది. త్రిత్వదేవుడు మనుష్యు నితో నివాసము చేయుటకు వచ్చుచున్నాడు [యోహాను 14:16,20,23].

4. **హస్తనిక్షేపణము** :

[i] చిన్నపిల్లలను ప్రతిష్టచేయుటకొరకు [మత్తయి 19:13-15]

[ii] రోగులను స్వస్థపరచుటకొరకు [మార్కు 16:18; యాకోబు 5:14-16]

[iii] క్రొత్త నిబంధనయొక్క ఉపదేశ ప్రకారముగా, పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందిన జనులలోనుండి సేవకొరకు జనులను ప్రత్యేకపరచుటకొరకు [అపొ 13:2,3]

5. **మృతుల పునరుత్థానము** : [I కొరింధీ 15:20-23; ప్రక 20:4-6,11,12].

6. **నిత్యమైన తీర్పు :-** నీతిమంతులు క్రొత్త ఆకాశమును, క్రొత్త భూమిని సీయోనుతోచేరి నూతన యెరుషలేమును స్వతంత్రించుకొందురు [ప్రక 21:1-4; 14:1] దుష్టులు అపవాదికిని అతని దూతలకు సిద్ధపరచిన అగ్నిగుండములో పడవేయబడుదురు [మత్తయి 25:41; ప్రక 20:15].

2. సంఘమును సంపూర్ణతకు కొనిపోవుటకు, దేవుడు సంఘములో ఏర్పరచిన వరములు. ఉద్యోగములు.సేవలు ఎన్ని ? అవి ఏవి ? వాక్యాధారమిమ్ము ?

**వరములు తొమ్మిది.** [I కొరింధీ 12:8-10] :-

| | | |
|---|---|---|
| 1. బుద్ధి వాక్యము | 4. స్వస్థపరచు వరము | 7. ఆత్మల వివేచనము |
| 2. జ్ఞాన వాక్యము | 5. అద్భుతకార్యములను చేయు శక్తి | 8. నానా విధ భాషలు |

3. విశ్వాసము 6. ప్రవచన వరము 9. భాషల అర్థము చెప్పు శక్తి

**ఉద్యోగములు ఐదు** [ఎఫేసీ 4:11-13]

1. అపొస్తలులు 3. సువార్తికులు 5. ఉపదేశకులు
2. ప్రవక్తలు 4. కాపరులు

**సేవలు ఎనిమిది** : [I కొరింథీ 12:28]

1. అపొస్తలులు 5. స్వస్థపరచు కృపావరములు
2. ప్రవక్తలు 6. ఉపకారములు
3. బోధకులు 7. ప్రభుత్వములు
4. అద్భుతములు 8. నానా భాషలు

**VII <u>నీతిబోధ</u> :- మనము గాలికి కొట్టుకొనిపోవునట్లు, కల్పింపబడిన ప్రతి ఉపదేశమునకు ఇటు అటు కొట్టుకొనుపోవుచు అలల చేత ఎగరగొట్టబడినవారమైనట్లుండక, అపొస్తలుల ఉపదేశములో స్థిరముగా నిలిచియుండి, సంపూర్ణతకు సాగిపోవలెను.**

- - - - -

Std - 8 పాఠము - 19

## కిరీటములు

**I <u>కంఠత వాక్యము</u> :**

**యాకోబు 1:12 :-** శోధన సహించువాడు ధన్యుడు. తడు శోధనకు నిలిచినవాడై ప్రభువు తన్ను ప్రేమించువారికి వాగ్దానము చేసిన జీవ కిరీటము పొందును.

**II తిమోతి 4:7,8 :-** మంచి పోరాటమును పోరాడితిని, నా పరుగు కడ ముట్టించితిని, విశ్వాసమును కాపాడుకొంటిని. ఇకమీదట నా కొరకు నీతి కిరీటము ఉంచబడియున్నది. ఆ దినమందు నీతిగల న్యాయాధిపతియైన ప్రభువు అది నాకును, నాకు మాత్రమే కాకుండ తన ప్రత్యక్షతను అపేక్షించు వారికందరికిని అనుగ్రహించును.

**II <u>ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము</u> :**

1. ఆత్మీయ లోకములో ఎవరికి కిరీటము ధరింపజేయబడును ?

   జయము పొందిన వారికి [సిలబస్]

2. రాజులకు కిరీటము ధరింపజేయబడుట దేనిని చూపుచున్నది ?

ఏలుబడిని, జయమును చూపుచున్నది. [సిలబస్]

3. మనుష్యుడు తన కిరీటము దేని నిమిత్తము పడిపోయెను ?

పాపమి నిమిత్తము పడిపోయెను [విలాప 5:16]

4. పడిపోయిన మనుష్యుడు ఏ విధముగామరల ఏలుబడి పొందగలడు ?

ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా జయము పొందినవాడై మరల ఏలుబడి పొందగలడు [రోమా 5:17]

5. మరణము వరకు నమ్మకముగానున్నవారికి ఇవ్వబడు కిరీటము ఏది ?

జీవ కిరీటము [ప్రక 2:10]

6. నీతికిరీటము పొందుదునని ధైర్యముగా చెప్పిన అపొస్తలుడు ఎవరు ?

పరి. పౌలు [II తిమోతీ 4:8]

7. మహిమ కిరీటము పొందువారు ఎవరు ?

నమ్మకమైన కాపరులు లేక దేవుని సేవకులు [I పేతురు 5:1-4]

8. యేసుక్రీస్తు రెండవసారి ఎవరికి ప్రత్యక్షమగును ?

తన కొరకు పాపములేకుండ ఆకాంక్షతో కనిపెట్టుకొనియుండువారికి ప్రత్యక్షమగును.[హెబ్రీ 9:28]

## III ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :

1. అనేక కిరీటములు ధరింపజేయబడినవాడు ఎవరు ? కారణమేమి ?

[a] అనేక కిరీటములు ధరింపజేయబడినవాడు ప్రభువైన యేసుక్రీస్తు.

[b] యేసు రాజులకు రాజును ప్రభువులకు ప్రభువైయుండుట వలన, ఆయన శిరస్సుమీద అనేక కిరీటములు ఉన్నవి. [ప్రక 19:12,16]

2. సంపూర్ణులైన పరిశుద్ధులకొరకు ఉంచబడియున్న కిరీటములు ఎన్ని ? అవి ఏవి ?

సంపూర్ణులైన పరిశుద్ధులకొరకు మూడు కిరీటములు ఉంచబడియున్నవి. అవేవనగా :-

1. జీవ కిరీటము [యాకోబు 1:12; ప్రక 2:10]
2. నీతికిరీటము [II తిమోతీ 4:7,8]
3. మహిమ కిరీటము [I పేతురు 5:1-4]

3. జీవ కిరీటము ఎవరికి చెందినది ?

ప్రభువైన యేసుక్రీస్తునందుగల విశ్వాసము నిమిత్తమును, ఆయన వాక్యమును నిమిత్తమును
శోధనలు సహించి, తమ ప్రాణములను ప్రియమైనదిగా ఎంచుకొనక, తమ్మును అప్పగించుకొనినవారికి చెందినది. [యాకోబు 1:12; ప్రక 2:10]

4. నీతి కిరీటము ఎవరికొరకు ఉంచబడియున్నది ?

నీతి కిరీటము యేసుయొక్క ప్రత్యక్షతను [రహస్య రాకడను] ఆకాంక్షతో అపేక్షించి, తమ పరుగును జయప్రధముగా కడముట్టించిన వారికొరకు ఉంచబడియున్నది. [II తిమోతీ 4:7,8]

5. దైవ సేవకులు దేవునియొక్క మందను ఏ విధముగా పైవిచారణ చేయవలెను ?

బలిమిచేతకాక, ఇష్టపూర్వముగాను, దుర్లాభాపేక్షతోకాక, సిద్ధమనస్సుతోను, అప్పగింపబడిన వారిపైన ప్రభువులైయుండక, మందకు మాదిరులుగా ఉండి పైవిచారణ చేయువారుగాను ఉండవలెను. [I పేతురు 5:1-4]

6. మనము ఏ విధముగా మన కిరీటములను పొందవలెను ?

పరలోకములో మనకొరకు ఉంచబడియున్న స్వాస్థ్యముయొక్క నిరీక్షణను మన యెదుట ఉంచుకొని మనము మన పరుగును జయప్రధముగా పరుగెత్తి మన కిరీటములను పొందవలెను.[నీతిబోధ]

## IV <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :

1. జీవ కిరీటమును గురించి వాక్యాధారముతో వ్రాయుము ?

ఇది, ప్రభువైన యేసుక్రీస్తునందుగల విశ్వాసము నిమిత్తమును, ఆయన వాక్యమును నిమిత్తమును శోధనలు సహించి, తమ ప్రాణములను ప్రియమైనదిగా ఎంచుకొనక, తమ్మును అప్పగించుకొనినవారికి చెందినది. వారు శ్రమపరచబడునప్పుడును, యేసునందుగల ప్రేమలో కొంచెమైనను తగ్గిపోకుండ మరణమువరకు నమ్మకముగా యున్నారు. [యాకోబు 1:12; ప్రక 2:10]

2. నీతి కిరీటమును గురించి వాక్యాధారముతో వ్రాయుము.

నీతి కిరీటము యేసుయొక్క ప్రత్యక్షతను [రహస్య రాకడను] ఆకాంక్షతో అపేక్షించి, తమ పరుగును జయప్రధముగా కడముట్టించిన వారికొరకు ఉంచబడియున్నది. వారు శరీరాత్మ జీవములో సంపూర్ణముగా పరిశుద్ధపరచబడి, యేసు వచ్చునప్పుడు కొనిపోబడువారు [I దెస్స 5:23]. తన కొరకు పాపములేకుండ ఆకాంక్షతో కనిపెట్టుకొని యుండు

వారికి రక్షణ ననుగ్రహించుటకు యేసు రెండవ సారిప్రత్యక్షమగును [హెబ్రీ 9:28]. అపో, పౌలుకు ఈ అనుభవమును నిరీక్షణయు ఉండెను. గనుక, తాను నీతి కిరీటము పొందుదును అని ధైర్యముతో చెప్పుచున్నాడు [II తిమోతీ 4:7,8].

3. మహిమ కిరీటమును గురించి వాక్యాధారముతో వ్రాయుము ?

ఈ కిరీటమును నమ్మకమైన కాపరులు [దేవుని సేవకులు] పొందుచున్నారు. ప్రధాన కాపరియైన యేసు తన పెండ్లి కుమార్తెయైన సంఘమును చేర్చుకొనుటకు రెండవ సారి ప్రత్యక్షమగునప్పుడు ఈ ప్రతి ఫలము అనుగ్రహించబడుచున్నది. వారుతమ మధ్యనున్న దేవుని మందను :-

బలిమిచేతకాక, ఇష్టపూర్వముగాను, దుర్లాభాపేక్షతోకాక, సిద్ధమనస్సుతోను, అప్పగింపబడిన వారిపైన ప్రభువులైయుండక, మందకు మాదిరులుగా ఉండి పైవిచారణ చేయువారుగాను ఉండవలెను. [I పేతురు 5:1-4].

## V <u>వివరముగా జవాబులు వ్రాయుము :</u>

1. సంపూర్ణులైన పరిశుద్ధులకొరకు ఉంచబడియున్న మూడు కిరీటములను గురించి వివరించి వ్రాయుము.

1. **జీవకిరీటము** :- ఇది, ప్రభువైన యేసుక్రీస్తునందుగల విశ్వాసము నిమిత్తమును, ఆయన వాక్యమును నిమిత్తమును శోధనలు సహించి, తమ ప్రాణములను ప్రియమైనదిగా ఎంచు కొనక, తమ్మును అప్పగించుకొనినవారికి చెందినది. వారు శ్రమపరచబడునప్పుడును, యేసు నందుగల ప్రేమలో కొంచెమైనను తగ్గిపోకుండ మరణమువరకు నమ్మకముగా యున్నారు. [యాకోబు 1:12; ప్రక 2:10].

2. **నీతి కిరీటము** :-. నీతి కిరీటము యేసుయొక్క ప్రత్యక్షతను [రహస్య రాకడను] ఆకాంక్షతో అపేక్షించి, తమ పరుగును జయప్రధముగా కడముట్టించిన వారికొరకు ఉంచబడియున్నది. వారు శరీరాత్మ జీవములో సంపూర్ణముగా పరిశుద్ధపరచబడి, యేసు వచ్చునప్పుడు కొనిపోబడువారు [I దెస్స 5:23]. తన కొరకు పాపములేకుండ ఆకాంక్షతో కనిపెట్టు కొనియుండు వారికి రక్షణ ననుగ్రహించుటకు యేసు రెండవ సారి ప్రత్యక్షమగును [హెబ్రీ 9:28]. అపో, పౌలుకు ఈ అనుభవమును నిరీక్షణయు ఉండెను. గనుక, తాను నీతి కిరీటము పొందుదును అని ధైర్యముతో చెప్పుచున్నాడు [II తిమోతీ 4:7,8].

3. **మహిమ కిరీటము** :- .ఈ కిరీటమును నమ్మకమైన కాపరులు [దేవుని సేవకులు] పొందుచున్నారు. ప్రధాన కాపరియైన యేసు తన పెండ్లి కుమార్తెయైన సంఘమును చేర్చుకొనుటకు రెండవ సారి ప్రత్యక్షమగునప్పుడు ఈ ప్రతిఫలము అనుగ్రహించబడుచున్నది. వారుతమ మధ్యనున్న దేవుని మందను :-

బలిమిచేతకాక, ఇష్టపూర్వముగాను, దుర్లాభాపేక్షతోకాక, సిద్ధమనస్సుతోను, అప్పగింపబడిన వారిపైన ప్రభువులైయుండక, మందకు మాదిరులుగా ఉండి పైవిచారణ చేయువారుగాను ఉండవలెను. [I పేతురు 5:1-4].

2. కిరీటములను గురించి నీవు ఎరిగిన సత్యములను వివరించి వ్రాయుము.

రాజులు కిరీటములను ధరించుకొందురు. ఇది ఏలుబడిని జయమును చూపు చున్నది. ఆత్మీయ లోకములోకూడ జయము పొందినవారే కిరీటము ధరింప జేయబడెదరు. మనుష్యుడు పాపములో పడిపోవుటకు ముందు అతనికి ఏలుబడు యుండెను [ఆది 1:26; కీర్త 8:5-8]. పాపము నిమిత్తము అతని తలమీదనున్న కిరీటము పడిపోయెను [విలాప 5:16]. పడిపోయిన మనుష్యుడు ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా జయము పొందినవాడై మరల ఏలుబడి పొందగలడు [రోమా 5:17]

యేసు రాజులకు రాజును ప్రభువులకు ప్రభువైయుండుట వలన, ఆయన శిరస్సు మీద  అనేక కిరీటములు ఉన్నవి. [ప్రక 19:12,16].

సంపూర్ణులైన పరిశుద్ధులకొరకు ఉంచబడియున్న మూడు కిరీటములను గురించి లేఖనములు చెప్పుచున్నవి. అవేవనగా :-

1. **జీవకిరీటము** :- ఇది, ప్రభువైన యేసుక్రీస్తునందుగల విశ్వాసము నిమిత్తమును, ఆయన వాక్యమును నిమిత్తమును శోధనలు సహించి, తమ ప్రాణములను ప్రియమైనదిగా ఎంచు కొనక, తమ్మును అప్పగించుకొనినవారికి చెందినది. వారు శ్రమపరచబడునప్పుడును, యేసు నందుగల ప్రేమలో కొంచె మైనను తగ్గిపోకుండ మరణమువరకు నమ్మకముగా యున్నారు. [యాకోబు 1:12; ప్రక 2:10].

2. **నీతి కిరీటము** :-. నీతి కిరీటము యేసుయొక్క ప్రత్యక్షతను [రహస్య రాకడను]ఆకాంక్షతో అపేక్షించి, తమ పరుగును జయప్రధముగా కడముట్టించిన వారికొరకు ఉంచబడియున్నది. వారు శరీరాత్మ జీవములో సంపూర్ణముగా పరిశుద్ధపరచబడి, యేసు వచ్చునప్పుడు కొనిపో బడువారు  [I దెస్స 5:23]. తన కొరకు పాపములేకుండ ఆకాంక్షతో

కనిపెట్టుకొనియుండు వారికి రక్షణ ననుగ్రహించుటకు యేసు రెండవ సారి ప్రత్యక్షమగును [హెబ్రీ 9:28]. అపొ, పౌలుకు ఈ అనుభవమును నిరీక్షణయు ఉండెను. గనుక, తాను నీతి కిరీటముపొందుదును అని ధైర్యముతో చెప్పుచున్నాడు [II తిమోతీ 4:7,8].

3. **మహిమ కిరీటము** :- .ఈ కిరీటమును నమ్మకమైన కాపరులు [దేవుని సేవకులు] పొందుచున్నారు. ప్రధాన కాపరియైన యేసు తన పెండ్లి కుమార్తెయైన సంఘమును చేర్చుకొనుటకు రెండవ సారి ప్రత్యక్షమగునప్పుడు ఈ ప్రతిఫలము అనుగ్రహించబడుచున్నది. వారుతమ మధ్యనున్న దేవుని మందను :-

బలిమిచేతకాక, ఇష్టపూర్వముగాను, దుర్లాభాపేక్షతోకాక, సిద్ధమనస్సుతోను, అప్పగింపబడిన వారిపైన ప్రభువులైయుండక, మందకు మాదిరులుగా ఉండి పైవిచారణ చేయువారుగాను ఉండవలెను. [I పేతురు 5:1-4].

పరలోకములో మనకొరకు ఉంచబడియున్న స్వాస్థ్యముయొక్క నిరీక్షణను మనయెదుట ఉంచుకొని, మనము మన పరుగును జయప్రధముగా పరుగెత్తి, మన కిరీటములను పొందవలెను.

**VI <u>నీతిబోధ</u> : పరలోకములో మనకొరకు ఉంచబడియున్న స్వాస్థ్యముయొక్క నిరీక్షణను మనయెదుట ఉంచుకొని, మనము మన పరుగును జయప్రధముగా పరుగెత్తి, మన కిరీటములను పొంద వలెను.**

- - - - -

Std - 8 పాఠము - 20

## పరిశుద్ధ గ్రంధముయొక్క పుస్తకములు

**I <u>కంఠత వాక్యము</u> :**

**II తిమోతీ 3:16,17 :-** దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు సంపూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై యున్నది.

**యోబు 23:12 :-** ఆయన పెదవుల ఆజ్ఞను నేను విడిచి తిరుగలేదు. ఆయన నోటి మాటలను నా స్వాభిప్రాయముకంటె ఎక్కువగా ఎంచితిని.

**II <u>ఒకటి రెండు వాక్యములతో జవాబు వ్రాయుము</u> :**

1. పరిశుద్ధ గ్రంథము కాలములను [యుగములను] జయించిన పుస్తకమని ఏ విధముగా చెప్పగలవు ?

ప్రపంచములోని పురాతన గ్రంథములలో పరిశుద్ధ గ్రంథము ఒకటైనను, ఈనాడు ప్రపంచములో అతి విస్తృతముగా చదువబడు గ్రంథమిదే. అనేక ఎధిరింపుల మధ్యలోను, దానిని నిర్మూలము ఛేయవలెనని శత్రువుల నానా యత్నముల మధ్యలోను, అది నిర్మూల ముకాక, ఈ నాటికి నిలిచియుండి, సర్వలోకములోను అత్యంత గౌరనీయమైనదిగా మన్నల నందుకొనుచున్నది. [సిలబస్]

2. పరిశుద్ధ గ్రంథము ఏ స్థలమందు వ్రాయబడెను ?

పరిశుద్ధ గ్రంథము పలు స్థలములలోనుండి వ్రాయబడెనవి. ఉదా : ధర్మశాస్త్రపు పుస్తకములు అరణ్యములోను, అపొ. పౌలుయొక్క పత్రికలలో కొన్ని చెరసాలలో ఉన్నప్పుడును వ్రాయబడినవి.[సిలబస్]

3. పరిశుద్ధ గ్రంథము ఏ భాషలో వ్రాయబడెను ?

పాత నిబంధన పుస్తకము హెబ్రీ భాషలోను, వాటిలో ఒక భాగము అరాముయ భాషలోను మొట్టమొదటిగా వ్రాయబడెను. క్రొత్త నిబంధనంతయు గ్రీకు భాషలో వ్రాయబడెను. [సిలబస్].

4. క్రొత్త నిబంధన పత్రికలలో అధికమైన వాటిని వ్రాసినది ఎవరు ? ఎవరి కొరకు వ్రాయబడెను ?

[i]. అపొ.పౌలు. [ii] వాటిలో కొన్ని సంఘములకును [రోమీయులకు, కొరింథీయులకు, గలతీయులకు మొదలగునవి] మరికొన్ని కొందరు వ్యక్తులకు [తిమోతీ, తీతు, ఫిలెమోను] వ్రాయబడినవై యున్నవి.

5. పరిశుద్ధ గ్రంథములో వ్రాయబడిన మాటలు ఎటువంటివై యున్నది ?

పరిశుద్ధ గ్రంథముయొక్క ప్రతి మాట పరిశుద్ధాత్మ ప్రేరేపణచేతవ్రాయబడినవై, ప్రాముఖ్యతగలిగినవై, అన్ని కాలములకు వర్తించునవై యున్నది. పాత నిబంధన పుస్తకములు క్రొత్త నిబంధన పుస్తకములవలెనే ప్రతియొక్క క్రైస్తవునికి ప్రాముఖ్యమై యున్నది.

6. పరిశుద్ధ గ్రంథము అనేక పరిశుద్ధులయొక్క రక్తముచేత వ్రాయబడి భద్రపరచబడిన గ్రంథము అని ఏ విధముగా చెప్పగలము ?

పరిశుద్ధ గ్రంథములోని పుస్తకముల యొక్క రచయితలలో అనేకులు హతసాక్షులుగా మరణించిరి. పరిశుద్ధ గ్రంథమును భాషాంతరము చేసిన అనేకులు, తమ క్రియల నిమిత్తము చంపబడిరి.

ఈ దినము మన హస్తములలోయున్న ఈ అమూల్యమైన గ్రంథము, అనేక పరిశుద్ధుల యొక్క రక్తముచేత వ్రాయబడి భద్రపరచబడినదై యున్నది.

7. పరిశుద్ధ గ్రంథమును మనము ఎందుకు ఒక కథగా చదువకూడదు ?

పరిశుద్ధ గ్రంథమును ఒక కథ పుస్తకమువలె మనము చదువరాదు. దేవుడు మానవునికి పంపిన లేఖయే పరిశుద్ధ గ్రంథము. పరిశుద్ధ గ్రంథములోని ప్రతి వాక్యములోను గూడార్ధముతోకూడిన వర్తమానములున్నవి. వాటిని కనుగొనుటకై మనము వాటిని శ్రద్ధాభక్తులతోను ప్రార్థతోను చదువవలెను. [నీతిబోధ]

8. పరిశుద్ధ గ్రంథమందు **ధర్మశాస్త్రపు పుస్తకములు** అని చెప్పబడిన పుస్తకములు ఏవి ?

1. ఆదికాండము 2. నిర్గమ కాండము 3. లేవీ కాండము 4. సంఖ్యాకాండము
5. ద్వితియోపదేశకాండము

9. జ్ఞానపు పుస్తకములు ఏవి ?

1. యోబు 2. కీర్తనలు 3. సామెతలు 4. ప్రసంగి 5. పరమగీతము

## III క్లుప్తముగా జవాబులు వ్రాయుము :

1. పరిశుద్ధ గ్రంథమందు ఎన్ని పుస్తకములు కలవు ? వాటిని వ్రాసినవారి ఎవరు ? ఎప్పుడు ? ఎచ్చటనుండి వ్రాసిరి ?

పరిశుద్ధ గ్రంథము పాత నిబంధనలో 39 పుస్తకములు, క్రొత్త నిబంధనలో 27 పుస్తకములు, మొత్తము పరిశుద్ధ గ్రంథములో 66 పుస్తకములు ఉన్నవి. ఈ పుస్తకములలో కొన్నింటి రచయితలను గురించి కొందరు కొన్ని అనుమానములను రేపియున్నారు. దాదాపు 40 మంది ఈ పుస్తకములను లేక వాటిలో కొన్నిభాగములను వ్రాయుటకు భాద్యులైయున్నారు. ఈ పుస్తకములు వివిధ జీవితము విధానములుగల వ్యక్తులు చేత వ్రాయబడినది. పేతురు చేపలు పట్టువాడై యుండెను. సొలొమోను ఒక రాజైయుండెను. దావీదు ఒక కాపరియైయుండినప్పుడు, తన కీర్తనలలో అనేకమైన వాటిని రచించెను. లూకా ఒక వైద్యుడు. ఈ పుస్తకము చాలా ధీర్ఘకాలముగా [దాదాపు 1600 సం:

కాలవ్యవధిలో] వ్రాయబడినవి. అది పలు స్థలములలోనుండి వ్రాయబడినవి. ఉదా : ధర్మశాస్త్రపు పుస్తకములు అరణ్యములోను, అపొ. పౌలుయొక్క పత్రికలలో కొన్ని చెరసాలలో ఉన్నప్పుడును వ్రాయబడినవి.

2. పరిశుద్ధ గ్రంథము దేవునిచేత వ్రాయబడినట్లుగా ఎందుకు చెప్పబడుచున్నది ?

ఈ కాలములో మరి కొన్ని పుస్తకములుకూడా రచింపబడెను. వాటిలో కొన్ని పరిశుద్ధ గ్రంథములోని పుస్తకములవలెనే యున్నవి. అయితే సంవత్సరములు గడువగా, ఈ 66 పుస్తకములను ఒకే ఒక చక్కటి గ్రంథముగా రూపొందించి ఆశ్చర్యకరముగా దేవుడు దానిని జతపరచిరి. ఈ పుస్తకములు జతపరచబడిన విధానము, ఈ పుస్తకములలోని వర్తమానములయొక్క అనుసందానము, ఒకదానికొకటి వైవిధ్యముగా లేకపోవుట, ఈ పుస్తక ములలో మరుగైయున్న వివేకము మరియు జ్ఞానము, ఇవన్నియు చివరికి పరిశుద్ధ గ్రంథమంతా ఒకే ఒక్క రచయిత ద్వారా - దేవునిచేత వ్రాయబడినట్లుగా చూపుచున్నవి..

3. పరిశుద్ధ గ్రంథము వేటిని అనుసరించి విభజింపబడెను ? వాటిని ఏ విధముగా విభజింపవచ్చును ?

పరిశుద్ధ గ్రంథములోని పుస్తకములు అవి రచింపబడిన తేదీల ప్రకారముగానో, వాటిలోని సంభవముల ఆధారముగానో, పరిశుద్ధ గ్రంథములో ఆయా చోట్ల కూర్చబడలేదు. వాటిలో దాగియున్న విషయముల ననుసరించి అవి ఈ క్రింది విధముగా విభజింపబడెను :-

1. ధర్మ శాస్త్రపు పుస్తకములు - ఆదికాండమునుండి ద్వితియోపదేశ కాండము వరకు[ఇది పెంటాటెక్ [PENTATEUCH] అనికూడా పిలువబడుచున్నది]
2. చరిత్ర పుస్తకములు - యెహోషువ నుండి ఎస్తేరు వరకు అపొస్తలుల కార్యములు
3. జ్ఞానపు పుస్తకములు - యోబు నుండి పరమగీతము వరకు
4. ప్రవచనపు పుస్తకములు - యెషయా నుండి మలాకి వరకు, ప్రకటన గ్రంథము
5. సువార్తలు - మత్తయి నుండి యోహాను వరకు
6. పత్రికలు - రోమీయులకు నుండి యూదా వరకు

4. "క్రొత్త నిబంధనను" గురించి క్లుప్తముగా వ్రాయుము.

క్రొత్త నిబంధనలో యేసు ప్రభువుయొక్క జీవితము గురించి కొందరు వ్యక్తులు ఇచ్చిన సమాచారములే సువార్తలుగాను, సంఘములకు కొందరు వ్యక్తులకు వ్రాయబడిన ఉత్తరములే పత్రికలుగాను, అపొస్తలుల సేవ గురించి చరిత్మాకమైన సమాచారములగు

అపొస్తలుల కార్యములను, ప్రవచన గ్రంధమగు ప్రకటన గ్రంధమును మనకనుగ్రహింప బడియున్నవి. పత్రికలలో చాలా వరకు అపొ. పౌలు చేత వ్రాయబడినవే. వాటిలో కొన్ని సంఘములకు [రోమీయులకు, కొరింధీయులకు, గలతీయులకు మొదలగునవి] మరికొన్ని కొందరు వ్యక్తులకు [తిమోతి, తీతు, ఫిలెమోను] వ్రాయబడినవై యున్నవి.

**IV** **వివరముగా వ్రాయుము :**

1. "పరిశుద్ధ గ్రంధముయొక్క పుస్తకములు" అను అంశముపై నీవు నేర్చుకొనిన దానిని వ్యాసముగా వ్రాయుము.

పరిశుద్ధ గ్రంధము పాత నిబంధనలో 39 పుస్తకములు, క్రొత్త నిబంధనలో 27 పుస్తకములు, మొత్తము పరిశుద్ధ గ్రంధములో 66 పుస్తకములు ఉన్నవి. ఈ పుస్తకములలో కొన్నింటి రచయితలను గురించి కొందరు కొన్ని అనుమానములను రేపియున్నారు. దాదాపు 40 మంది ఈ పుస్తకములను లేక వాటిలో కొన్నిభాగములను వ్రాయుటకు భాధ్యులైయున్నారు. ఈ పుస్తకములు వివిధ జీవితము విధానములుగల వ్యక్తులు చేత వ్రాయబడినది. పేతురు చేపలు పట్టువాడై యుండెను. సొలొమోను ఒక రాజైయుండెను. దావీదు ఒక కాపరియైయుండినప్పుడు, తన కీర్తనలలో అనేకమైన వాటిని రచించెను.

లూకా ఒక వైద్యుడు. ఈ పుస్తకము చాలా ధీర్ఘకాలముగా [దాదాపు 1600 సం: కాలవ్యవధిలో] వ్రాయబడినవి. అది పలు స్థలములలోనుండి వ్రాయబడినవి. ఉదా : ధర్మశాస్త్రపు పుస్తకములు అరణ్యములోను, అపొ. పౌలుయొక్క పత్రికలలో కొన్ని చెరసాలలో ఉన్నప్పుడును వ్రాయబడినవి.

పాత నిబంధన పుస్తకము హెబ్రీ భాషలోను, వాటిలో ఒక భాగము అరాముయ భాషలోను మొట్టమొదటిగా వ్రాయబడెను. క్రొత్త నిబంధనంతయు గ్రీకు భాషలో వ్రాయబడెను.

ఈ కాలములో మరి కొన్ని పుస్తకములుకూడా రచింపబడెను. వాటిలో కొన్ని పరిశుద్ధ గ్రంధములోని పుస్తకములవలెనే యున్నవి. అయితే సంవత్సరములు గడువగా, ఈ 66 పుస్తకములను ఒకే ఒక చక్కటి గ్రంధముగా రూపొందించి ఆశ్చర్యకరముగా దేవుడు దానిని జతపరచిరి. ఈ పుస్తకములు జతపరచబడిన విధానము, ఈ పుస్తకములలోని వర్తమాన ములయొక్క అనుసందానము, ఒకదానికొకటి వైవిధ్యముగా లేకపోవుట, ఈ పుస్తకములలో

మరుగైయున్న వివేకము మరియు జ్ఞానము, ఇవన్నియు చివరికిపరిశుద్ధ గ్రంధమంతా ఒకే ఒక్క రచయిత ద్వారా - దేవునిచేత వ్రాయబడినట్లుగా చూపుచున్నవి..

పరిశుద్ధ గ్రంధములోని పుస్తకములు అవి రచింపబడిన తేదీల ప్రకారముగానో, వాటిలోని సంభవముల ఆధారముగానో, పరిశుద్ధ గ్రంధములో ఆయా చోట్ల కూర్చబడలేదు. వాటిలో దాగియున్న విషయముల ననుసరించి అవి ఈ క్రింది విధముగా విభజింపబడెను :-

1. ధర్మ శాస్త్రపు పుస్తకములు - ఆదికాండమునుండి ద్వితియోపదేశ కాండము వరకు [ఇది పెంటాటెక్ [PENTATEUCH] అనికూడా పిలువబడుచున్నది]
2. చరిత్ర పుస్తకములు - యెహోషువ నుండి ఎస్తేరు వరకు అపొస్తలుల కార్యములు
3. జ్ఞానపు పుస్తకములు - యోబు నుండి పరమగీతము వరకు
4. ప్రవచనపు పుస్తకములు - యెషయా నుండి మలాకి వరకు, ప్రకటన గ్రంధము
5. సువార్తలు - మత్తయి నుండి యోహాను వరకు
6. పత్రికలు - రోమీయులకు నుండి యూదా వరకు

క్రొత్త నిబంధనలో యేసు ప్రభువుయొక్క జీవితము గురించి కొందరు వ్యక్తులు ఇచ్చిన సమాచారములే సువార్తలుగాను, సంఘములకు కొందరు వ్యక్తులకు వ్రాయబడిన ఉత్తరములే పత్రికలుగాను, అపొస్తలుల సేవ గురించి చరిత్మాకమైన సమాచారములగు అపొస్తలుల కార్యములను, ప్రవచన గ్రంధమగు ప్రకటన గ్రంధమును మనకనుగ్రహింపబడియున్నవి. పత్రికలలో చాలా వరకు అపొ. పౌలు చేత వ్రాయబడినవే. వాటిలో కొన్ని సంఘములకు [రోమీయులకు, కొరింధీయులకు, గలతీయులకు మొదలగునవి] మరికొన్ని కొందరు వ్యక్తులకు [తిమోతి, తీతు, ఫిలెమోను] వ్రాయబడినవై యున్నవి.

V <u>నీతిబోధ</u> : **పరిశుద్ధ గ్రంధమును ఒక కథ పుస్తకమువలె మనము చదువరాదు. దేవుడు మానవునికి పంపిన లేఖయే పరిశుద్ధ గ్రంధము. పరిశుద్ధ గ్రంధములోని ప్రతి వాక్యములోను గూడార్ధముతోకూడిన వర్తమానములున్నవి. వాటిని కనుగొనుటకై మనము వాటిని శ్రద్ధా భక్తులతోను ప్రార్ధతోను చదువవలెను.**

- - - - -